శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— అధ్యక్షా, మన రాష్ట్రంలో Electricity లో తగ్గుదల వచ్చిన కారణమో, ఏమో, తెలియదు—చాలమంది సిబ్బందిని తీసివేస్తున్నారు. మాకు టెలిగ్రామ్స్ వచ్చినవి.—గుంటకల్, విజయనగరం, రాజమండ్రి, అనంతపురం, కడప, గుత్తి, మంగళగిరి, సత్తెనపల్లి తాలూకాలనుంచి ఇంకా చాలా ఉన్నవి. Electricity Department లో ఉద్యోగాలు లేవని, రిట్రెంచ్‌మెంట్ రాబోతోందని భయపడుతున్నారు. ఇదివరకే ప్రభుత్వం శ్రద్ధ తీసుకొనియుంటే Electric Power తగ్గకుండా ఉండేది. ఇప్పుడు Power తగ్గిపోయినట్లు కనబడుతున్నందున సిబ్బందిని రిట్రెంచ్ చేస్తున్నారేమో తెలియుటలేదు. ఏమైనప్పటికీ మనం Electric Power ను పెంచుకోవాలను కొంటున్నప్పుడు సిబ్బందిని తీసివేయుట చాల అన్యాయం. ఒక్కొక్కరు 5 సంవత్సరాలు సర్వీసుకూడ చేసినవారున్నారు. వారందరికీ నోటీసులు ఇస్తే చాల ప్రమాదం వస్తుంది. ఒకపక్క నిరుద్యోగం పెద్ద సమస్య అయిపోతోంది కనుక ప్రభుత్వం ఆ ప్రకారం చేయకుండా ఉండాలని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :— అధ్యక్షా, ఈ రిట్రెంచ్‌మెంట్ సందర్భంలో అనేక అవకతవకలు జరుగుతున్న విషయం ప్రభుత్వదృష్టికి తీసుకురావాలి. 20 First grade Supervisors ను కొత్తగా appoint చేశారు. 10 Assistant Engineers ను Executive Engineers గా promote చేశారు. ఇద్దరు Executive Engineers ను Superintending Engineers గా promote చేశారు. ఒకప్రక్క workers ను retrench చేస్తూ రెండవప్రక్క ఆఫీసర్ళను పై posts కు promote చేసి కొత్త సర్కిల్సును ఏర్పాటు చేస్తుంటే, పని లేదని అనుకోవడం కష్టం. ౩ వేలమంది లైన్స్‌మెన్ మొదలయినవారిని రిట్రెంచ్ చేశారు—

గుంతకల్లు డివిజన్‌నుండి 2,500 మంది N M.R. workers ను తగ్గించటానికి నోటీసులు పంపించారు. వీరు పేరుకు N.M.R. తప్ప 3 ఏండ్లు, 5 ఏండ్లు, 10 ఏండ్ల నుంచి పని చేస్తున్నవారున్నారు. తాత్కాలికంగా పని లేకపోయినా, తిరిగి పని ఉన్నప్పుడు వారిని చేర్చుకోనకుండ కొత్త వారిని recruit చేస్తున్నారు, ఉన్న వారిని తీసేస్తున్నారు. ఉదాహరణకు నెల్లూరు T. L. C., Superintending Engineer, అక్కడ ఉన్నవారిని తీసేసి కొత్త వారిని వేసుకొంటున్నారు. Stores Assistants అందరినీ రిట్రెంచ్ చేస్తూ కొత్తగా L. D. Cs posts create చేస్తున్నారు. ఇటువంటి అవకతవకలు జరుగుతున్నవి. డబ్బు లేదని. పవర్ లేదని చెప్పి, మూడేళ్ళనుండి, ఐదేళ్ళనుండి, ఎడేళ్ళనుండి పని చేస్తున్నవారిని తొలగించటం న్యాయం కాదు. వారికి వేరే పని చూపించవలసి యున్నది. రాయలసీమలో ఉన్న స్టోర్స్‌ను అక్కడనుండి తీసివేసి వేరేచోటకు తరలించటం సరైనది కాదు. ఇతర నీటి ఆధారాలు లేని ప్రాంతాలలో (బావులకు ఎలక్ట్రిసిటి ఇచ్చి, తద్వారా ఇరిగేషన్‌కు సౌకర్యాలు కలిగించే ఉద్దేశ్యంతో) ఎలక్ట్రిసిటీ ఇవ్వటానికి ప్రయారిటీ ఇస్తామని మంత్రిగారు అన్నారు. అక్కడ ఉన్న స్టోర్స్‌ను అక్కడే ఉపయోగించి, ఉన్న డబ్బుతో అక్కడ కన్‌స్ట్రక్షన్స్ పూర్తి చేస్తే, తర్వాత వాటికి ఎలక్ట్రిసిటీ లింకప్ చేయటానికి వీలుంటుంది. దానిని ఏ విశాఖపట్నమునకో, హైదరాబాద్‌కో, తరలించే పద్ధతి మానిపించి, అక్కడే ఉంచి, ఆ కన్‌స్ట్రక్షన్ పని ఆపుచేయకుండా, స్టాఫ్‌ను రిట్రెంచ్ చేయకుండా ఉండేందుకు వీలుంటుందేమో మంత్రిగారు వివరించాలని కోరుతున్నాను.

The Minister for Irrigation and Power (*Sri A. C. Subba Reddy*):— Mr. Speaker, Sir, the third plan provision for rural electrication is only Rs. 925.0 lakhs which is very meagre. Out of this, the plan provision during 1961-62 was Rs. 187.2 lakhs and during 1962-63 Rs. 188.0 lakhs. Against these provisions, an amount of Rs. 620.0 lakhs was spent by the State Electricity Board on rural electrification last year. An amount of Rs. 240.0 lakhs have been provided this year. These provisions take into account the loan amount of Rs. 189.0 lakhs obtained by the Board last year and Rs 111.0 lakhs expected to be obtained this year from the Osamania University out of the latter's foundation grant. It may be seen that the provision available during the current year is very meagre, compared to the expenditure incurred during the last year. This reduced provision for rural electrification has been reflected in the provisions made in all the divisions of the Circles of the Board. In the Andhra region in particular, the budget estimate for the current year for rural electrification is only Rs. 144.0 lakhs as against Rs. 331.0 lakhs spent last year. Consequently two Division offices—Anantapur Division in Kurnool Circle and Visakhapatnam Division in Visakhpatnam Construction Circle and 8 subdivisions have to be abolished. The residuary works of these divisions have been taken on to the other divisions. Retrenchment of staff has therefore become inevitable.

The following are the details of retrenchment affected in the Construction Circles, Visakhpatnam and Kurnool.

Persons who have putin less than one year of service :

Workcharged people	.. ..	3
N. M. R.	.. ..	1526

Persons who have put in between 1 to 3 year's service :

Workcharged people	.. ..	33
N. M. R.	.. ..	407

Persons who have put in more than 3 years of service :

Workcharged people	.. ..	63
N. M. R.	.. ..	9

Constructin Circle, Kurnool :—

Persons who have put in less than one year's service :

Workcharged people	.. ..	32
N. M. R.	.. ..	936

Persons who have put in between 1 and 3 years of service :

Workcharged people	.. ..	77
N. M. R.	.. ..	294

Total Persons retrenched in Two Circles :

Workcharged people	.. ..	208
N. M. R.	.. ..	3172

Out of the above retrenched persons, 42 workcharged men of the Visakhpatnam circle have since been absorbed in other vacancies. Details of similar absorption of the retrenched personnel of the Construction Circle, Kurnool, are awaited. The Chief Engineer, Electricity Board, has issued circulars to all the Superintending Engineers including the Operation and Project Superintending Engineers on the following lines in regard to the absorption of the retrenched work charged men.

'Retrenched staff should be given priority for appointment in all cirlces. No recruitment should be made until the retrenched staff has been absorbed. Direct recruitment to the posts on the Operation Subordinte Services should be stopped till all the work charged persons have been absorbed in Operation and elsewhere'.

With reference to the above instructions, the Superintending Engineers of the Construction Circles, Visakhapatnam and Kurnool, have circulated to all the other Superintending Engineers the list of retrenched personnel.

As regards the retrenched N.M. R. personnel, it has been stated that they are all casual labour and most of them are unqualified and so unsuitable for appointment in the other operation and Generation Circles. Out of 3172 retrenched N. M. R. personnel, there may be about 500 skilled workmen who might be qualified for appointment in Operation Circles. Instructions are being given to the Visakhapatnam circle to see that these retrenched N. M. R. persons are provided with

employment at the earliest. Althorgh three new circles at Nellore, Ramagundam and Kothagudem, have been recently constituted, it will not be possible to absorb any appreciable number in these circles because these circles being generation and transmission circles the labour required will be necessarily skilled labour. Most of these works will be let out on contract to established firms. Even so, circulars have been sent to these circles also to absorb as many personnel as possible.

It may be mentioned in conclusion that all efforts are made to spend as much as possible on rural electrification. It is not possible to take up works on such a scale as may avert any retrenchment due to the inadequeancy of generation and transmission. This has already necessitated reduction in the supply of power. Thus reternchment in some measure seems inescapable. The department has been taking steps to absorb the retrenched personnel in other vacancies in the department. If, however, any hard cases are brought to the notice of the department, efforts will be made to absorb them without delay.

re :—DAMAGE CAUSED BY FIRE ACCIDENTS

శ్రీ టి. పోతరాజు (విజయవాడ-నార్త్) ! :—అధ్యక్షా, ప్రతిసంవత్సరం అగ్నిప్రమాదాలు మన రాష్ట్రములో చాల విస్తారంగా జరుగుతున్న విషయం అందరికీ తెలుసు. మనరాష్ట్రం ఉష్ణప్రాంతంలో ఉండటం, నూటికి 90 మంది జనాభా పూరిపాకలలో నివసించే జనాభాకావటం కారణంగా, మన రాష్ట్రము లో అగ్నిప్రమాదాల తీవ్రత హెచ్చుగా ఉంటున్నది. ఈ సంవత్సరం యీ తీవ్రత ఇంకా పెరిగిందనేది మనం ప్రతికలలో చూస్తునేవున్నాము. మొన్న 18 వ తేదినుండి వరుసగా నాలుగురోజులు ఉయ్యూరులో పెద్ద అగ్నిప్రమాదము జరగటము, 650 ఇళ్లు కాలిపోవుటము, గడ్డివాములు తగలబడిపోవటము, కొన్ని పశువులు చచ్చిపోవటము, ఒక తల్లి బిడ్డకూడ చనిపోవటం జరిగింది. ఈ అగ్ని ప్రమాదంవల్ల ఆ గ్రామంలో పదిలక్షల రూపాయల ఆస్థి నష్టపడినట్లు తెలుస్తున్నది. ఉయ్యూరులోనే కాకుండా యింకా అనేక ప్రాంతాలలో ఆ వారం రోజులలో నష్టం సంభవించింది. ఆ వివరాలు నా దగ్గర ఉన్నాయి. 18వ తేదిన దివితాలుకాలో వేములవాడలో కొన్ని ఇళ్ళు దగ్ధం అయినాయి. ఆ రోజునే ఎలమంచిరికి 7 మైళ్ళ దూరంలో ఉన్న తల్లపాలెంనకు 2 ఫర్లాంగుల దూరంలో ఉన్న బంగారయ్య పేట రెండూ కాలి పోయినాయి. దాదాపు 18 వేల రూపాయలు నష్టం జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాలో భువనగిరి అనే గ్రామంలో 1200 కుటుంబాలకు నిలవనీడ లేకుండా పోయింది. నాలుగు వేల బస్తాలధాన్యం కాలిపోయింది. నష్టం దాదాపు 6 లక్షలు అని అంచనా వేయబడింది. 12 వ తేది ఖమ్మం తాలుకా బోదలబండలో 118 యిళ్ళు, 500 బస్తాల ధాన్యం, 4 బండ్ల 6 వేల రూపాయలు currency మొత్తం నష్టం దాదాపున 2 లక్షలు. ఇలాంటి సంఘటనలు అనేకం ఈ మధ్యకాలంలో జరిగాయి. ఒక పత్రిక యిచ్చిన అంచనాలను బట్టి చూస్తే ఒక్క కృష్ణా జిల్లాలోనే 200 అగ్ని ప్రమాదాలు జరిగినట్లుగా తెలుస్తున్నది. అగ్ని ప్రమాదాలు ఎందుకు సంభవిస్తున్నాయో, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి సహాయం చేయ

లనే విషయాలు ప్రభుత్వం యిప్పటికే ఆలోచించి ఉండాల్సినది. అది ఆలోచించనందుకు విచారిస్తున్నాను. అగ్ని ప్రమాదాలకు, గురి అయిన కుటుంబాలకు, ఎప్పుడో బ్రిటిష్‌వారి హయాములో ఉన్న G.O. ను ఆధారం చేసుకొని relief యివ్వడం జరుగుతున్నది. ఆ G.O. ప్రకారం ఒక్కొక్క యింటికి 30 రూపాయలు యిస్తారు. అ G.O. పుట్టిన కాలంలో బియ్యం బస్తాధర 7, 8 రూపాయలు ఉండేది. 100 తాటాకుల ఖరీదు ½ రూపాయి ఉండేది 100 వాసాల ధర 2, 3 రూపాయలు ఉండవచ్చు. కాని ఇవ్వాళ 100 తాటాకు కావాలంటే 5, 6 రూపాయలు పెట్టాలి. 100 వాసం కావాలంటే 25, 30 రూపాయలు పెట్టాలి, ఆ కాలంలో 30 రూపాయలు అని చెప్పినది యిప్పటికి కూడా పట్టుకొని వ్రేలాడం చాల విచారకరమైన విషయం అని మనవి చేస్తూ వాళ్ళకు యిచ్చే సహాయన్ని పెంచాలని కోరుతున్నాను. క్రొత్త G.O. ను జారి చేసే లోగా 100 రూపాయలనైనా ఒక్కొక్క అగ్ని బాధితునకు అందించాలని కోరుతున్నాను. అగ్ని మాపకదళాలు ఉన్నాయి. అగ్ని మాపక దళాల యొక్క విధానంలో కొంతలోపం ఉన్నదేమోననిపిస్తున్నది. ఈ దళాలు చాల తక్కువ కావడం వల్ల ఉయ్యూరులో కాలిపోతూ ఉంటే బెజవాడ నుంచి రావలసి వచ్చింది. దాదాపు 20 మైళ్ళు వెళ్ళాలంటే ఈ fire engines అక్కడకు చేరేటప్పటికి జరగవలసిన పని అంతాపూర్తి అయిపోవడం, వచ్చిన తరువాత నిప్పును ఆర్పడానికి ఇంజన్‌లకు శక్తి తక్కువ కావడం వల్ల ఆ పని పూర్తిగా చేయలేకపోవడంవల్ల మరురోజు, మూడవరోజు కూడా అగ్ని ప్రమాదానికి గురి అయినదని అనుకోవలసి వస్తున్నది. బెజవాడలో గత మాసంలో మాచవరంలో 18 యిళ్ళు కాలిపోయినాయి. నేను అక్కడికి వెళ్ళాను. Fire engines వెళ్ళాయి దగ్గరలోనే ఉన్నాయి కనుక నీళ్ళుతీసుకురావడానికి దగ్గరలో వున్న బావుల దగ్గరకు వెడితే ఆ బావుల లోతు 25 అడుగుల కంటె ఎక్కువ ఉన్నదని ఆ నీళ్ళుతోడలేక తెల్లమొకాలు వేసుకొని ఇంజన్లు, staff అంతా నిల బడాల్సి వచ్చినది. Staff ఏమి చేస్తారు. వాళ్ళకు ఉన్నటువంటి సాధనాలు అలాంటివి. కాబట్టి fire engines యొక్క శక్తిని కూడా పెంచాల్సి ఉన్నది. హెచ్చు సంఖ్యలో, హెచ్చుస్థానలలో fire stations నెల కొల్పాల్సిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. వీటిమీద దిన పత్రికలన్న editorials వ్రాసినాయి. నేను ఒక సూచన చేస్తున్నాను. ఇంత విస్తతమైన విషయాల మీద వెంటనే ఒక Enquiry Committee ని ప్రభుత్వం వేయాలి. ఆ Enquiry Committee ఈ దిగువ విషయాలమీద విచారణ జిరిపి 6 మాసాలలో report ను submit చేయాలని కోరుతున్నాను. అగ్ని ప్రమాదాలు విస్తృతంగా జరగడానికి ముఖ్యమైన కారణాలు ఏమిటి? ప్రమాదాలను తగ్గించడానికి ప్రజలు తీసుకోవలసిన జాగ్రతలు ఏమిటి? ప్రమాదాలు ఏర్పడినప్పుడు వెంటనే అదుపులోకి తీసుకురావడానికి ఏ ఏ ప్రయత్నాలు ఏ ఏ చర్యలు తీసుకోవాలి? ప్రస్తుతం ఉన్నఅగ్నిమాపక దళాలు సంఖ్య పెంచాలా? అలా పెంచవలసి వస్తే ఎన్నిఏర్పాటు చేయాల ప్రస్తుతం ఉన్న fire engines యొక్క శక్తి సరి పోతుందా? ఇంకా శక్తివంతమైన ఉండాలా? అగ్ని భాదితులకు సహాయపడే విధానాన్ని నిర్ణే

తీస్తు ప్రస్తుతం ఉన్న G.O. ను మార్చాలి. దాని స్థానంలో క్రొత్త G.O. ను జారీ చేయాల్సి ఉంటుంది. అగ్ని బాధితులకు ప్రభుత్వం యిచ్చే సహాయం కాక స్వల్ప వాయిదాలపై దీర్ఘ కాల ఋణాలు యివ్వాలా? ఇవ్వవలసి ఉంటే ఎంత? ఏ విధంగా? ఈ విషయం ప్రభుత్వం ఆలోచించి Enquiry Committee వేయడానికి ప్రభుత్వం ఆమోదిస్తుంది అను కుంటాను. లేకపోతే రోమ్ నగరం తగలబడి పోతుంటే నీరో చక్రవర్తి ఫిడల్ వాయిస్తు ఉన్నట్లు అక్కడ కాలిపోతూ ఉండే ఇక్కడ పన్నుల విధానాన్ని చర్చించడం సబబు కాదు.

*శ్రీ కాకాని వెంకటరత్నం (వుయ్యూరు) :—అధ్యక్షా, ఈ నెల 18, 19, 20 తేదీలలో ఉయ్యూరులో జరిగినటువంటి దారుణ అగ్ని ప్రమాదంలో ముగ్గురు మనుష్యులు చచ్చిపోవడం, చాల పశువులు చనిపోవడం ఏడెనిమిది వందల కుటుంబాలు నిరాశ్రయులు కావడం జరిగింది. కాలిపోవడంలో కూడ విపరీతమైన గాలి వీచినందున రెండు మూడు ఫర్లాంగులు ఒకే సారి చుట్టివేసినందువల్ల అక్కడ ఉన్న ప్రజలు కట్టు గుడ్డలతో ప్రాణాలు దక్కించుకొని బైటపడడం చాల కష్టము అయింది. అక్కడ fireengine ఉన్నట్లయితే యింతటి ప్రమాదం జరిగేదానికి అవకాశం ఉండేది కాదు. 18వ తారీఖు అగ్ని ప్రమాదం జరిగింది. 19వ తారీఖు నేను అక్కడే ఉన్నాను. ఆ రోజున కూడ 400 యిళ్ళు కాలిపోయాయి. అదే విధంగా మూడో రోజున కూడ యిళ్ళు కాలిపోయాయి. అక్కడ fire engine లేనందువల్ల బందరునుంచో, బెజవాడనుంచో రావలసి వచ్చినందువల్ల యింతటి ప్రమాదాలు జరుగుతున్నాయి. 800 కుటుంబాలు, కొన్ని వేలమంది జనం కట్టు గుడ్డలతో బైటికి వచ్చారు. వాళ్ళ గోడు చెప్పడానికి వీలు లేనంత దారుణంగా ఉన్నది. ఒక్క ఉయ్యూరే కాకుండా యితర గ్రామాలలో కూడ ఒకే రోజున జరిగినాయి. ఎక్కడికి fire engines వెడతాయి. ఉండేవి ఒకటి రెండు కృష్ణా జిల్లాలో, అందుచేత యితర చోట్లకు వెళ్ళడానికి అవకాశం లేకుండా పోయింది. ఉయ్యూరులో జరిగినటువంటి ఈ దారుణ అగ్ని ప్రమాదానికి సకాలంలో అక్కడ fire engine ఉంటే ఏంతో ఉపయోగకరంగా ఉండేది. రైతులు చెరుకు తోటలు వేసుకుంటారు. ఉయ్యూరు factory area ఒక్కొక్క సారి 10 ఎకరాలు 20 ఎకరాలు చెరుకు తోటలు కూడ కాలిపోతూ ఉంటాయి. ఉయ్యూరులో ఒక fire engine పెట్టినట్లయితే యిటువంటి దారుణ అగ్ని ప్రమాదాలకు ఎంతో ఉపయోగం, కలవపాముల, కృష్ణాపురం, కనక వల్లి వగైరా గ్రామాలలో కృష్ణా జిల్లాలో యింకా అనేక గ్రామాలలో ఒకే రోజున ఒకే సారి తగులబడిపోవడం జరిగింది. గడ్డి వగైరాలు తగులబడిపోవడమే కాకుండా వాళ్ళ కుటుంబాలు కూడ సర్వనాశనమై పోయినాయి. ఈ నాడు ఉయ్యూరు పరిస్థితి చాల దారుణమైనది. గవర్నమెంటు ఒక్కొక్కయింటికి 30 రూపాయలు ఇచ్చినది. ఆ 30 రూపాయలతో ఏమి వస్తుంది? 10 వాసాలు తప్ప యింకేమిరావు. తాటాకులు కూడ దొరకవు. ఒకనిట్టాడు దూలం కొనుక్కోవాలంటే 15 రూపాయలు అవుతుంది. ఎప్పుడో పూర్వకాలంలో పెట్టిన రివిన్యూ నిబంధన అది. ఆ నిబంధన మార్చి గుడిసె వేసుకోడానికి సరిపడిన డబ్బు అయినా sanction చేయకపోతే ప్రజలకు చాల కష్టం అవుతుంది. Relief Committee ఏర్పడివని చేస్తున్నది.

ఏమి చేసినప్పటికి ప్రభుతంతోడ్పడక పోయినట్లయితే చాల నష్టం సంభవిస్తుంది అనేకమేంది బీద జనం బాధపడుతున్నారు. ఉయ్యూరులో fire station ఏర్పాట్లు చేయాలి. ఆ centre లో fire station లేనందువల్ల లక్షల కొలది నష్టం ప్రతి సంవత్సరం జరుగుతున్నదని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. అక్కడ తప్పకుండా fire station నెలకొల్పాలి. 800 కుటుంబాలు, కొన్ని లక్షల ఆస్థి నష్టం అయిన వారికి బీద ప్రజలందరికి వెంటనే తగు సహాయం చేయాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి):—అధ్యక్షా, గౌరవ సభ్యులు పోతరాజుగారు, కాకాని వెంకటరత్నంగారు, విశ్వేశ్వరరావుగారు తదితర మిత్రులు ప్రభుత్వ దృష్టికి Rule 74 క్రింద కృష్ణా జిల్లాలో ప్రత్యేకంగా ఉయ్యూరు తాలుకాలో తదితర తాలూకాలలో అగ్ని ప్రమాదాల వలన జరిగిన నష్టం గురించి తెలియజేశారు. చాల ఇళ్ళు తగలబడి పోవడమే గాక ఆస్థి పాస్థులు నష్టం కావడం, కొంత మంది ప్రాణాలు కూడ కోల్పోవడం చాల దురదృష్టకరమైన విషయం,. విచారకమైన విషయం అని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. గౌరవసభ్యులు సెలవిచ్చినట్లుగా యీ ఆక్సిడెంట్సు అప్పుడప్పుడు జరుగుతూనే వున్నాయి. గత సమావేశములో గౌతు లచ్చన్నగారు శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో జరుగుతున్న ప్రమాదాలగూర్చి ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చారు. ఆయా ప్రదేశాల్లో వెనువెంటనే నిబంధన ప్రకారం ఏ విధంగా రిలీఫ్ యివ్వవలయునో ఆ విధంగా ప్రభుత్వం ఇవ్వడానికి చర్యలు గైకొంటూనే వున్నది. రెవిన్యూ అధికార్లు తమకు వార్తలు అందిన వెంటనే ఆ స్థలాలకు వెళ్ళి రిలీఫ్ ఇచ్చే చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిలీఫ్ ఇవ్వడమేగాకుండా, ప్రత్యేకంగా అనధికారులతో రిలీఫ్ కమిటీల నేర్పాటుచేసి, డొనేషన్స్ కలెక్ట్‌చేసి ఆ ప్రమాదానికి గురి అయినవారికి భోజనము మొదలగు సౌకర్యాలు కలుగజేయడం కూడా జరుగుతున్నది. కేవలం వీరేగాక అక్కడక్కడ ఫిలాన్‌త్రఫిక్ అసోసియేషన్స్ (Philanthrophic Associations) కూడ సహాయం చేస్తున్నవి. శ్రీకాకుళం జిల్లాలో ప్రమాదం జరిగినప్పుడు ప్రధాన మంత్రి రిలీఫ్‌ఫండ్ నుండి పదివేల రూపాయలు యివ్వడం కూడా తమకు తెలుసు. ఇటువంటి పెద్ద పెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు ప్రధాన మంత్రి తమ ఫండ్ నుండి ఇస్తూనే వున్నారు. అయితే యీ సమయములో తాము ఒక విషయం మరచి పోకూడదని మనవి జేస్తున్నా. ప్రమాదానికి గురి అయిన బాధితులకు తప్పక సహాయం చేయవలయునని ప్రభుత్వానికి ఉద్దేశం వుంటుంది. కాని అనుకున్నంత సహాయం చేయడం సాధ్యం కాదనే విషయం సభ్యులు మరువకూడదు. ఇతర ప్రమాదాలవలెగాకుండా, యీ ప్రమాదాలలో ఏమీ మిగలకుండా మొత్తం ఆసి నష్టపడడం జరుగుతుంది. అందువలన మొత్తం రిలీఫ్ ఇవ్వడం కూడా సాధ్యం కాదు. అందుకు అనేక ఆర్థికమైన యిబ్బందులున్నాయి. అయితే సాధ్యమైనంత ఎక్కువ సహాయాన్ని చేయడానికి ప్రభుత్వం ఎప్పుడూ ప్రయత్నిస్తుందని, సానుభూతితో ఆలోచిస్తుందని మనవిజేస్తున్నాను. శాసన సభ్యులు తమ తమ నియోజక వర్గములలో యీ విషయమై శ్రద్ధ తీసుకుంటూనే వున్నారు. సభ్యులు ఒక సూచన

చేశారు. ఫైర్ ఇంజన్స్ ఇంకా ఎక్కువగా సరఫరా చేస్తే యీ ప్రమాదాలు తగ్గుతాయన్నారు. అది వాస్తవమే. ప్రభుత్వం తప్పక ప్రత్యేకంగా దానిని పరిశీలన చేస్తుంది. అయితే ఒక్కసారి దానిని సాధించడం సాధ్యం కాదు. ఒక ఫేజ్డ్ ప్రోగాం ప్రకారం మనం వెళ్లవలసి వుంటుంది. విశాఖపట్నం జిల్లాలోని గ్రామములవంటి గ్రామాలలో ఇంటిపై ఇల్లు, కప్పుపై కప్పు వుంటాయి. అటు వంటి చోట్ల యీ ప్రమాదాలు ఎక్కువగా జరగడానికి అవకాశం వుంటుంది. ఎక్కడ ఏవిధంగా రిలీఫ్ ఇవ్వాలనే విషయం, ఫైర్ ఇంజనులు ఎక్కువ చేసుకోవాలనే ప్రభుత్వం తప్పక సానుభూతితో ఆలోచిస్తుందని తమద్వారా గౌరవ సభ్యులకు మనవిజేస్తున్నాను.

re: Diffculties Experienced by Students in Getting Admission into English Medium Schools.

Sri K. V. Narayana Reddy (*Kamalapur*):—With your permission, Sir, I will read my notice under Rule 74, which is self-explanatory:

"The number of English Medium Schools being very small and unequal to the Public demand for them the people at large specially those having no influence are finding it well-nigh impossible to secure seats in English Medium Schools for their children.

2. The re-opening of the Schools after the summer vacations marked by long queues, of anxious parents at the portals of Schools and rampant corrupt practices resorted to by the concerned, to secure admission to the Schools.

3. The harassed parents of school-going children have been forced topart with huge sums of money, which they can ill-afford.

4. To relieve the people of the hardship and inconvenience occasioned by the paucity of accommodation in English Medium Schools the Government should have the courage to revise its educational policy and provide all facilities necessary to expand the existing English Medium Schools and establish new English Medium Schools not only in the capital city but also in District and Taluq Headquarters.

5. Receiving only a fixed Government grant, having no relation to and not being commensurate with the intake of students the Aided-English Medium Schools in Telangana are finding it extremely difficult to meet the Public demand, for seats and their position will improve only if they receive aid from the Government to the tune of atleast two-thirds of the amount payable as salaries to their staff as the aided schools in the rest of Andhra Pradesh do from the Government.

6. I call upon the Government to take notice of the statements made by the Union Home Minister and eminent educationalists of our country, about the value of English as Medium of Instruction and as language of higher learning and commerce of ideas, and take

steps immediately that are necessary to strengthen the position of English as Medium of Instruction and as a subject of study in the Schools.

The Minister for Education (Sri P. V. G. Raju):—Sir, the policy of the Government has been to impart instruction in the primary and secondary stages in the medium of regional languages or mother tongue. The few English medium schools that are mostly located in the twin cities of Hyderabad and Secunderabad have been catering to the needs of children of migrating population, such as servants of Government of India, business people and refugees whose mother tongue is not any of the regional languages of the State. A few others whose mother tongue is one of the regional languages of the State, by virtue or their frequent transfers from one State to another as servants of Government of India, are obliged to get their children study through English medium. This enables them to prosecute their studies in other States in the Country where their mother tongue is not the medium of instruction.

The National Integration Conference in their reeommendations recently observed that the medium of instruction in the Universities must be Hindi or the reg'anal language. As an experimental measure in a few colleges of Osmania University, permission has been granted to impart instruction through the medium of Telugu and Hindi. In view of this the demand for English medium of instruction in the secondary schools has no justification. Despite this fact, to cope up with the public demand for admission in English medium schools, like Madrase-Aliya, necessary steps have been taken to open additional classes with English as medium of instruction in the Model primary School, Narayanguda and in the Diamond Jubilee School, Chirag-Ali Lane, Hyderabad. Wide publicity has been given about these arrangements made for the admission of pupils in English medium schools and yet there has been not enough response.

No specific complaint of corrupt practices in schools has been brought to the notice of the Department. If any such complaint is received, necessary action will be taken.

Proposals to open one school in each district with English as medium of instruction are under consideration of Government.

Grants are being paid in accordance with the Telangana Rules in force. When extra classes are opened and more teachers are appointed, grants are assessed subject to the ceilings prescribed.

PAPERS LAND ON THE TABLE OF THE HOUSE

AMENDMENT TO ANDHRA PRADESH GENERAL SALES TAX RULES 1957.

(1) G. O. Ms. No. 355, Revenue, dated 14-3-1962.

The Minister for Finance and Co-operatation (Sri K. Brahmananada Reddy) :–I beg to lay on the Table under sub-section (4) of Section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957, a copy of the amendments to the Andhra Pradesh General Sales Tax Rules, 1957 issued in G.O. Ms. No. 355 Revenue dated 14-3-1962 and published at pages 131 of the Rules Supplement to Part-I of the *Andhra Pradesh Gazette* dated 19-4-1962.

(2) G. O. Ms. No. 539, Revenue, dated 9-4-1962.

Sri K. Brahmananda Reddy:—I beg to lay on the Table under sub-section (4) of Section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957, a copy of the amendments to the Andhra Pradesh General Sales Tax Rules, 1957 issued in G. O. Ms. No. 539 Revenue dated 9-4-1962 and published at pages 149-150 of the Rules Supplement to Part-I of the *Andhra Pradesh Gazette* dated 10-5-1962.

Mr. Speaker:—Papers laid on the Table.

BUSSINES OF THE HOUSE

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, మొన్న నేను పబ్లికు సర్వీసు కమీషను రెగ్యులేషన్సుకు సంబంధించి చెప్పినప్పుడు ముఖ్యమంత్రిగారున్నప్పుడు జ్ఞాపకం చేయుమని మీరన్నారు. Latest గా codify చేసిన regulations copy యిక్కడ available గా లేదు. అది యిచ్చినట్లయితే amendments తేవడానికి అవకాశం వుంటుంది.

Sri N. Sanjeeve Reddy:—Are they not being supplied now ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇవ్వడం లేదు. తరువాత మాకు చదవుకోడానికి కొన్ని పుస్తకాలు యిస్తున్నారు. 1961-62 వ సంవత్సరం (అయిపోయిన సంవత్సరం) programme మాకు యిస్తున్నారు. Economic and Statistical Bulletin అక్టోబరు - డిశెంబరు, 1961 వ సంవత్సరానిది యీ వేళ యిస్తున్నారు. ఇట్లా ఆలస్యంగా యిచ్చి waste చేయడం కంటే అసలు మానేస్తే economy కైనా ఉపయోగిస్తుంది. ఇస్తే ముందు యివ్వాలి, లేక పోతే మానేయాలి.

శ్రీ సి. డి. నాయుడు (చిత్తూరు):—1953 వ సంవత్సరములో వరదల సందర్భంలో యిచ్చిన సహాయం యిప్పుడు అప్పులుగా భావించి వసూలు చేస్తున్నారనే విషయమై Rule 74 క్రింద notice యిచ్చాను.

Mr. Speaker:—I will get it examined.

GOVERNMENT BILL.

THE ANDHRA PRADESH LAND REVENUE (ADDITIONAL ASSESSMENT) BILL 1962.

Sri N. Ramachandra Reddy :– Sir, I beg to move :

"That the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962, be read a first time.

Mr. Speaker :– Motion moved.

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి:—అధ్యక్షా, మన రాష్ట్రానికి డబ్బు అదనంగా అవసరమున్నది కనుక యీ బిల్లు ప్రత్యేకంగా తీసుకురావడం అయినది. మన **3rd Plan programme** 305 కోట్లకు నిర్దేశించుకొన్నాము. అందులో 200 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి యివ్వబడుతుంది. మన రాష్ట్రపు **resource** నుంచి, పన్నులు వేసుకోవటం ద్వారా 105 కోట్ల రూపాయలు రావలసియున్నది. మన రాష్ట్రపు **ways and means position improve** చేసుకోవాలన్నా **Third Plan** లోని **phased programme** కొనసాగించాలన్నా డబ్బు వుంటేనే ముందడుగు వేయడానికి అవకాశం వుంటుంది. రెండవ ప్లానులోను, మూడవ ప్లానులోనుకూడ వేసుకొన్న స్కీములను సక్రమంగా కొనసాగించాలి. **Rural areas** వెనుక బడివున్నాయి. గ్రామీణ ప్రాంతాలనభివృద్ధి చేయాలి. నీటి సరఫరా, రోడ్డు రవాణా సౌకర్యాలు, ఎరువులు సరఫరా, **improved methods of Agriculture** రైతులకు నేర్పడం మున్నగునవి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. అందుకని, యీ పన్నులు కేవలం మోయలేని వారిపై వేయాలనేది ప్రభుత్వ ఉద్దేశం కాదు. రైతుల స్థితిగతులు ఏ విధంగా వున్నాయో, వారిశక్తి సామర్థ్యాలు ఎట్లా వున్నాయో, వారు ఎంత భరించగలరో అనే విషయాలు ఇతర రాష్ట్రాలలోని పరిస్థితులను బట్టేగాక కొన్ని యితర దేశాలలోని పరిస్థితులు కూడ చూచి దృష్టిలో పెట్టుకోవడం జరిగింది. మనం కొంత భారం అయినా వేసుకొంటేనే ముందడుగు వేయడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను. ఉన్న పన్నులను హెచ్చిస్తామనడంతోనే కొంత వ్యతిరేకాభిప్రాయం కలగడం మానవ సహజం. 10 రూపాయలిచ్చే వానిని 11 రూపాయలివ్వమంటే అతనికి కష్టం కలుగుతుందనే విషయం ప్రభుత్వానికి తెలియక పోలేదు. అది ప్రభుత్వానికే కాదు; అందరికే తెల్సిన విషయమే. ఒక్క పన్నుల విషయంలోనే కాదు, దేనికైనా సరే ఎక్కువ ఖర్చు పెట్టాలంటే బాధపడడం మానవ స్వభావం. వార్తాపత్రికలు మున్నగు వాటిలో మోయలేని భారం తెచ్చి రైతుల నెత్తిమీద పెడుతున్నారనే విధంగా చెబుతున్నారు. అది ప్రభుత్వ ఉద్దేశం మాత్రం కాదని మీ ద్వారా మనవి చేస్తున్నాను. రైతు దేశానికి వెన్నెముక అనుకున్నప్పుడు రైతుపైన యీ భారం వేయాలనేది ప్రభుత్వ ఉద్దేశం కాదు. కేవలం ఒక్క వ్యవసాయదారుల మీదనే యీ భారం అంతా వేయాలని లేదు. ఇతర **methods** కూడ ఆలోచనలో వున్నాయి. Sales Tax, Motor Vehicles Tax యిటువంటి indircct taxes కూడ వేస్తే బాగుంటుందనే ఆలోచన ప్రభుత్వానికి

తేక పోలేదు. ఇవన్నీ ఆలోచిస్తూ, పన్నులు హెచ్చు చేసుకుంటే ముందడుగు వేయడానికి అవకాశం వుంటుంది. అంతేగాని కేవలం యీ ఒక్క section పై పనే వేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఎన్నటికీ లేదని నేను గట్టిగా మనవి చేస్తున్నాను. రైతుశ్రేయస్సే దేశశ్రేయస్సు. రైతు సరిగా వుంటనే అతని మీద ఆధారపడ్డ sections అన్నీ బాగా వుంటాయి. కాని, యిప్పటి పరిస్థితుల ననుసరించి రైతులపై కొంతభారం మోపక తప్పదు. ఇంతకుముందు కూడ యీ పన్నులు హెచ్చు చేయడం విషయం ఆలోచనలో లేకపోలేదు. ఏ సంవత్సరంలో settlements అయినాయో ఎప్పుడు resettlements అయినాయోఅన్నీ దృష్టిలో వుంచుకోవలసి వుంటుంది. పన్నులు ఎప్పుడు వేశాము, re-settlements లో ఏ మైనా హెచ్చు చేశారా అనే విషయం కూడ ఆలోచించవలసి వుంటుంది. పన్నులు వేసేటప్పుడు దృష్టిలో ఎన్నో విషయాలుంటాయి. Price levels, index, వాటి fluctuations అన్నీ దృష్టిలో పెట్టుకొని యీ బిల్లు తేవడం తటస్థించింది. 1957 లో కీర్తిశేషులు కళావెంకటరావుగారు, తెలంగాణా ఆంధ్ర ప్రాంతాలలో land revenue assessment లోగల వ్యత్యాసాలను తీసేయడానికి ప్రయత్నం చేయాలని సభముందే చెప్పారు. తరువాత, అనంత రామన్ కమిటీ ఏర్పాటు చేయడంజరిగింది. ఆ కమిటీలో officials non-officials కూడ వున్నారు. ఆ కమిటీ ఒక సంవత్సరంపాటు ప్రత్యేకంగా మొత్తం రాష్ట్రంలోని ముఖ్య స్థానాలు - జిల్లా కేంద్రాలు, తాలూకా కేంద్రాలు - అన్నీ పర్యటించి ఒక సుదీర్ఘమైన రిపోర్టు యిచ్చింది. దానిని base చేసి, దృష్టిలో పెట్టుకొని యీ బిల్లు తేవడం జరిగింది. ఉభయ ప్రాంతాలలోని వ్యత్యాసాలను ఎట్లా తొలగించాలి, ఎట్లా rationalize చేయాలనేది ఆ రిపోర్టులోని ముఖ్య విషయం. తెలంగాణాలో బీద భూములైనప్పటికీ incidence of taxation on wet land చాల హెచ్చుగా వున్నది. Source of irrigation అవేరియస్‌గా వున్నప్పటికీ ఎకరానికి 18 రూపాయలున్న విషయం ప్రభుత్వంకూడ గమనించింది. ఈ రెంటినీ సమన్వయం చేయాలని అనంతరామన్ కమిటీ రిపోర్టుకూడా సూచించింది.

" To reduce the inequalities and rationalize the existing system of taxation is one of the main objectives of the Anantharaman Committee Report." అని ఉంది. దీనినొకేసారి పూర్తిగా అమలు చేయడానికి అవకాశం లేదు. ఒక దేశంలో, అన్ని ప్రాంతాలలోని land revenue system పూర్తిగా సమన్వయం చేయాలి. ఏ class of soil కు ఎంత assessment బాగుంటుందో విచారించాలంటే పూర్తిగా survey and settlement జరిపించి చేస్తే సక్రమంగా వుంటుందన్న విషయం ప్రభుత్వానికి తెలియకపోలేదు. Immediate గా Third Plan కొనసాగించడానికి డబ్బు అవసరం వున్నది. ఇప్పుడు ప్రతి సర్వే నంబరూ చూచి చేయడానికి అవకాశం లేదు. Immediate గా results రావలసిన అవసరం వుంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, అనంతరామన్ కమిటీ రిపోర్టు దృష్టిలో పెట్టుకొని, ఎంతవరకు సాధ్యమో గ్రహించి యీ బిల్లులో రూపొందించడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను

అయితే classification of irrigation sources విషయం ఉన్నది. పన్ను వేసేటపుడు వాటినికూడా చూచుకోవాలి. Assured water supply ఎక్కడ ఉంది ? Precarious sources ఎక్కడ ఉన్నాయి ? Well irrigation ఎక్కడ ఉంది ? Spring channels, cross bunding system- ఇవన్నీ చూచి ఎక్కడ రైతులకు ఎక్కువ సౌకర్యం కలుగుతున్నదో అక్కడ ఎక్కువ విధించాలి ; ఎక్కడ రైతు పూర్తిగా స్వంత కష్టంతో చేస్తున్నాడో అక్కడ కొంత తక్కువ ఉండాలనేది కూడా దృష్టిలో పెట్టుకునే బిల్లు రూపొందించబడింది. మెట్ట భూములకు సంబంధించినంతవరకు హెచ్చు వ్యత్యాసం కన్పించలేదు. There is no disparity అని అనంతరామన్ కమిటీ వారు కూడా సెలవిచ్చారు. Average dry rate తెలంగాణా ప్రాంతంలో ఎకరం ఒక్కింటికి రు. 1—06 లు ఆంధ్ర ప్రాంతంలో రు. 1—12 లు ఉన్నది. ఆరు నయా పైసలు మాత్రమే తేడా కనిపిస్తోంది. వాటిని దృష్టిలో పెట్టుకొని dry assessment ఏ తీరుగా చేయాలని ఆలోచించినపుడు ఒక minimum అనేది ఏర్పాటు చేసుకోవాలి. మెట్ట ప్రాంతంలో ఎకరానికి కనీసం ఒక రూపాయి ఏర్పాటు చేసుకుంటే బాగుంటుంది. లేకుంటే justification కనిపించదని ఆలోచించి price fluctuations దృష్టిలో పెట్టుకొని ఆ రకంగా ఏర్పాటు చేసారు. Wet lands విషయంలో వేరే classifications వున్నాయి. అందులోకూడా assured water supply వుంటే తెలంగాణా ప్రాంతంలో రు. 20 లు వుంటే రు. 40 లు చేయాలనే ఉద్దేశం కాదు. దీర్ఘంగా వివరాలను తెలుసుకొనక పోవడంవల్ల press లో 100 % increase అనడంవల్ల మొదట్లో మనస్సుకు అట్లా తోస్తుంది. 100 % increase కాదని మనవి చేస్తున్నాను. 100 % increase అనేది basic assessment రేటు మీదనే, కర్నూలులోనే basic rate మీద 37½ % increase చేసారు. Original rate పై 100 % increase కాని existing rate పై కాదు. Actual increase is 67½ %.

శ్రీ టి. నాగిరెడ్డి (పుట్లూరు) :—Details study చేయలేదు అంటున్నారు. కనీసం బిల్లుతోపాటైనా మాకు వివరాలు ఇచ్చి వుంటే వివరాలు study చేయడానికి వీలుండేది. అపుడు ఇవ్వకుండా ఇపుడు ఇవ్వకుండా ఎప్పుడు ఇస్తారు ?

SHRI K. PUNNAYYA IN THE CHAIR

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—Details మనవి చేస్తున్నాను. It is not 100% increase

శ్రీ నాగిరెడ్డి :—రాయలసీమకు దయచేసి అట్లాగే చేయండి.

శ్రీ ఎన్ . రామచంద్రారెడ్డి :—అన్ని వివరాలు జిల్లాల వారిగా మనవి చేస్తాను. 62 1/2 % increase జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇదివరకే సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టు ఉంది, లాండ్ రివెన్యూ రిఫారమ్స్ కమిటీ, Taxation Enquiry Committee report ఇవన్నీ ఉన్నాయి. కేవలం సర్వే సెటిల్ మెంట్సునే ఇప్పుడు తీసుకోడానికి అవకాశం ఉండదు. It is a long-drawn

process ఎంత ఖర్చు అవుతుందో దృష్టిలో పెట్టుకుని మనం ప్రతి అయిదు సంవత్సరాలకు పది సంవత్సరాలకు ఇప్పుడున్న land revenue system ను review చేసుకుంటూ నిర్ధారణ చేసుకోవడం మేలుకాని మరల సెటిల్మెంటు కావాలంటే సాధ్యం కాని పని. Taxation Enquiry Committee వారు, సుబ్రహ్మణ్యం కమిటీవారు, అనంతరామన్ కమిటీవారు దాదాపు అవే సెలవిచ్చినారు. వీటి నన్నింటిని దృష్టిలో పెట్టుకొని, సర్వే సెటిల్మెంటులు సాధ్యంకాదు కనుక prices fluctuation దృష్ట్యా అయిదు సంవత్సరాలకు, పది సంవత్సరాలకు revision చేసుకుంటే బాగుంటుందని కమిటీ వారు చెప్పారు. ఈ principles అన్నీ దృష్టిలో ఉంచుకుని ఉభయ ప్రాంతాలకు సమన్వయం చేస్తే బాగుంటుందని అనుకున్నాము. పూర్వం సెటిల్మెంటులు జరిగినపుడు 1900, 1920లోను తెలంగాణా ప్రాంతంలో 1930 లోను basis for price fluctuation చెప్పారు. 20 years preceding settlement non-famine areas లోని రేట్లు తీసుకున్న తరువాతనే సెటిల్మెంటు ఏర్పాటు చేసుకున్నారు. ఎప్పుడో ఏర్పాటు చేసుకున్న land revenue system నే ఈ రోజున ఒక్క పైసాకూడా ఎక్కించకుండా వుండాలంటే న్యాయంకాదు. మారిన పరిస్థితుల దృష్ట్యా ఎన్నో amenities రైతులకు కలుగ చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. విద్యుచ్ఛక్తి fertilisers, improved methods of agriculture రైతులు హెచ్చు పండించడానికి వీలుగా ఎన్నో సౌకర్యాలు చేస్తున్నాము. ఆ విధంగానే పండిస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని రైతులు ఇతర రాష్ట్రాలలో కంటే బాగా పంటలు పండిస్తారనే విషయం అందరికీ తెలిసినదే. Modern methods of agriculture దృష్టిలో పెట్టుకుని పంటలు హెచ్చుగా పండించడానికి ప్రయత్నం చేసుకుంటూనే ఉన్నాము. ఇది శుభసూచకమని మనవి చేస్తున్నాను. ఇంకా backward areas చాలా ఉన్నాయి. వెనుకబడిన ప్రాంతాలను ముందుకు తీసుకురావాలి,వారికి హెచ్చు సౌకర్యాలు చేయవలసిన అవసరం ఉంది. అంతే పన్నులను పెంచుకోవలసిన అవసరం ఉంది. రైతులను బాధపెట్టి వారి నెత్తిపై రాయి పెట్టాలనే ఉద్దేశం కాదని మనవి చేస్తున్నాను. ఇదివరలో taxes on commercial crops ఉంటూ ఉన్నవి, graded surcharge on land revenue ఇదివరకు ఉంది, వాటిలో కొన్ని చిక్కులు వస్తున్నాయి. కొంత వరకు village officers mercy పై ఆధార పడవలసి ఉంటున్నది. అయిదెకరాలలో commercial crop వేస్తే పది ఎకరాలని వ్రాయడం జరుగుతోంది. ఇటువంటి విషయాలలో village officers కు discretion ఉండకూడదు, రైతునకు తనభూమిపై ఇంత పన్ను కట్టాలి అనే స్థిమితం ఉండాలి. మనదేశంలో చదువురాని రైతులు చాలామంది ఉన్నారు. వారికేవో రసీదులు ఇస్తారు. village officers దుర్వినియోగం చేసే అవకాశం మాత్రం ఇందులో ఉందని మనవిచేస్తున్నాను. అటువంటి complaints ఇదివరకు వచ్చాయి. అందుచేత ఒకరకమైన స్థిమితం రైతుకు కలిగించడానికి surcharge తీసివేయాలని taxes on commercial crops తీసివేయాలని అనుకున్నాము. అటువంటప్పుడు మన financial resources augment చేసుకోవలసిన అవసరం ఉంది, రాష్ట్రంయొక్క ways and means

position చూసుకున్నా ఇప్పటికే 15 కోట్ల రూపాయల overdraft తీసుకున్నాము. మన ప్లాను స్కీములను ముందుకు తీసుకుపోవడానికి అవకాశం లేదు. మనం ముందడుగు వేస్తేనే ఈ కార్యక్రమం కొనసాగించడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ బిల్లులోనే కమర్షియల్ క్రాప్సుమీద tax, surcharge రెండూ repeal అవుతాయని స్పష్టంగా చెప్పడం జరిగింది. వీటి అన్నింటి దృష్ట్యా కొంత increase చేస్తే బాగుంటుంది అని మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలోనే కాదు పంజాబులోను మహారాష్ట్ర (బొంబాయి) లోను తదితర రాష్ట్రాలలోను contemplate చేస్తున్నారు. పంజాబులో ఇదివరకే చర్యతీసుకున్నారు. పంజాబులో additional surcharge on land revenue at the rate of 50% of land revenue పెట్టుకున్నారు. మహారాష్ట్రంలో special education cess on rural and urban areas వేయాలనే ప్రయత్నం చేస్తున్నారు. Cess by way of 2% tax on the annual rateable value of immovable property మహారాష్ట్రంలో ప్రయత్నం చేస్తున్నారు. అందుచేత కేవలం మన రాష్ట్రంలో నేకాదు; ఇతరరాష్ట్రాలలో ఈ విధంగా పన్నులు వేయాలనే ప్రయత్నం జరుగుతోంది. అయితే యిదివరకున్న పరిస్థితులను 1957-58 కి 1961-62 కి పోల్చిచూస్తే "There is growth of revenue in all the States" అని కన్పిస్తుంది. 1957-58,—1961-62 సంవత్సరములో కూడ ఆయా రాష్ట్రాలలో ఎంత percentage increase అయినదని చూసుకుంటే, ఆంధ్రప్రదేశ్‌లో యితర రాష్ట్రాలకంటె incidence of taxation యీమధ్య తక్కువగా ఉందని figures చెబుతున్నాయి.

The increase in Andhra is 36.2 percent; Bihar 71.2% Kerala 65.9%; Mysore 53.2% and in Orissa 85.5%. ఈ విధముగా ఉన్నాయి. కనుక మనం ఏదో యితరరాష్ట్రాలకంటె హెచ్చుగా పన్నులు వేస్తున్నాం అనే విషయం కాదు. ఇతరదేశాలతో పోల్చిచూసినప్పుడు, చైనాకు ఇండియాకు పోల్చి చూసినప్పుడు crop area లో చైనాతో యించుమించు సమానంగా ఉంది. We are levying only 1/6 of the taxes levied in China. So there is some justification for increase in view of the planned programmes ఆ ఉద్దేశ్యంతో వేయడంకాని లేకుంటే రైతులకు భారం పూర్తిగా వేయాలనే ఉద్దేశ్యం మాకు లేదని మనవిచేస్తున్నాను. తరువాత పన్నులు వేయడంలో కొన్ని సలహాలు కూడా యిచ్చినారు. గౌరవనీయులైన ప్రతిపక్షనాయకులు శ్రీ సుందరయ్యగారు నాతో ఒకసారి చర్చించడం జరిగింది. Graded taxes వేస్తే బాగుంటుందని, పెద్ద భూస్వాములపైన వేస్తే బాగుంటుందని చెప్పారు. ఉన్నవారిపైన, భరించగలిగిన వారిపైన పన్ను వేయాలంటే బాగానే కనిపిస్తుంది. But how far is it possible ? How far is it practicable ? Ho far will it yield results? అని ఆలోచన చేయాలి. మచ్చుకు పంజాబు రాష్ట్రంలో రెండు జిల్లాలలో sliding taxes వేసుకున్నారు. అక్కడ ఫలితాలు సక్రమంగా వచ్చినట్లు లేదు. సక్రమంగా వచ్చినట్లయితే యితర జిల్లాలలో 10 ఎకరాల వరకు exempt చేసి హెచ్చుగా పెంచడానికి పంజాబువారు ప్రయత్నంచేశారు.

వారు రెండు జిల్లాలు తప్ప యితర జిల్లాలకు entend చేయలేదు. దాని ననుసరించి మనం graded taxes వేసుకొనడానికి అవకాశం లేదనిపిస్తున్నది. సీలింగు ఆక్టువచ్చిన తరువాత పెద్దహోల్డింగ్సు చిన్నవి అయిపోయాయి. దానిలో చిన్న హోల్డింగ్సును exempt చేస్తే ఫలితం ఏవిధముగా ఉంటుందో ఆలోచించండి. అది Cumbersome procedure, గ్రామోద్యోగుల చేతులలో పెట్టాలి. పది ఎకరాలలోపు వున్నవారికి exemption యిస్తే 20 ఎకరాలున్న వారు రెండు పేర్లతో దానిని విభజన చేసుకొనుటకు scope యిచ్చిన వారం అవుతాము. కాని దానివల్ల ఫలితంరాదు. ప్రభుత్వానికి తమ resources ను augment చేసుకొనడానికి అవకాశం ఉండదు. పంజాబు రాష్ట్రంలోని అనుభవం చూశాము. ఆదాయం మీద ఎక్కువ పన్ను వేస్తే బాగుంటుంది. కేవలం land revenue assessment పైననే వేస్తే బాగుండదనే సూచన కూడా కొంతమంది గౌరవ సభ్యులు చేశారు. నాతో ప్రత్యేకంగా కలుసుకున్నప్పుడు చెప్పారు. హైదరాబాదులో Agricultural Income Tax పెట్టుకొని ఫలితాలు చూశాము. దాని అనుభవం కూడాఉంది. మూడు లక్షల రూపాయలైన వసూలుకా లేదు. దానివల్ల రైతులను బాధపెట్టిన వారం అవుతాము.కూలివారికి ఎంతయిచ్చారుపాలేరుకుఎంతయిచ్చారు. మొత్తం ఆదాయం ఎంత అని రైతులను Accounts maintain చేయమనడంకష్టం,ఆడిట్ పార్టీస్ రావడం రిపోర్టుచేయడం అప్పీల్సుయివన్నీఉండనే ఉంటాయి. ఆ విధముగా Accounts maintain చేయాలని రైతులను బాధపెట్టడంన్యాయంకాదు. సీలింగు ఆక్టు వచ్చిన తరువాత హోల్డింగ్సు తగ్గిపోయాయి. కనుక Income basis మీద పన్ను వేయడానికి వీలులేదు. ఇంకాకొన్ని సూచనలు వచ్చాయి. Land Revenue పైన ఎందుకువేయాలి rental value పైనకొంత percentage fix చేసి ఎందుకు వేయకూడదని చెప్పారు. But how far it is practicable ? ఎన్నో చిక్కులున్నాయి. Sources re-classify చేయాలని అనంతరామన్ కమిటి సూచించారు. Consolidated wet ను split up చేయాలి, water rate వేరుచేయాలి, dry rate ను spill up చేయాలి అన్నారు. ఈ విధముగా చేస్తే మొత్తం 27 వేల గ్రామాలలో village records వ్రాయవలసి ఉంటుంది. చాల కాలహరణ మవుతుంది.

Reclassification of the existing sources and splitting up of the existing rates is a very difficult and cumbersome procedure. In view of all this the Government thought it better to revise the existing rates and see how far they can be levied and to what extent. Taking this into consideration the Government has proceeded ahead in drafting this Bill.

అయితే ఇప్పుడు dry లో మనం కొంత minimum ఏర్పాటు చేసుకున్నాం. wet లో కొంత minimum ఏర్పాటు చేసుకోవాలి కొంత minimum ఏర్పాటు చేసుకోవాలని యీ బిల్లులో చెప్పడం జరిగింది. Assured sources క్రింద కనీసం 8 నెలలు నీరు సప్లయి చేయగలిగి సక్రమంగా పండగలిగిన భూములు యిదివరకు ఆంధ్ర ప్రాంతంలో notify చేయబడినవి. ఆ sources క్రింద 20 రూపాయలు minimum పెట్టుకొని miximum 28 రూపాయలు వరకు వేస్తే బాగుంటుందని ఆవిధముగా చేయడం జరిగింది. తెలంగాణాలో నిరస్తు

రేట్స్‌ను సమన్వయంచేయాలి. మెదకు జిల్లాలో Precarious sources క్రింద 18 రూపాయలు 20 రూపాయలు వరకు ఉన్నాయి. వాటిని 100% increase చేసి 40 రూపాయల వరకు ఉంచాలని ఉద్దేశ్యం కాదు. It will be pegged at Rs. 28 and the minimum will be Rs. 20. హెచ్చింపు కొన్నిచోట్ల 20% ఉన్నది. కొన్నిచోట్ల 10% ఉన్నది. Notified sources కాని వాటికి యిదివరకు 16 రూపాయలుంటే దానిని 32 రూపాయలు చేయడంలేదు. దానిని తగ్గించి 15 రూపాయలుచేస్తాము. Assured water లేదు కనుక 15 రూపాయలే అవుతుంది. It will not be a plus but a minus. Assured sources లేనిచోట తగ్గించాలని బిల్లులో ఏర్పాటు చేయబడింది. Notified sources కానప్పుడు II category క్రింద వస్తాయి. దానికి minimum 9 రూపాయలు maximum 15 రూపాయలు ఏర్పాటు చేసుకున్నాం. అందుచేత కొంత relief కూడా దొరుకుతుంది. ఇది వరకు సక్రమంగాలేకుంటే తెలంగాణా ప్రాంతంలో land revenue assessment తగ్గించడానికి యీ బిల్లులో ఉద్దేశించ బడినది. Percentagesను work out చేసేటప్పుడుప్రతిజిల్లాలో పూర్తిగాఆవిధముగా కాదు.ఆంధ్ర ప్రాంతంలో67½ % increaseకాని అక్కడకూడాఅన్నిచోట్లా67½ % కావడంలేదు.Work out చేసినప్పుడుminimum and maximumనిర్ణయించినప్పుడు యీవిధముగా ఉన్నప్పుడు స్థూలంగా 100% increase అవుతుందని పూర్తిగా బెగడొంద వలసిన అవసరం లేదు. దానిలో reliefs ఏర్పాటు చేశాము. II Class sources లోకి రానివి ఉంటాయి. సొంతంగా కష్టపడి నీటిసప్లయి ఏర్పరచుకొని పంటలు పండించుకొనే well irrigation ఉంది. రాత్రింబగళ్లు కష్టపడవలసి వస్తుంది. వారిపైన water tax వేయాలని ఉద్దేశ్యం లేదు. Wells exempt చేయబడ్డాయి. పర్రె కాలువలు' spring channels ఉన్నాయి. Cross-bundings ఉన్నాయి. వీటి అన్నింటి విషయంలో ప్రభుత్వం relief యివ్వగలుగుతుంది. వాటిపై tax enhance చేయలేదు. ఎంతవరకు ఏ sources మీద వేయవలెను అంతవరకే వేసినదిగాని అంతకంటే హెచ్చు వేయలేదని మనవి చేస్తున్నాను. Existing projects గురించి యీ మధ్య excution లో ఉన్న వాటిగురించి ప్రభుత్వం యిదివరకు ఒక నిర్ణయం తీసుకొన్నది. 3 రూపాయలు శిస్తు, వాటర్ రేటు 15 రూపాయలు వేయాలని యిదివరకు ఏర్పాటు చేసుకున్నాం. ఇది కేవలం మనరాష్ట్రంలోనే కాదు, మదరాసు రాష్ట్రంతోనూ యిదేవిధముగా ఉన్నది. 15 రూపాయలు water tax వేయాలని ఇప్పుడు execution ఉన్న ప్రాజెక్టులకు ఈ మధ్య పూర్తిచేసిన ప్రాజెక్టులకు- రు. 18 విధిస్తున్నాము. We are levying (8 rupees) Rs. 3 dry rate Rs. 5 wet rate. క్రొత్తగా ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకొన్నచోట రు. 18/-ల వరకు పన్ను వేస్తున్నపుడు అన్ని సౌకర్యాలు కల్గిన కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలలో ఇప్పుడు కడుతున్న రు. 9/-లు లేక రు. 10/-లనుంచి పెరగకూడదని చెప్పడము ఎంత న్యాయముగావుందో తమరే శలవు ఇవ్వండి.

*శ్రీ జి. చినవెంకన్న (ఉరవకొండ):—Famine conditions క్రింద తుంగభద్ర హై-లెవెల్ ఛానల్ పని ప్రారంభ మయినది. ఈ tax ఆ ప్రాంతాలకు కూడ వర్తిస్తుందా?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:—పుట్టని బిడ్డకు పేరు పెట్టమంటే ఎట్లా? కాలువ త్రవ్వడము ఇప్పుడే మొదలు పెట్టారు. తరువాత ఏమైన anomalies వుంటే సరిచేసుకోవచ్చు. కలెక్టరుకు అధికారము ఇచ్చినాము. The Collector is authorised to notify according to the enabling provision in the Bill. Assured water supply లేనపుడు అక్కడున్న రైతులు బాధపడాలనే ఉద్దేశము కాదు. Famine conditions వున్నపుడు పన్నులు వసూలు చేస్తారనే విషయము కాదు. సక్రమముగా సకాలములో వర్షాలు వుండి రైతులు పంటను బాగా అనుభవించి నట్లయితే పన్ను వేయబడుతుంది. కాబట్టి మోయలేని భారాన్ని రైతులమీద వేయాలని కాదు. Original settlement rates పై 100% increase ఉండవలెననే అభిప్రాయముతో ఈ బిల్లులో ఏర్పాటు చేసుకొన్నాము. వీటన్నింటి దృష్ట్యా ఎంతవరకు additional taxation విధించవచ్చునో అంతవరకు పోతుంది. Spring channels, ప్రైవేట్ కాలువలు, well irrigation వున్నచోట కావలసినంత relief వుంది. అవికూడ సక్రమముగా notify చేయకపోతే ఆలోచన చేసుకోవచ్చు. కొన్నిచోట్ల ఎకరానికి dry assessment 2 అణాలు కూడ వున్నది. కనీసము ఒక రూపాయి అయినా పెట్టుకొంటే బాగుంటుందనే ఉద్దేశముతో minimum one rupee అని పెట్టుకొన్నాము. ఏమీ పండని భూములు కూడ కొన్ని చోట్ల వున్నవి. వాటిల్లో పశువులు మేపుకోడానికి రు. 15/- లకు lease out చేసిన సందర్భాలున్నవి. జత పశువులను మేపుకోడానికి రు. 100/-, 150/- లు వసూలు చేస్తున్న చోట్లు వుండవచ్చు. ధరలు fluctuate అవుతూ వుండడము చూస్తున్నాము Pre-war period లో బస్తా ధాన్యము ఖరీదు రు. 3/- లేక రు. 4/- లు వుంటే ఇప్పుడు రు. 27/-ల నుంచి రు. 32/- వరకు ధర వున్నది. Cost of cultivation పెరగలేదా అని కొంతమంది గౌరవ సభ్యులు ప్రశ్నించ వచ్చు. అదికూడ పెరిగినప్పటికి ఏ సూత్రాలను ఆధారము చేసుకొని పన్ను విధించ వలెనో గమనించాలి.

ఒక గౌరవ సభ్యుడు:—జనాభా పెరగలేదా?

టెంపొరరీ ఛైర్మన్ :—మధ్య మధ్య ఇలా అడిగితే బాగుండదు.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి ; జనాభా పెరిగితే పెరగవచ్చు. దొరికిన వారు భోజనము చేస్తునే వున్నారు. దానికి దీనికి సంబంధం ఏమిటి అని అడుగుతున్నాను. First crop కు రు. 10/- లు ఏర్పాటు చేసుకొంటే second crop కు రు. 5/- లు అయినా ఏర్పాటు చేసుకొంటే బాగుంటుందని ఈ బిల్లులో అలా ఏర్పాటు చేసుకొన్నాము. Irrigated wet కు వేరే charges ఏర్పాటు చేయబడుతున్నవి అని మనవి చేస్తున్నాను. Taxation పెరిగినపుడు కొంత అసంతృప్తి ఉండక తప్పదు. మన ప్రణాళికా కార్యక్రమాలు ముందుకు వెళ్లాలంటే

taxation తప్పదని గౌరవ సభ్యులు గ్రహించాలి. Select Committee ని ఏర్పాటు చేసుకొంటున్నాము. అక్కడ ఇంకా details కావలసి వస్తే discuss చేసుకో వచ్చు. ఏ జిల్లాలో ఏ figures ఏ విధముగా వున్నవి, ఎవరిమీద ఎంత increase అవుతున్నది అని చూసుకోవచ్చు. Precarious sources వున్నచోట ఏ తీరుగా ఏర్పాటు చేసుకొంటున్నాము, II category లో ఏ విధముగా ఏర్పాటు చేసు కొంటున్నాము, Dry lands విషయములో ఏ విధముగా ఏర్పాటు చేసుకొంటు న్నాము అని ఆలోచించవచ్చు. Garden lands కు చాల relief దొరుకుతున్నది. టొబాకో పండించుకొనే వారు వున్నారు. ఏదో ఒక ప్రదేశము అని నా ఉద్దే శము కాదు. పొగాకు, Cash Crops పండించే రైతులకు రాబడి ఏ విధముగా వుంటుందో చూడండి. అలాంటి భూములకు రు. 3/- లు రు. 4/- లు పన్ను వున్న సందర్భాలు వున్నవి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి. Is it not justified that we should increase the taxation to augment the income of the Government. ఇవన్నీ సెలక్టు కమిటీ స్టేజ్‌లో ఆలోచన చేసుకో వచ్చు. Slided tax గాని Agricultural income tax గాని పెట్టడము సాధ్యము కాదు. అనంతరామన్ కమిటీ submit చేసిన report ను దృష్టిలో పెట్టుకొని కొంతవరకు land revenue ను enhance చేయడము జరిగింది. దానికి ఇది మార్గము తప్ప వేరే మార్గము లేదని ప్రభుత్వము భావించనది. Minimum-maximum కూడ ఏర్పాటు చేసుకొన్నాము. ఈ బిల్లుపై 2 రోజులు discussion జరుగుతుంది. సభ్యులకు ఏమైన information కావాలనుకొంటే ఏమైన figures చూడ దలచుకొంటే చెప్పడానికి నాకు ఏమీ అభ్యంతరము లేదు. Doubts express చేసినట్లయితే సమాధానము చెప్పడానికి అభ్యంతరం లేదు. సెలక్టు కమిటీ స్టేజ్‌లో తగువిధముగా సమన్వయము చేసుకొనడానికి అవకాశము వుందని మనవి చేస్తున్నాను. మూడవ ప్రణాళిక ముందుకు కొనసాగడానికి సభ్యులంతా సహకరిస్తారనే నమ్మకము నాకువుంది. We are committed to carrying out the Third Five Year Plan. Taking into consideration all these things, I requset the House to proceed ahead with the discussion in view of the principles enunciated in the Bill and with a view that the Third Five Year Plan should be a success.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం):— అధ్యక్షా ! ఈ పది సంవత్సరాల పార్లమెంటరీ అనుభవములో, ఏడు సంవత్సరములు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ అనుభవములోనూ ఇంతకంటె ప్రజా వ్యతిరేకమైన బిల్లును, ప్రజలను పీడించే బిల్లును, ప్రభుత్వం ఏమీ ఆలోచించకుండా తెచ్చిన ఇతర బిల్లును ఏదీ చూడలేదు. మంత్రిగారు చాల నిదానంగా అందరినీ ఒప్పించటానికి చల్లని మాటలు చెప్పినంత మాత్రాన బిల్లు స్వభావం, స్వరూపం మారదు. వారు మాట్లాడుతూ అనంత రామన్ కమిటీ రిపోర్టు ఆధారంగా చేసుకొనే ఈ బిల్లు ప్రవేశపెట్టామని చెప్పారు. అనంతరామన్ కమిటీ రిపోర్టులోని అనేక సూచనలను నేను అంగీకరించలేదు. పాత ఫక్కిలో చేసింది తప్పితే నూతన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చేసినట్లు లేదు. కాంగ్రెసుపార్టీ 1931 సంవత్సరంలో చేసిన కరాచి తీర్మానములో భూమిశిస్తు విధానానికి కొత్త రూపం తీసుకురావాలి అని వుంది. కాని దానికి

అనుగుణంగా అనంతరామన్ కమిటీ రిపోర్టులోలేదు. కరాచి తీర్మానములో కాని, 1936 వ సంవత్సరంలో ఫేజ్‌పూర్ కాంగ్రెసు తీర్మానములో కాని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెసు ప్రకటించిన ఎన్నికల ప్రణాళికలలో కాని భూమిశిస్తు గురించి కాంగ్రెసు చెప్పినది ఏమిటి? ఏ గ్రామానికి ఆ గ్రామానికి పన్ను వేయటం న్యాయంకాదు, ఒక్క రైతు కుటుంబానికి వచ్చే ఆదాయం చూచి (ఎకరానికి నామినల్‌గా ఎంత వస్తుందో చూసి) దానిలో కొంతవరకూ మినహాయింపు చేసి ఎక్కువ ఆదాయం వచ్చేవారిపై ఎక్కువ భూమిశిస్తు వేయవలెనని వున్నది, ఇదివరకు వున్న భూమిశిస్తు విధానం తప్పుల తడికెవలె వున్నది, ప్రజలపై విపరీతమైన భారం పడుతున్నది కాబట్టి ఆ విధానం పోవాలి, కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని కాంగ్రెసు పార్టీవారు చెప్పటం జరిగింది. ఆ కొటేషన్స్ నేను ఇవ్వవలసిన అవసరం లేదు. కాంగ్రెసువారి వద్దవున్నాయి, వారి నాయకులకు తెలుసు, వారి కనుగుణ్యంగా అనంతరామన్ కమిటీ రిపోర్టులో సూచించబడలేదు. అందుకే నేను దానిని ఆదర్శంగా తీసుకోవటంలేదు. దానిలో చాలా లోపాలు వున్నాయి. ఈ రోజు ప్రభుత్వం 'అనంతరామన్ కమిటీ రిపోర్టు సూచనల ప్రకారం మేము ఈ బిల్లును తెచ్చాము' అని చెప్పటం చాల శోచనీయమని మనవిచేస్తున్నాను. అనంతరామన్ కమిటీ రిపోర్టులో ఆరు రకాల నీటి వసరులు, నాలుగు రకాల భూమి తరాలు వున్నాయి. ఆ ప్రకారం 24 తరాలకు 24 రేట్లు ఏర్పాటు చేశారు. దానిలో మూడు రూపాయల నుండి 17 రూపాయలకు మించి నీటి తీరువను సూచించలేదు. 1864 వ సంవత్సరపు సెటిల్‌మెంట్ తీసుకొన్నా, 1890 వ సంవత్సరపు సెటిల్‌మెంట్స్ తీసుకొన్నా, 1930 వి తీసుకొన్నా, ఆంధ్ర ప్రాంతంలోని సెటిల్‌మెంట్స్ తీసుకొన్నా, తెలంగాణాలోని సెటిల్‌మెంట్స్ తీసుకొన్నా భూమిని ఎన్ని తరాలుగా విభజించటం జరిగిందో ప్రభుత్వం పరిశీలించిందో లేదో అనంతరామన్ కమిటీ రిపోర్టులో సంగ్రహంగా వుంది. భూమి మీద అయ్యే ఖర్చును మినహాయించి వచ్చే నికరాదాయములో సగం రైతుకు సగం ప్రభుత్వానికి అనే సూత్రాన్ని ప్రారంభించారు. నికరాదాయాన్ని ఏదో రీతిగా తేల్చి నికరాదాయములో సగం మేము తీసుకొనే హక్కు వుందనేది ప్రభుత్వ విధానమా అని అడుగుతున్నాను. ఈ రోజు రిసెటల్‌మెంట్స్ విధానాన్ని అవలంభించటంలో ఆసూత్రాన్ని వమ్ముచేశారు. అనంతరామన్ సూచించిన ఆరు రకాల నీటి తీరువలకు నాలుగు రకాల భూమి తరగతులకు సూమారు ఇరవై రకాల రేట్లు వుండాలని చెబితే వాటిని బుట్టదాఖలు చేశారు. ప్రభుత్వ దృష్టిలో ఈరోజు మూడు రకముల నీటి తీరువలు వున్నాయి. ఎనిమిది మాసాలు నీరు గ్యారెంటీగా వుండేవి. తరువాతవి ప్రికేరియస్ సోర్సెస్ పారితే పారవచ్చు, లేకపోతే లేకపోనూ వచ్చు. పంటకాలువలు, బావులు, స్ప్రింగ్ ఛానల్స్, ఇవి మూడవవి నీటి వసరులని అనటానికి వీలులేదు. ఇదివరకు ప్రభుత్వం ఇచ్చిన రిసెటిల్‌మెంట్ అంచనాల ప్రకారం కుష్కి, మెట్ట భూములను వాటి క్రింద పరిగణించేవారు. ఆవిధంగా అనంతరామన్ కమిటిలో వున్నమాదిరి చేయటం సాధ్యం కాదని, దానివల్ల ఉపయోగం లేదని నాలుగు రకాలు చేశారు. మంచి భూములు, కాస్త మధ్య

రకం భూములు, తగ్గు రకం భూములు, ఇంకా నాసి రకం భూములు అని నాలుగు రకాలు చేశారు. ప్రభుత్వ తెచ్చిన బిల్లులో కనీసం 20 రూపాయలు చేసి గరిష్టం 28 రూపాయలు చేయటం జరిగింది. దానిని బట్టి భూమి సారాన్ని బట్టి శిస్తు వుందని అనుకోటానికి వీలులేదు. అనంతరామన్ కమిటీ రిపోర్టులోని సూచనలు అంగీకరిస్తున్నామని బైటకు చెప్పటమే కాని అసలు ఆ రిపోర్టును బుట్టదాఖలు చేయటము అయినది. ఇంతవరకు ఎంత పన్ను వస్తుందనేది ప్రభుత్వం ఇదమిద్ధంగా చెప్పలేకుండా వున్నది. గుడ్డివాడి చేతికి వడిసెల ఇచ్చి కొట్టమంటే రాయి ఎవరికి తగులుతుందో తెలియదు. ప్రభుత్వం ఈ బిల్లు తెచ్చిం కాని ఎన్ని కోట్లు వస్తుందో తెలియదు. దానివల్ల ఎవరు ఇచ్చుకోగలరో ఎవరు ఇచ్చు కోలేరో ప్రభుత్వానికి తెలియదు. వాటికి సంబంధించి ప్రభుత్వం వద్ద ప్లానుకాని, పథకం కాని, ఒక పద్ధతి కాని లేదు. ఈ బిల్లు ప్రకటించిన మరుసటి రోజు రెవెన్యూ డిపార్టుమెంటు తరఫున ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఇచ్చిన లెక్కలు బట్టి ఆరున్నర కోట్ల రూపాయలు ఏటేటా అదనంగా వస్తుంది.

భూమిశిస్తుపై సర్‌చార్జ్ విధించే శాసనాన్ని రద్దుచేసిన తరువాత commercial crops పై పన్నువిధించే చట్టాన్ని Additional wet Assessment Act ను రద్దుచేసిన తరువాత ఈరోజు వసూలు ఔతున్న ఆదాయం కంటె ఈ బిల్లు ప్రకారం అదనంగా 6½ కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని పత్రికా ప్రకటనలో వచ్చింది. ఆ ప్రకటన సరియైనదా కాదా అని ఆదనపు ఆదాయం విషయంలో మీ అంచనా ఏమిటని రెవిన్యూ మంత్రిగారిని అడుగగా ఆయన ఆరు నుండి ఆరున్నర కోట్లవరకు అంచనా వేస్తున్నట్లు స్పష్టంగా చెప్పారు. అంతేగాక ఆ మొత్తంలో సెస్సు కలిసిలేదని కూడ చెప్పారు. అనగా ఆరున్నర కోట్లు land revenue క్రింద వచ్చినప్పుడు రూపాయికి అర్ధరూపాయి సెస్సు ప్రకారం మరొక రు. 3¼ కోట్ల ఆదాయం వస్తుందన్నమాట. కాబట్టి ఆ విధంగా దాదాపు పదికోట్ల రూపాయలవరకు ఆదాయం వస్తుందని రెవిన్యూ అధికారుల అంచనా. కాని బడ్జెట్‌లో మంత్రిగారు రు. 5½ కోట్లు మాత్రమే వస్తుందని చూపించారు. ఐతే నేను land revenue క్రింద వచ్చే ఆదాయాన్ని మాత్రం చూపానేకాని సెస్సుల క్రింద వచ్చే దానిని చూపలేదని వారనవచ్చు. ఈ బిల్లును ప్రవేశపెట్టుటకు ప్రభుత్వం చూపిన కారణాలేమిటి? ఆదాయం పెంచుకొనుటకు వేరు ఉపాయం లేదు. కాబట్టి ఏదో ఒక విధంగా ఈ పదికోట్ల రూపాయలు లేనివారిమీద వేసి బలవంతంగా వసూలుచేస్తే తప్ప ప్రణాళికలు అమలుజరిపేస్థితిలో లేమని అన్నా, ప్రపంచమంతా తలక్రిందులై పోతున్నదన్న పరిస్థితిలో ఏ గడ్డిపోచ దొరికినా సంతోషమే అనేస్థితిలో ఈ బిల్లు తెచ్చినచో దానికి కొంత అర్థముందని అనుకోవచ్చు. కాని ప్రభుత్వ ప్రతినిధి ఇచ్చిన కారణాలేమిటి? Resettlement జరిగి 40 సంవత్సరాలై పోయింది. ఈ మధ్యకాలంలో పంటల ధరలు పెరిగాయి. భూముల ధరలు అంతకంటె బాగా పెరిగాయి. అందుచేత రైతు బాగుపడ్డాడు. రైతు బాగుపడినప్పుడు; పంటల, భూముల ధరలు పెరిగినప్పుడు దానిలో కొంత ప్రభుత్వం తీసుకొనడం - అందులో విద్యకోసం, వైద్యంకోసం, మూడవ పంచవర్ష ప్రణాళికా విజయంకోసం అనగా దేశాన్ని సర్వశోభాయమానం చేసేం

దుకు, దేశంలో సర్వోదయం, సోషలిజం తెచ్చేందుకు కాస్త అదనంగా పన్నులు పెంచితే ఎందుకింత కాకిగోలయని ప్రభుత్వవాదన. ప్రభుత్వం చెప్పే వాదనలను ఒక్కొక్కటిగా తీసుకొని పరిశీలించి చూద్దాము. అనంతరామన్ కమిటి రిపోర్టును ఆధారం చేసుకొని ఈ బిల్లును రూపొందించినట్లుగా మంత్రిగారు చెప్పారు. ఆ కమిటి రిపోర్టు దాదాపు రెండువందల పేజీలున్నది. మొదటి resettlement, ఆ తర్వాతి resettlement ను గురించి, ప్రస్తుతం ఉన్న పరిస్థితిని గురించి ఆ కమిటీవారు క్లుప్తంగా తెలియజేశారు. నేను ఇప్పుడు ఆ రెండువందల పేజీలను ఏకరువు పెట్టదలచుకోలేదు. వాటిలోని సారాంశమును మాత్రమే వివరిస్తాను. మొదటి resettlement, తర్వాత resettlement రోజులలో పంటల ధర, భూముల ధర, వ్యవసాయ ఖర్చులధర ఎలా ఉన్నదీ పరిశీలించారు. నేనుకూడ చాలావరకు లెక్కలు సేకరించాను. ప్రధానంగా వారు రెండురకాలైన పంటలు అనగా వడ్లు, జొన్నలను తీసుకున్నారు. జొన్నలు పండించని ప్రదేశాలలో రాగి, సజ్జలను తీసుకున్నారు. అనంతపురం జిల్లాలో 1890 వ సంవత్సరపు సెటిల్‌మెంటులో ఎకరానికి ఐదువందల కొలత సేర్లనుండి 16 వందల కొలత సేర్లవరకు పండుతున్నట్లు చెప్పారు. ఆ రోజు బస్తాధాన్యం ఖరీదు మూడు రూపాయలు. ఎకరానికి పదిరూపాయలనుండి ఇరవై రూపాయలవరకు ఖర్చు ఔతుందని వారు రిపోర్టు ఇచ్చారు. తరువాత 1920 లో జరిగిన రీ సెటిల్‌మెంటులో ఎకరాకు పంట ఐదువందలనుండి 16 వందల శేర్లు పండుతున్నదనీ, బస్తా ధాన్యం ఖరీదు నాల్గు రూ॥ లనీ, వ్యవసాయ ఖర్చులు పది రూ॥ లనుండి 20 రూ. ల వరకు ఔతున్నదని అంచనా వేశారు. 1956-57 లో అనంతరామన్ కమిటీ అంచనాల ప్రకారం ఎకరాకు తొమ్మిది వందలనుండి 19 వందల శేర్ల వరకు పంట పండుతున్నదని, బస్తా ధాన్యం ఖరీదు 22 రూపాయలని, ఐతే వ్యవసాయ ఖర్చులు ఎకరాకు 200-250 రూ. ల వరకు అని తేలింది. ఈ అంచనాలు కలెక్టరు, ఇరిగేషన్ డైరెక్టర్సు, బ్లాకు డెవలప్‌మెంటువారు, అగ్రికల్చరల్ ఫారమ్సు ఉన్నవారు average వేసి తయారు చేసినవి. మరొక వాదన ఏమనగా రీసెటిల్‌మెంటు జరిగి నలభై సంవత్సరాలయినది. ఈ మధ్యకాలంలో ధాన్యం ఖరీదు పెరిగిందని అంటున్నారు. బస్తా ధాన్యం ఖరీదు నాల్గురూపాయలనుండి 22 రూపాయలవరకు పెరిగితే, వ్యవసాయ ఖర్చులు పదిరూపాయలనుండి 200-250 రూ॥ ల వరకు పెరిగింది. అనగా బస్తా ధాన్యం ఖరీదు ఐదురెట్లు పెరిగితే, వ్యవసాయపు ఖర్చు 20 రెట్లు పెరిగింది. అందుచేత ఎలా బాగుపడ్డాడు ? కాని ఆ విషయం గురించి మంత్రిగారు మాట్లాడరు. 1950 లో జొన్న 125 శేర్లనుండి ఐదువందల శేర్లవరకు ఎకరానికి పండితే-1956-57 లో అనంతరామన్ కమిటీ ప్రకారం ఎకరానికి 120 శేర్లనుండి 350 శేర్లవరకు మాత్రమే పండుతున్నట్లు తేలింది. గతసారి రీసెటిల్‌మెంటు జరిగినప్పుడు బస్తా జొన్నలు రు॥ 6 లు ఉంటే అవి ఈనాడు అది 32 రూ॥ లకు పెరిగింది. కాని వ్యవసాయ ఖర్చులు రు॥ 2½-5 నుండి ఈనాడు అది రు॥ 30-70 ల వరకు అనగా పంట విలువ ఐదురెట్లు పెరిగితే, వ్యవసాయపు ఖర్చులు 12 రెట్లు పెరిగింది. ఇవే పరిస్థితులు ఒక్క అనంతపురం జిల్లాలోనేగాక చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలలోనూ ఉన్నవి. కాని ఇప్పుడు ఆ లెక్కలన్నీ చెప్పి,

మిమ్మల్ని విసిగించదల్చుకోలేదు. ఇవన్నీ అనంతరామన్ కమిటీలోనే ఉన్నాయి. కాబట్టి రైతుల ఆదాయం పెరిగిందంటే 1890, 1920 రిసెటిల్‌మెంటు లెక్కలు. 1956-57 అనంతరామన్ కమిటి అంచనాలు తప్పులతడక అని పారవేస్తారా ? అలా తీసిపారవేస్తే దేనిని ఆధారం చేసుకుని ఈరోజు రైతు ఆదాయం పెరిగిందని ప్రభుత్వం ఈ అదనపు పన్నులు వేయడానికి సంకల్పించింది? జిల్లా జిల్లాకు కొంత బేధం ఉండవచ్చు. మొత్తం ఆంధ్ర ప్రాంతాన్ని దామాషాగా తీసుకున్నట్లయితే, 1890 లో ఎకరాకు 500 కొలతశేర్లు కనీసపంట ఉంది. తూర్పుగోదావరి జిల్లా మొదలయిన డెల్టా ప్రాంతాలలో రెండువేల శేర్లు పండితే పండి ఉండవచ్చును. అప్పుడు బస్తా ధర రు॥ 3 లు ఉండేది. వ్యవసాయపు ఖర్చు ఎకరాకు రు॥ 10 నుండి రు॥ 15 లు ఉండవచ్చు. అనంతపురం లాంటి జిల్లాలో రు॥ 20 లు ఉండవచ్చును. సగటు జిల్లాలలో ఖర్చు చూచినట్లయితే రు॥ 10 లు తక్కువ ఖర్చు ఎక్కడ లేదు. అనంతరామన్ కమిటీ ప్రకారం సగటున పంట 20 బస్తాలు పండుతోందని తెలుతోంది. 1890 లో 500 నుంచి రెండువేల శేర్లు పండుతోంది. ఇప్పుడు వెయ్యి నుంచి రెండువేలు పండుతోంటే అదనంగా ఎక్కడ పండుతోంది ? అదనంగా పండినదంటే, క్రొత్తగా భూములు సాగులోకి వచ్చి ఉండవచ్చును. నీటి వసతులు అదనంగా లభించి ఉండ వచ్చును. రైతు ఎక్కువగా కష్టపడి

(*Mr. Speaker in the Chair*)

పనిచేసి ఉండవచ్చును. అంతేగాని, 1890 లో ఎకరానికి పంట ఎంత ఉన్నదో, యిప్పుడూ అంతే ఉన్నది. మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌ను దామాషాగా తీసుకొని చూచినట్లయితే, ఏమీ పెరగలేదని విదితమౌతుంది. కొన్ని స్థళాల్లో ఎక్కువ పండితే, కొన్ని స్థలాల్లో తక్కువై పోయింది. ధరచూచినట్లయితే 20/- రూపాయలనుంచి 25/- రూపాయల వరకు ఉంది. మంత్రిగారు చెప్పిన 30/- రూపాయలు ప్రత్యేకమైన ధాన్యాలు సాంబాలు లాంటి వాటికి వర్తిస్తే వర్తించ వచ్చును. గాని, మొత్తం ధాన్యాలకు వర్తించదు. అక్టోబరు నవంబరు నెలల్లో ఆ 30/- రూపాయలధర ఉండవచ్చును. కాని మామూళ్ల రోజులలో 25/- రూపాయలకు మించి ఉండదు. 1956-57 సంవత్సరాలలో బస్తా ధర 20/- రూపాయలే ఉంది. దీనిని బట్టి చూస్తే మొత్తం మీద బస్తాధాన్యం 7 రెట్లు పెరిగిన మాట వాస్తవము. వ్యవసాయపు ఖర్చులు 10/- రూపాయలనుండి 200/- రూపాయల వరకు పెరిగింది. అలాగే జొన్నలు 1890లో 200 శేర్లు పండితే, ఇప్పుడు 120 శేర్లనుంచి 750 శేర్ల వరకు పండుతోంది. ఇదివరలో 3½ రూపాయలు బస్తా ఉంటే, ఇపుడు 20/- నుంచి 30/- రూపాయలవరకు ఉంది. పచ్చ జొన్నలు, ఎర్ర జొన్నలు ఆయా ప్రాంతాలను బట్టి కొద్దిగా మారుతుంటాయి. దీని వ్యవసాయపు ఖర్చు ఇదివరలో 5/- రూపాయలు ఉంటే, ఇప్పుడు 75/- రూపాయలనుంచి 150/- రూపాయల వరకు పెరిగి పోయింది. అంటే 15 రెట్లనుంచి, 30 రెట్ల వరకు పెరిగి పోయింది. ఈ వివరాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని పరిశీలిస్తే, "రైతు బాగు పడ్డాడు" అన్న దానికి ఏమాత్రం అర్థంలేదు, ఈ వివరాలన్ని అనంతరామన్ కమిటి, నివేదికను పరిశీలిస్తే తెలుస్తాయి. ఈసందర్భంలో పన్నులు పెంచడానికి ఏ మాత్రం, ఆధారాలు లేవని స్పష్ట పడుతోంది.

ఇక తెలంగాణా ప్రాంతం తీసుకొని చూద్దాం. జిల్లాల వారిగా లెక్కలన్ని అనంతరామన్ కమిటి నివేదికలో యిచ్చారు. తెలంగాణాలో బియ్యం 750 శేర్ల నుండి 1500 శేర్లు ఎకరాకు పండుతున్నది. ఇక్కడ సెటిల్‌మెంటు 1910లో 1920లో తరువాత 1930లో జరిగింది. 1930 సంవత్సరంలో జరిగిన సెటిల్‌మెంటును ఆధారంగా తీసుకున్నట్లయితే ఎకరాకు 750 శేర్లనుండి 1500 శేర్ల వరకు పండుతోంది. వ్యవసాయ ఖర్చులు 12/- రూపాయలనుండి 15 రూపాయల వరకు ఎకరానికి అవుతున్నది. 1956-57 లెక్కల ప్రకారం ఎకరానికి 500 శేర్లనుండి 1500 శేర్ల వరకు ఉన్నది. వీటిని ఆధారంగా చూచినట్లయితే తెలంగాణా ప్రాంతంలో కూడ ఎకరానికి పంట రాలుబడిలో ఎక్కువ ఏమిలేదు. పైగా తక్కువగానే పండుతున్నదని తెలుతున్నది. ఉన్నపరిస్థితి యథాతథంగా ఉంది. గాని, పెద్దగా అభివృద్ధి లేదు. ఊసర క్షేత్రాలకు బాగా ఎరువులు వేయుటవల్లనో, నీటి వనరులు అక్కడక్కడ ఎక్కువగా లభించుటవల్లనో, కొన్ని ప్రాంతాలలో కొద్దిగా హెచ్చుగా పంట దిగుబడి వచ్చిన, సగటున 500 శేర్లగానే ఉన్నది. 50 సంవత్సరాలు గడచిన తరువాత, భూమి సారవంతాన్ని కోల్పోవుటవల్ల, దామాషాలో చూచినట్లయితే తగ్గిపోవుటకే ఎక్కువగా ఆస్కారం ఉంది. 3½ రూపాయల బస్తా ధాన్యం యిప్పుడు 18 నుంచి 22/- రూపాయలవరకు ఉన్నది కాని వ్యవసాయపు ఖర్చులు 200/- రూపాయలనుంచి 250/- రూపాయలవరకు పెరిగిపోయినది. అలాగే జొన్నలు 250 శేర్లనుంచి 350 శేర్లవరకు పంట ఉన్నది. 1913లో జొన్నల బస్తా 5/- రూపాయిలు వ్యవసాయపు ఖర్చులు 3 నుండి 9/- రూపాయలవరకు ఉండేది. ఇప్పుడు 200/- నుంచి 500/- రూపాయలవరకు పెరిగిపోయింది. బస్తా జొన్నల ధర 35/- నుంచి 37/- రూపాయలవరకు ఉంటున్నది. అంటే ధర 7 రెట్లు పెరిగింది. అలాగే వ్యవసాయపు ఖర్చులుకూడ 20 రెట్లు 25 రెట్లు పెరిగింది. కాబట్టి అనంతరామన్ కమిటీ నివేదికను ఆధారంగా తీసుకొని చూచినట్లయితే, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో, మెట్ట, మాగాణీ ప్రాంతాలలో బస్తాధాన్యం ఖరీదు 6రెట్లు పెరిగినట్లు వ్యవసాయ ఖర్చులు 20రెట్లు పెరిగినట్లు స్పష్టమవుతున్నది. ఈ వివరాలన్ని ప్రభుత్వాధికారులు, వ్యవసాయ శాఖాధికారులు మొదలైనవారు ప్రకటించిన నివేదికలవల్ల వెలువడుతున్నాయిగాని అనధికారులవి కావు. సగటున ఆంధ్రప్రదేశ్‌లో మొదటి సెటిల్‌మెంటు, రీసెటిల్‌మెంటు జరిగిన తరువాత చూచినట్లయితే పంటలు పెరిగింది అనడానికి ఏమాత్రం వీలులేదు. అందుచేత "పంటలు బాగా పండుతున్నాయి, ధరలు బాగా దొరుకుతున్నాయి. రైతుకు బాగా ఆదాయం వస్తున్నది, కాబట్టి పన్నులు ఎక్కువ వేస్తాము" అనే వాదనకు ఆధారం ఏమీ లేదు; అది నిర్వీర్యమైన వాదన. "ఎవరూ బాగుపడ లేదా" అంటే కొందరు బాగుపడి ఉండవచ్చు. నీటివనరులు అధికంగా లభ్యమయ్యో, మంచి ఎరువులు సప్లయి అయి, బ్లాకు మార్కెట్టులుచేసే పెద్ద భూస్వాములకు, పెద్దపెద్ద ఆసామీలకు లాభాలు వచ్చి ఉండవచ్చు. వారి పలుకుబడి ఉపయోగించుకొని పరపతి సంఘాలనుండి ఎక్కువగా మొత్తాలు పొంది అధికలాభాలు సంపాదించినవారు లేకపోలేదు. అటువంటివారిపై ఎక్కువపన్నులు వేస్తే మేము వద్దు అనం. ఈ పన్నుల పెంపకంతో ప్రభుత్వ

పాదన ఏమాత్రం సమర్థనీయం కాదని, చెప్పవలసి ఉన్నది. ఎకరమో అర ఎకరమో ఉన్నవారికి, ఈ ప్రభుత్వ విధానాలు ఏమాత్రం దోహదకారికావు.

ఇక రెండవ విషయం ఆలోచిద్దాం. పన్నులు ఏ సూత్రాన్ని అనుసరించి వేయాలి? "నాకు డబ్బు అవసరంకదా, ప్లాను అమలు జరుపుటకు డబ్బు కావాలి కదా" అని పన్నులు వేయవచ్చునా? మూడవ ప్రణాళిక తప్పకుండా ఉన్నది ఉన్నట్లుగా అమలు జరుపవలసినదే! విద్యకు యింకా ఎక్కువ ఖర్చు పెట్టవలసినదే! హరిజన యిండ్లకొరకు అధిక మొత్తాలు కేటాయించవలసినదే! చిన్నచిన్న ఉద్యోగస్తుల జీతాలు వృద్ధిచేయవలసినదే! ఆసుపత్రులు మొదలైన ప్రజోపకరమైన పనులు చేబట్టవలసినదే; ప్రాజక్టులను నిర్మించవలసినదే! ఈ ప్రణాళికకు 305 కోట్లరూపాయలేగాదు. 1000కోట్ల రూపాయలు మనకు కావాలి. మనకు man power ఉంది. Technical skill ఉన్నది. వీటిని సక్రమంగా ఉపయోగించుకోవాలి. 5 ఏండ్లలో వెయ్యి కోట్ల రూపాయిలు ఖర్చు పెట్టగలమని నేను భావిస్తున్నాను. డబ్బు ఎక్కడనుంచి వస్తుంది అన్నది వేరు.

ఆ విషయము ఆలోచించ వచ్చు, లేకపోతె మూలిగె నక్క మీద తాటి కాయ పడినట్లు ఇప్పటికే అణగారి పోయినా రైతుమీదనే గుమ్మడి కాయంత భారం మోపడానికి ప్రభుత్వం పూనుకోవడము మరీ అన్యాయం అనే విషయం మనము గుర్తించు కోవాలి. అసలు పన్నులు వేయడానికి సూత్రం ఏమిటి? అనంతరామన్ కమిటీ కొన్ని సూత్రాలను నిర్దేశించింది. మొత్తం భూమిని ప్రాతిపాదికగా తీసుకొనరాదు. భూమియొక్క తరమును బట్టి, నీటి వనరుల లభ్యమును బట్టి వారు కొన్ని సూత్రాలను (24 రకాల రేట్లను) నిర్ణయించారు. మేము వాటిని అంగీకరించ బోవడము లేదు. ఇది ఆచరణలో ఏమీ బాగుండదు. దీనికి ఒకటే ఒక సూత్రము. అసలు ఏ పన్ను అయినా వేసే ముందు ప్రజా ప్రభుత్వం అనేటటువంటిది ఆలోచించి చేయాల్సినపని. ఏదో తేలికగా వసూలు చేయడానికి గాని మాకు అధికారం వుంది కాబట్టి ప్రతివారి జేబులోనుంచి తీసుకుంటామని చెప్పే ప్రభుత్వ విధానం ఏమంత బాగుగా లేదు. అలావుంటే మేము చేయగలిగింది ఏమీలేదుకూడ. అయితె రైతుమీద గాని, చిన్న ఉద్యోగస్తుని మీదగాని, యిండ్లు కలవారిపై గాని, లేకుంటె పారిశ్రామికవేత్తలు, పెద్ద వ్యాపారస్తులుగాని, ఎవరిమీదనైనా సరే పన్నులు వేయడానికి ఒక్కటే ఒక సూత్రము అవలంబించాలి. అదేమంటె ఆ ఆసామి యొక్క నికర ఆదాయము ఎంత? ఆ నికర ఆదాయం లో కనీస జీవనభృతికి అతనికి ఎంత కావాలో మినహాయించి అంతకు పైబడిన ఆదాయంపైననే పన్ను వేయడం ఉచితం ఈ ఒక్క సూత్రాన్నే గమనించవలసి వుంటుంది. సోషలిజం వైపుకు పురోగమించాలని అంగీకరించిన పార్లమెంటు, సోషలిజం సోషలిస్టు సమాజాన్ని స్థాపించుతామన్న కాంగ్రెసు ప్రభుత్వము ఈ విషయాన్ని గుర్తించకుండా, ప్రతి ఒక్కరిమీద, ఎవరి మీద బడితే వారి మీద పన్ను వేసే అధికారం వుందని అనడం బాగా లేదు.

20 రూపాయలు వేతనం వస్తే 4 రూపాయలు, లేకుంటె 20 వేల రూపాయలు వస్తే నాల్గు వందలు వేస్తాం అని చెప్పడం ప్రభుత్వ సోషలిష్టు పంథాకు అనుగుణ్యమైనది కాదు. ప్రజలు అనగా కూలీలు, రైతులు నోరులేని వారు ప్రతిఘటించలేని వారు కాబట్టి వారివద్ద నుంచె మాకు కావలసిన డబ్బు రాబట్టుతాము అనడం బాగా పలుకుబడి గలవారి నుండి డబ్బు గలవారినుండి పన్నులు వసూలు చేయలేము, వారివద్ద మా ఆటలు సాగవు అంటె మాత్రం న్యాయంకాదు. అందు యీ భూమిశిస్తు విధింపు పసూత్రాన్ని అనుసరించి చేస్తే బాగుంటుందో ఆలోచించాలి. ఒక చిన్న రైతు (పేద రైతు అనండి, కూలీ అనండి) అయిదు ఎకరాలు మెట్టగల రైతు రాయలసీమ తెలంగాణా ప్రాంతాలలో ఆ భూమిపై వచ్చే రాబడి చాలక కూలీ చేసుకొని జీవిస్తున్నాడు. అందుచే వాటిపై పన్ను వేస్తామంటే లాభంలేదు. కాగా దాని నుండి అతనికి వచ్చే ఆదాయం ఎంత? అతని కనీసజీవనభృతికి ఎంత కావాలి అన్న విషయాలు పరిశీలించి వాటికి తగు మినహాయింపులు చెయ్యాలి. అయితే ఎంత చెయ్యాలి?

అధ్యక్షా! మన రైతాంగం గురించి ఆలోచించేప్పుడు ఇతర ప్రజానీకం గురించికూడా ఆలోచిద్దాము. ఈ రోజున పట్టణ కార్మిక వర్గాల గురించి ఆలోచిద్దాము. ఒక minimum వేతనం అనే దానిని ఆధారం చేసుకొని (need based minimum ను ఆధారంగా చేసుకొని) వేతనం యివ్వాలని నిర్ణయించ బడింది. ఈ విషయంలో సుప్రీమ్ కోర్టు కొన్ని తీర్పులు కూడా ఇచ్చింది. అట్లాగ యివ్వని ఫ్యాక్టరీలు, ఫ్యాక్టరీలు కావనీ, అవి ఫ్యాక్టరీలుగా మనడానికి హక్కు లేదని సుప్రీమ్ కోర్టు యిచ్చిన నిర్ణయాలు మనకువున్నాయి. అందుచేత need based minimum అన్నప్పుడు దానిని గురించి ప్రభుత్వ ప్రతినిధులు, కార్మిక సంఘాల ప్రతినిధులు ఫ్యాక్టరీ యజమానులు కలసి 16 వ Tri-Partite Labour Conference లో కొన్ని నిర్ణయాలకు వచ్చారు. దానిలో వారు చెప్పిందేమిటి? చెప్పినట్టుగా మన ఆహారవిధానం (Balanced diet) ఎలా వుండాలనే దానిని గురించి వివరిస్తూ ప్రతి మనిషికి రోజుకు 206 కేలరీలు విలువ గల ఆహార పదార్థములు కావాలని దానిలో రోజుకు 5 ఔన్సులు లేక 12½ తులాల మాంసం, చేపలు కోడిగ్రుడ్లు, 10 ఔన్సులు పాలు, 17 - 18 ఔన్సులు. దాదాపు పౌనుకు పైగా బియ్యం లేక జొన్నలు, 2 ఔన్సులు చక్కెర మొదలైనటువంటి ఆహారపదార్థాలు అవసరం అని చెప్పారు. ఇంత పుష్టికర ఆహారం మనిషికి రోజువారి కావాలి. అలాగె కుటుంబానికి 72 గజాల బట్ట సంవత్సరానికి కనీసం కావాలి. అంతేకాకుండా విద్యకోసం, వైద్యంకోసం, మిగతా విషయాలకై మరికొంత (అంటే 20 పాళ్లు) అవసరం. యీ అన్నింటి మొత్తం ఆదాయంలో నుండి మినహాయించి (అంటె అది కనీస జీవనభృతి గనుక) మిగతా ఆదాయాన్నే పన్ను విధింపుకు ప్రాతిపదికగా తీసుకోవాల్సి వుంటుంది. ఈ కనీస అవసరాలు లేకపోతే మానవుడితో బ్రతకడానికి వీలుండదు. ఈ under or sub - subsistence level తప్పితె మనిషిలా బ్రతకడానికి అవకాశంలేదు. పస్తులు వుండవచ్చు, జబ్బులు రావచ్చు, గాని

మనుష్యులులాగా బ్రతకడానికి వీలుండదని చెప్పి 15 వ Labour Tri Partite Labour Confernce లో అభిప్రాయపడ్డారు. ఈ కనీస అవసరాలను నేటి ధరలను బట్టి లెక్కగట్టితె ఒక కుటుంబంలో 5 గురు వయోజనులు (ఒక భార్య భర్త, ఇద్దరు బిడ్డలు, ఒకరిద్దరు ముదుసలులు) వుంటె వారికి నెలకు 3 consumption units విలువగల లేక రు. 120 - 125 లు కావలసి వుంటుంది. పోనీ మన రైతుకుటుంబాలే తీసుకుంటె వారికి 2, 3 బిడ్డలువున్నా కనీసం 4 గురు లేక 5 గురు వ్యక్తులుగల ఆ కుటుంబానికి 125 రూపాయలు నెలకు కనీసం కావాలి అనుకుంటు సంవత్సరానికి రు. 1,800 నుంచి 2,000 లు వరకు అవుతుంది. వారిమీద పన్నులు వేస్తున్నారు. కార్మికవర్గాలయితె సమ్మెలుచేసి ప్రభుత్వాన్ని గడగడలాడించగల స్తోమత, శక్తి వుంది. గాని చిన్న రైతాంగం మన 2 వేల గ్రామాలలోవున్న రైతుకూలీ జనాన్ని సంఘటిత పరచడం అసాధ్యమని, వారిని ఒకకొలికి తీసుకొనిరావడం లేదని తెలుసుకున్న ప్రభుత్వము మేము పైన పేర్కొనబడిన జీవనభృతి కల్పించలేం కాబట్టి పన్నులు వేస్తాం అంటున్నారు. కనీసం నెలకు రు. 125 లు (సంవత్సరానికి 1,500 లు) వచ్చే కనీసవేతనం, ఒక మధ్యతరగతి లేదా పేదరైతు తాను, తన కుటుంబం అహోరాత్రాలు కష్టపడి పనిచేస్తే వచ్చే ఆదాయంపై, సోషలిష్టు సమాజ నిర్మాణం చేస్తామని పదే పదే వల్లిస్తున్న కాంగ్రెసువారు పన్నులు మినహాయింపు చేయవలెనా లేదా అని నేను సూటిగా కాంగ్రెసు ప్రభుత్వానికి ప్రశ్నిస్తున్నాను. అలాకాని పక్షంలో మేము దేనిని బలపరచలేము. కనీసం 1,500 రూపాయలు ఆదాయంవచ్చే భూమిపైన యీ పన్నులునుండి మినహాయించవలసి వుంటుంది. ఈ సూత్రాన్ని ప్రభుత్వం ఒప్పుకుంటె యీ land revenue విధానం పునరాలోచించ వచ్చును. స్వరాజ్యం రాకముందు 1930 నుంచి కరాచీ కాంగ్రెసు తీర్మానం అంతకుముందు కాంగ్రెసు చేసిన తీర్మానాలు (నాకు జ్ఞాపకమున్నంతవరకు,— అధ్యక్షా మీకందరకు తెలుసు) దాదాభాయి నౌరోజీ కాలంనుంచి కూడా యీ land tax విధానం అంతా తప్పులతడక విధానం అనీ, యిదే రైతుమీద చాలా అన్యాయానికి ఒడికట్టిందనీ అందుచేత యీ విధానాన్ని మార్చవలసి వుంటుందనీ, జాతీయ ఉద్యమంలో పాల్గొన్నవారందరు అంగీకరించిన విషయమే. గాని యీనాడు 15 ఏళ్ల నుండి స్వరాజ్యం వచ్చిన తరువాత సోషలిష్టు సమాజం మేము నిర్మిస్తాం అంటున్న కాంగ్రెసు ఆ సూత్రాన్ని కాలదన్ని సామ్రాజ్యవాదులు 1801 సంవత్సరం నుంచి; తెచ్చినటువంటి పనికిమాలిన పన్నుల విధానాన్ని అనగా 'యీ భూమి నాది కాబట్టి రైతుకు హక్కులేదు' అందుచేత 'పండినపంట నేను తీసుకుంటాను' అనేటటువంటి సామ్రాజ్యవాద సూత్రాన్ని యీనాడు ప్రభుత్వం వల్లిస్తూ రైతులకు యీ పన్నుల భారంనుండి మినహాయింపులు కలుగజేసి ఎక్కువ ఆదాయం వచ్చేవారిపైన పన్నులు వేయాలనే విధానాన్ని ప్రభుత్వం యింతవరకు ఆమోదించలేక పోవడం చాలా దురదృష్టకరము. అంతేకాదు శాసనసభలో, రైతుల గుండెలు పగిలేటట్లు వేసే యీ పన్నులు ప్రతిపాదన తేవడం చాలా అన్యాయం. ఇది బంగారు గ్రుడ్లుపెట్టే కోడిని పేరాశతో చంపడంలాగ వుంది. ఇది రైతును మరింత అణగద్రొక్కే విధానం అని చెప్పవలసి వుంటుంది.

ఇక మన ప్రభుత్వ ఉద్యోగులు చెప్పుతూనే వున్నారు. Official Estimates వేశారు. Official అంచనాల ప్రకారం ఎకరానికి ఎంత మిగులుతుందో? వారు వేసిన అంచనాలు నిష్ప్రయోజన కరమైనవి. సరియైన అంచనాలు కావని మాత్రం నేను చెప్పదలచు కున్నాను. నిజంగా వ్యవసాయ ఖర్చులు పోను ఓ రైతుకు ఎంత మిగులుతుందో చూస్తూ అనంతరామన్ కమిటీవారు యీ విధంగా చెప్పారు. వరి ధాన్యం అయితే ఎకరానికి రు. 250 లు, జొన్నలయితే 500 రూ. లు వుంటుందని చెప్పారు. వారు యింకా యిచ్చిన లెక్కల ఉదాహరణలు కొన్ని చెప్పుతాను. వారి యీ లెక్కలు అంచనాలను బట్టి ప్రభుత్వం పన్నులువేస్తే గుడ్డివాడి చేతికి వడిన యిచ్చి కొట్టమంటె అది ఎవరికి తగులుతుందో, ఎంత దెబ్బ తగులుతుందో చెప్పలేం. ఆవిధంగా వుంటుంది. ఆ రైతు పరిస్థితి. ఉదాహరణకు చూడండి. అనంతపురంలో ఎకరానికి 247 రూపాయలు (మాగాణిభూమి అయితె) పండిన పంటలో వ్యయ ఖర్చులు పోను వస్తుందని చెప్పారు. కడపలో ఎకరానికి 275 రూ.లు. వస్తుందని చెప్పారు. వస్తే రావచ్చుకూడ. కాని మరీ ఆశ్చర్యంగా వినవలసిన లెక్కలు ఏమి అంటె తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలు రెండింటిలో ఎకరానికి 155 రూ॥లు మాత్రం, నికర ఆదాయం వస్తూంది. అనంతపురం, కడప, ఖమ్మంమెట్ జిల్లాలలో 150 రూ., 180 రూ. దాకా నికర ఆదాయం వస్తుందని చెప్పారు. దానిని ఆధారం చేసుకొని అదేరీతిగా కర్నూలులో 192 రూ.లు, నెల్లూరులో 190 రూ.లు, శ్రీకాకుళంలో 183 రూ.లు, విశాఖపట్నంలో 203 రూ.లు తూర్పుగోదావరిలో 185 రూ.లు, పశ్చిమగోదావరిలో 181 రూ.లు కృష్ణా, గుంటూర్లలో 200 రూ., 223 రూ.లు వస్తాయని అంచనాలు వేశారు. కాని అనంతపురంలో 247, కడపలో 275, ఖమ్మంమెట్టులో 279. ఈరీతిగా పంటలు పండిస్తున్నారు. ఎక్కడ కరువు వస్తుందో ఎక్కడ భూమి సారహీనంగా వుంటుందో, అక్కడ మన ఆఫీసర్ల అంచనాల ప్రకారం వ్యవసాయ ఖర్చులు పోను, అన్నింటి కంటే ఎక్కువ ఆదాయం వచ్చే ఎకరా ఏది? అన్నింటికంటే తక్కువ ఆదాయిం వచ్చే ఎకరా ఏది అని పరిశీలించినప్పుడు ఉభయ గోదావరి జిల్లాలలో కన్పిస్తుంది. మెదక్‌లో రూ. 62/-లు, నల్లగొండలో రు. 52/-లు వస్తున్నవి. కొన్ని మినహాయింపులు చెప్పారు. నా point ఏమిటంటే ఈ ఆఫీసర్లు చేసే అంచనాలు నిరుపయోగము. వాటిని ఆధారము చేసుకొని ఇంత ఆదాయం మిగులుతుంది, కాబట్టి పన్నులు వేస్తామని చెప్పేదానికి ఈ లెక్కలు పనికి రావు. ఈ లెక్కలు అన్ని తీయడం సాధ్యం కాదు అంటే లెక్కలు తీయడం సాధ్యం కాకపోతే, తమమీద పడలేదు కాబట్టి పది కోట్ల రూపాయలు పన్నులు రైతులమీద వేస్తే వాళ్ల తంటాలు వాళ్లు పడుతారని అనడం సరి కాదు. సోషలిజాన్ని నిలబెట్టే ప్రభుత్వం serious గా జాగ్రత్తగా ఆలోచించాలి. ఈ పనికిమాలిన లెక్కలు తీయడంవల్ల లాభం లేదు. సరిగా లేకపోతే reject చేయాలి. అనంతరామన్ కమిటీలో ఎక్కడ కూడా ఈ లెక్కలు నిరాధారమని, నమ్ముకొనడానికి వీలులేదని చెప్పలేదు- కాకుంటే కాదని కూడా చెప్పలేదు. Officials ఇచ్చిన అంచనా ఇది.

Non-official ఇచ్చిన అంచనా ఈరీతిగా వుంది. జొన్న పంటలో ఖమ్మంమెట్టు జిల్లాలో ఎకరాకు రు. 138/-లు, వరంగల్ జిల్లాలో రు 9/-లు, నెల్లూరు జిల్లాలో ఎకరాకు రు. 132/-లు నికర ఆదాయం వస్తుందట- నాకు తెలిసినంత వరకు నెల్లూరు జిల్లాలో జొన్నపంట చాలా తక్కువ. ఇలాంటి అంచనాలు వేసుకొని, వాటిని ఆధారం చేసుకొని, రైతు ఆదాయం పెరిగిందని పన్నులు వేస్తే నిరుపయోగంగా వుంటుంది. అయితే ఇది వదిలేస్తే ఇంకేదైన ఆధారం వున్నదా. చేయగలమా లేదా, అధ్యక్షా, నేను నాకు ఉన్న అనుభవముతో చెప్పుతున్నాను. నేను గత 30 ఏండ్లుగా ప్రజాజీవితములో పాల్గొన్నాను. గ్రామసీమలలో తిరిగాను. వ్యవసాయంలో పాల్గొన్నాను. మూడు, నాలుగు ఏండ్లు వ్యవసాయంలో, నేను పనిచేయవలసిన అవసరం లేకున్నా, వ్యవసాయ కార్మికుడిగా పని చేశాను. మా తండ్రి భూస్వామి కుటుంబము నుండి వచ్చారు. కాబట్టి, నేను పని చేయవలసిన అవసరం లేకుండినది. కార్మికుల జీవిత స్థాయి ఏ విధంగా వుంటుందో, కష్టసుఖాలు ఏ విధంగా వుంటాయో చూసిన తరువాత పరిస్థితులు బోధపడినవి. ఆంధ్ర ప్రదేశ్‌లో ఎకర, ఎకరానికి గ్రామ గ్రామానికి తేడా వుంది. Broad view తీసుకున్నట్లయితే మూడు భాగాలుగా కేటాయించాలి. వ్యవసాయ ఖర్చు ఎంత అవుతుంది ? నికర ఆదాయం ఎంత వస్తుంది ? అవి లెక్కలు చేసుకోవాలి. అవి అందరు అంగీకరించకపోవచ్చును. కొద్ది మార్పులు ఉండవచ్చును. మూడు భాగాలుగా తీసుకున్నప్పుడు ఒకటి guaranteed నీటి సౌకర్యాము కలిగినవి. అది అయిదు మాసాలకు మించి పోవచ్చును. ఎనిమిది మాసాలకు మించి పోవచ్చును. guarantee గా పండే భూములను తీసుకున్నా, లేక నల్లరేగడి భూములను తీసుకున్నా, భూమి తేడాలు కొద్ది కొద్దిగా ఉన్నా నీరు అనేది ప్రాధానం. ఈ రీతిగా guarantee గా నీరు వున్నటువంటి ప్రాంతాలను ఒక భాగంగాను, అట్లాగే ఒక వరి పంట పండి లేదా ఒక వరి పంట ఒక దాళ్వా పంట పండే వాటిని మరొక భాగంగాను తీసుకొనవచ్చును- ఇలాంటి భాగాలు అన్ని తీసుకున్నప్పుడు అనంతరామన్ కమిటీ రిపోర్టులోకూడా వ్యవసాయ ఖర్చులు ఎట్లా caluculate చేయాలి అన్నచోట 'plough unit' తీసుకొండి, నాగలితో కాడి ఎద్దులతో ఎన్ని ఎకరాలు ఒక రైతు కుటుంబము సాగుచేస్తుందో అనే దానిని గీటురాయిగా పెట్టుకొని, (Economic unit) దాని ప్రకారంగా ఒక రైతు కుటుంబం ఎంత సంపాదిస్తుందో అంచనగా తీసుకున్నారు. ఇందులో ఒక ప్రాంతంలో guaranteed గా నీరు వుంది. పది ఎకరాల వరి పంట భార్య భర్తలు సంవత్సరానికి 400, 450 రోజులు (అనగా భర్త 300 రోజులు భార్య 150 రోజులు) పనిచేసి, అవసరమైనప్పుడు రోజుకు రూపాయిన్నర కూలి చొప్పున వేసుకొని, పండిస్తే, వ్యవసాయ ఖర్చులుపోను రు. 250/- లు ఆ కుటుంబమునకు గిట్టుతవి. కూలీలచేత చేయిస్తే 50, 70 రూపాయలు తరుగుపోయింది. రెండవ పైరు పంట పండితే ఇంకో పాతిక రూపాయలు అదనంగా వస్తవి- అంటే బాగా guarantee గా నీటి వసతి ఉన్నచోటకూడా రూ. 250/- రూ. 300/-ల కంటె భార్య భర్తలు సంవత్సరము పొడుగునా అవసరమున్నప్పుడు కూలీలను పెట్టగా

ఎక్కువ సంపాదించలేకుండా వున్నారు. ఇక రెండవ రకమైన భూమి నల్లరేగడను, మంచి ఎర్ర భూములు, నాగలికి 20, 25 ఎకరాలు తీసుకున్నా, ఒక కాడి ఎద్దులతో వాటిలో జొన్నలు, వేరుసెనగ, మిర్చి, ఇటువంటి మెట్ట పైరులు పండించడానికే వీలుంటుంది. అక్కడ భార్యభర్తలు ఉభయులు కష్టపడితే సంవత్సరానికి నికర ఆదాయం రూ. 150/- ల నుండి రూ. 200/-లకు మించదు. ఇక మూడవ ప్రాంతం- పనికి మాలిన భూములు అంటే సారహీనమైన భూములు. నూతులమీద, చెరువులమీద, పంట కాలువలమీద ఆధారపడి సాగుచేస్తే ఆముదాలు, జొన్నలు పండిస్తే ఒక ఎకరానికి రు. 50/- ల నుండి రు. 100/- లకు మించి సంపాదించుటకు అవకాశంలేదు. అనంతరామన్ కమిటీ చెప్పినటువంటి నాలుగు రకాల భూములు కాకుండా మూడు రకాలుగా చేయవచ్చు. మరి తక్కువ ఆదాయంవచ్చే ప్రదేశముల గురించి కాదు నేను చెప్పేది. Interior soil మీద నీటి ఆధారాలు లేనిదగ్గర ఎకరాకు రు. 50/- లు కూడా సాధ్యంకావు. బాగా guarantee గా నీరు ఉన్నచోట కూడా రూ. 300/-లకు మించి ఆదాయం సాధ్యం కావడంలేదు. అయితే చెఱుకు, పొగాకు, పండ్ల తోటలువేస్తే ఎక్కువ ఆదాయం వస్తుందనవచ్చు. కాని చెరకు అంతా కలిసి రెండు లక్షల ఎకరాలకు మించిలేదు. పొగాకు కూడా రెండు లక్షల ఎకరాలకు మించి లేదు. మూడు కోట్ల ఎకరాలు సాగు అవుతున్న ఆంధ్ర దేశములో రెండు లక్షల ఎకరాలు చెఱుకు, రెండు లక్షల ఎకరాలు పొగాకుకుగాను ఉన్న ప్రాంతాన్ని బట్టి, పన్నువేసేప్పుడు అసలు ఎంత ఆదాయం వస్తుందో చూడవచ్చు. దానిని అంగీకరిస్తే, ప్రభుత్వం ఎందుకని ఈ సూత్రాలు అంగీకరిస్తుంది ? రూ. 1 500/- ల సంవత్సర నికర ఆదాయంవచ్చే కుటుంబం ఇటువంటి పన్ను విధానం నుండి మినహాయింపు కావాలి. దానితరువాత అధనంగా వచ్చే వారి ఆదాయాన్నిబట్టి graded పన్ను వేయాలనే ఈ సూత్రాన్ని అంగీకరిస్తే, నిజంగా సోషలిజం నిర్మాణానికి పూనుకుంటున్న ఈ ప్రభుత్వం serious గా తీసుకొని ఎంత వేయడానికి సాధ్యం అవుతుందో ఆలోచించాలి. లేకపోతే 4 వ పంచవర్ష ప్రణాళికలో 10 కోట్ల రూపాయలు వేయవచ్చు. వేయలేకుండా వుండడానికి ప్రభుత్వం resources ఏమిటి ? ప్రభుత్వము అన్ని సూత్రాలు అంగీకరించి, సోషలిజం మీద నిలబడి పని చేసినప్పుడే ఇది సాధ్యం అవుతుంది. అందుచేత సంవత్సరానికి 15 వేలు రూపాయలు నిఖరాదయము వచ్చేవారికి ఏ మాత్రం పన్ను వేయకూడదు. అంతకు మించిన ఆదాయం వచ్చేవారికి graded గా వేసుకొని పోయినట్లయితే, ఎంత వరకు వేయగలరో అంత వరకు వేయవచ్చు. అసలు భూమి మీదే పన్ను కాకుండా, ఇంకా అనేక alternatives ఉన్నాయి. అటువంటి పర్యాయ పన్నులు ఏమీ ఆలోచించకుండా నోరులేని రైతుల మీద వేస్తే సరిపోతుందనే దృష్టితో చేయడం చాలా శోచనీయం. ఈ బిల్లు గెజెట్లో వచ్చిన తరువాత ఒక పర్యాయం మంత్రిగారిని నేను కలుసుకోవడం జరిగింది. అప్పుడు నేను వారితో చెప్పాను. ఇది చాలా పొరబాటు పద్ధతి, న్యాయం కాదు, దేశాన్ని, ప్రజలను ముందుకు తీసుకుపోవాలంటే, ఈ బిల్లును ఉపసంహరించు కోవలసియుంటుంది, ఉన్నవాళ్ల మీద వేయండి, graded గా

వేయవలసియుంటుంది. సూత్రమేమో బాగుంది ఆచరణలో ఎట్లా ఇది జరుగుతుందని చెప్పాను. Agricultural Income-tax వేస్తామంటె, ఆ లెక్కలు అన్ని వ్రాయవలసి యుంటుంది. వ్రాయడం కూడా కనీసం రాని రైతులకు తప్పుడు లెక్కలు వ్రాయడం అసలే చేతకాదు. అందుచేత, వ్యవసాయము ఒకటే కాదు. ఇంక ఇతర వాటిమీద కూడా వేయవచ్చు. కాని భూమి అనేది కన్పడుతున్నది, గదా, ఆ భూమి ఎవరి క్రింద ఉన్నదో తెలుస్తుంది. దానిని ఆధారం చేసుకొని, చేయమంటె ప్రభుత్వము విధానము వాదన ఒక విధంగా వుంది. ఈ రోజున ఒకరికి 25 ఎకరాలుగాని, 50 ఎకరాలుగాని ఉంటె graded tax వేస్తే, అతని భార్య పేరటో, అతని బిడ్డల పేరుతోనె చూపిస్తూన్నాడు అని అంటున్నారు. సీలింగు బిల్లు సందర్భంలో కూడా అట్లాగే చేశారు, ఇప్పుడు ఈ tax వచ్చినప్పుడు కూడా అట్లే చేస్తారు కాబట్టి ఈ graded tax అనేది సాధ్యం కాదంటున్నారు. కాని, ప్రభుత్వం నిజంగా దీనికి పూనుకొన్నట్లయితే, ఈ graded tax సాధ్యం అవుతుంది. సామాన్యమైన రైతాంగానికి మినహాయించవచ్చు. ఈ పన్ను ఎంత ఆదాయానికి పైన వచ్చేవారికి వేయాలి ఎంతవరకు మినహాయించాలి అనే ఈ సూత్రన్ని ప్రభుత్వం అంగీకరించి అమలు పరుస్తాము అన్నట్లయితే, సాధ్యం అవుతుంది. ఉదాహరణకు, 1953-54 land census తీసుకోండి. అక్కడ ఆంధ్ర తెలంగాణాలో చూడండి. దాంట్లో cent percent సరిగా ఉన్నదని చెప్పలేము. దాంట్లో తప్పులు ఉండవచ్చు. అధ్యక్షా, దీనికి ఒక broad grading గా ఇదివరకే ప్రభుత్వమే చేసింది. అందులో పొరబాట్లు ఉన్నాయంటారా correct చేయండి. ఈ రోజు graded tax ను పునాదిగా చేసుకొనేడానికి వీలుంటుంది. దాని కొరకు భూమిని standard acres గా మార్చినప్పుడు ఈ విధంగా ఉంటుంది. తెలంగాణా ప్రాంతమంతా కూడా converted dry acres, మాగాణి భూములున్న అన్నికూడా అప్పటి సూత్రాలను అనుసరించి కుష్కి క్రింద చూపించడం జరిగింది. ఆంధ్ర ప్రాంతములో మెట్ట, మాగాణి, రెండిటిని కలిపి standard acres గా చూపించారు. "హైదరాబాదులో కుష్కి క్రింద చూపించిన అయిదు ఎకరాలు ఆంధ్రలో standard acre కు సరిపోతుందనుకొంటాను." కాకపోతే, ఇంక కొంచెము మార్చవచ్చు. ఆ figures నేను work out చేస్తే ఈ మాదిరిగా వచ్చింది. మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో చూచినప్పుడు, ఒక standard acre లోపల భూమి ఉండేటటువంటి కుటుంబాలు $17\frac{1}{2}$ లక్షలు ఉన్నాయి. అటువంటి వారిక్రింద 8 లక్షలు, 20 వేలు standard acres ఉన్నాయి. ఒకటికి, $2\frac{1}{2}$ standard acres కు మధ్య నున్నవాళ్లు 11 లక్షల 70 వేల కుటుంబాలు ఉన్నాయి. వారిక్రింద 19 లక్షలు ఎకరాలు భూమి ఉన్నది, $2\frac{1}{2}$ కు 5 కు మధ్య standard acres ఉండేవారు, 7 లక్షలు, 10 వేలు కుటుంబాలు ఉన్నాయి. వారిక్రింద 24 లక్షలు, 30 వేలు ఎకరాలు భూమి ఉన్నది. 5 నుంచి 10 standard acres ఉన్నవారు 3 లక్షలు, 97 వేల మంది ఉన్నారు. వారి క్రింద ఉన్న భూమి 26 లక్షలు, 60 వేలు ఎకరాలు. 10 నుంచి 15 standard acres ఉన్నవారు లక్ష, పది వేల మంది వారి క్రింద ఉన్న భూమి 13 లక్షల, 50 వేల ఎకరాలు. 15 నుంచి 20 standard acres

ఉన్నవారు 50 వేల మంది వారి క్రింద 8 లక్షలు, 50 వేలు ఎకరాలు భూమి ఉన్నది. 20 standard acres కు మించి నటువంటి కుటుంబాలు 70 వేలు ఉన్నాయి. వారి క్రింద ఉన్న భూమి 27 లక్షలు, 40 వేలు ఎకరాలు. దీంట్లో 10 per cent అటో ఇటో ఉండవచ్చు అనుకోండి. పోనీ 20 per cent తప్పు ఉంటే ఉండవచ్చు. దానిని బట్టి కొంత రూపము కన్పడుతుంది. దాంట్లో మార్పులు చేయాలంటే, ఉద్యోగస్తులను ఉపయోగించి ఒక ఆరు మాసాలు సరియైన లెక్కలు చేయాలంటె చేయవచ్చు. ఉద్యోగస్తులు తప్పులు చేస్తారంటె, ప్రజా కమిటీలను వేయండి. ఒక standard acre కు, నీరు గ్యారంటి ఉంటె, 10, 15 బస్తాలు వాడుకుందనుకోండి, కష్టపడి పని చేసుకొంటె ఎకరాకు రెండు వందలు, మూడు వందలు రూపాయలు నికరాదాయము వేయగలరనుకోండి. ఒక standard acre లోపల ఉన్నవాళ్లను పన్ను నుంచి మినహాయించాలి. అటువంటి వారు 17½ లక్షలు కుటుంబాలు ఉంటారు. అసలు భూమి లేని వాళ్లు ఎంతోమంది ఉన్నారు. మొత్తము 20 లక్షలు కుటుంబాలను తీసివేయండి. 1 నుంచి 2½ standard acres కలిగి 250 నుంచి 750 రూపాయల వరకు నికరా అదాయం, సంవత్సరానికి, వచ్చేటటువంటి వాళ్లను మినహాయించండి. మన national need, income, నెలకు 125 రూపాయలు ఉండాలని అనుకొన్నాము. అంటె సంవత్సరానికి రు. 1,500/- లు ఉండాలన్న మాట. అందువల్ల 2½ నుంచి 5 ఎకరాల మధ్య ఉన్నవారి ఆదాయం కూడా మినహాయించండి. ఇక 5 నుంచి 10 ఎకరాలు ఉన్నవారి సంగతి చూచినట్లయితే, ఇప్పటికే వారికి పన్ను ఎక్కువగా ఉన్నది. కనుక వారికి ఉన్న పన్ను తగ్గించక పోయిన, కనీసం పెంచకుండా ఉంటె బాగుంటుంది. ఇక 10 నుంచి 15 ఎకరాలు ఉన్నవారికి 3 వేలు, 4 వేలు రూపాయలు ఆదాయం వస్తుంది. కాబట్టి వాళ్లమీద కాస్త పన్ను వేయదలచుకొంటె, దాన్ని గురించి మనం ఆలోచించ వచ్చు. లేదు, 20 ఎకరాలకు మించిన భూమి ఉన్నవారికి 5 వేల రూపాయలకు మించి ఆదాయం వస్తుంది. కాబట్టి వారిమీద పన్ను వేయగలము కాని ప్రభుత్వం ఏమిటంటే, 25 ఎకరాలు, 50 ఎకరాలు ఉన్నవారు తమ భార్య బిడ్డల పేరుమీద వ్రాసుకొన్నారు. ఎట్లా వేయగలము అంటున్నారు. కాని ప్రభుత్వము నిజంగా serious గా ఉన్నట్లయితే వేయవచ్చు. ఈ land revenue assessment వ్యక్తి మీద గాని భూమిమీద గాని చేయము. కుటుంబంమీద చేస్తున్నాము, కుటుంబం అంటె భార్య, బిడ్డలు, ఇంకా వాళ్లమీద ఆధారపడిన 70, 80 ఏళ్ల ముసలి వాళ్లుకూడా ఉండవచ్చు. ఎందుకంటె వాళ్లు చచ్చిపోతె కుటుంబంలో ఉన్నవాళ్లకే వస్తుంది. కుటుంబంలో ఏ ఒకరి పేర భూమి ఉన్నప్పటికీ కూడా, ఆంధ్ర దేశములో ఎక్కడ ఉన్నప్పటికి ఎంత ఉన్నప్పటికీ, ఆభూమి అంతాకూడా ఒకే holding క్రింద పరిగణించ వలసి యుంటుంది. కాబట్టి భార్య పేరటనో బిడ్డల పేరటనో వ్రాసుకొంటారంటె, దానివల్ల వారు పన్ను తప్పించుకోలేరు. వారందరిది కలిపి కుటుంబానికి ఒకే holding క్రింద వస్తుంది. ఇక భార్య బిడ్డలు కాకుండా, అంతకంటె దూరముగా పోయి ఇతరుల పేరట వ్రాయలేరు. ఆ విధంగా చేస్తే, వారి భూమి అంతా గల్లంతులు అయిపోతుంది. ఎవరికో అమ్ము

కొంటూరంటూరా, అమ్ముకొన్నా, ఎవరికో ఒకరికి భూమి ఉంటుందికదా, వారి మీద పన్ను పడుతుంది. కనుక ప్రభుత్వానికి నిజంగా ఉద్దేశమే ఉంటే, వారు sincereగా చేయ దలచుకొంటే graded tax వేయదలచుకుంటే వేయవచ్చు, భార్య పిల్లలపేరట పేరుగా వ్రాసుకొంటూరు అని చెప్పేది,సరిఅయినది కాదు. నాకు జ్ఞాపకం ఉన్నంత వరకు, ఉత్తరప్రదేశ్ లో, సీలింగు చట్టము లేకపోతే Tenancy చట్టము తెచ్చినప్పుడు అక్కడ family అనేది define చేశారు. భార్యా బిడ్డలు aggregate అని, కేరళలో కూడా అదేవిధంగా నిర్వచించడం జరిగింది. అందుచేత, Tax purpose కోసం "tax assess చేసేదానికి, any land held by any member of a family and family means husband, wife and childern.." అని చెప్పవచ్చు. ఆ విధంగా ఆదాయం ఉన్నవాళ్లమీద graded tax వేయవచ్చు, కాని 50 ఎకరాలు 20 ఎకరాలు ఉన్నవాళ్లమీదే అంతా వేసి ఈ 20 కోట్లు తీసుకోము అంటే ఆవాదన సబబు అయినది కాదు. అసలు ఏమీ లేనివాళ్లమీద పన్ను వేసే దానికంటే, ఆదాయం ఉన్నవాళ్లమీద అదనంగా వేయవలసిందని మాయొక్క వాదన. ప్రభుత్వాని తేలికగా భూమి కనపడుతోంది కాబట్టి ఆ భూమి మీద పన్ను వేస్తూ పోతున్నారు. వ్యవసాయ భూమి తప్ప ప్రభుత్వ దృష్టిలో యిక యితర ఆస్తులు లేవా ? వాటి విషయం ఎందుకు ఆలోచించ కూడదు ? ఒక్క రైతాంగం మీదనే దారుణంగా పన్ను పడుతోందనే దానికి ఉదాహరణ యిస్తాను. నెలకు వెయ్యి రూపాయల చొప్పున జీతాలు తీసుకునే ఉద్యోగులు చాలా మంది ఉన్నారు. అనగా సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున తీసుకొంటున్నారు. వారి incom-tax రు. 625 నుంచి 650 వరకు మాత్రమే ఉంటోంది. slab-system ప్రకారం రు. 650 లకు మించి tax పడుట లేదు. ఆ విధంగా ఆదాయం నెలకు 1 వెయ్యి రూపాయల చొప్పున సంవత్సరానికి రు. 1,2000 లు నికరాదాయం వ్యవసాయం చేసే ఒక రైతు కుటుంబానికి రావాలంటే గ్యారంటీగా నీరు ఉన్న ప్రాంతాలలో 8 మాసాలు సప్లయి 1వ పంటకు ఖచ్చితంగా ఉంటే, రెండవ పంట మాగాణీ చెరుకు కాకపోయినా పైరుపంట వేసుకోవాలంటే, అటువంటి భూమిమీద రు. 260 లకు మించి నికరాదాయం తీయలేదని చెప్పారు. అందువల్ల రు. 12,500 లు సంవత్సరానికి ఆదాయం రావాలంటే 50 ఎకరాలు మంచినీటి వసతి ఉన్న మాగాణీ భూమిగల రైతు కుటుంబానికి, అంత ఆదాయం వస్తుంది కాని అతను ఎంత పన్ను చెల్లించాలి ? ఈ ప్రభుత్వం చెప్పిన ప్రకారం గ్యారంటీ నీటి సప్లయి 8 మాసాలకు ఒకే minimum రు. 28 లు minimum రు. 20 పన్ను వేస్తామన్నారు. సగటున చూస్తే రు. 24 లు పన్ను వేస్తారనుకోండి. దానికి 12 రూపాయలు సెస్సు కలిపితే రు 36 /లు అవుతుంది. మొత్తం 50 ఎకరాలకు పన్ను 36 × 50 = 1,800 రూ అవుతుంది. 12,500 ఆదాయం వచ్చే ఆఫీసరుకు income tax రు. 650 లు అయితే, అంతే ఆదాయం వచ్చే 50 ఎకరాల రైతుకు రు 1,800 లు పన్ను

వేస్తున్నారు. అనగా మూడు రేట్లు, రైతుమీద పన్ను పడుతోంది. ఇది ఏమి socialism? ఇది ఏ taxation principle ప్రకారం సరైనటువంటిది? 50 ఎకరాలు ఉన్నవాని మీదనే ఈ పన్ను విధించటంకాదు, ఒక ఎకరం ఉన్నప్పటికీ అదే దామాషాను వేస్తున్నారు. సగటునచూసినా ఎకరానికి రు 36/-లు అవుతోంది. ఇది మొదటి పంట సంగతి; రెండవ పంటకు మళ్లీ రు 20/-లు శిస్తు; ఈ విధంగా మొత్తంమీద రు. 60/-లు పోతోంది. అందుచేత ఈ రీతిగా పన్నులు వేయుట చాల దారుణం. ఇది మంత్రిగారు serious గా ఆలోచించాలని కోరుతున్నాను, ఎకరానికి 15 బస్తాల చొ॥ సగటున పండితే 50 ఎకరాలలో 750 బస్తాలు పండితే. అందులో వ్యవసాయపు ఖర్చులు, పాలేర్లజీతాలు ధాన్యంలో యిచ్చినా, తిండికి ధాన్యం అట్టిపెట్టుకొన్నా కనీసం అయిదారు వందల బస్తాలు అమ్ముతాడు. ఆ ధాన్యాన్ని అతడు, చిన్న రైతువలె కాకుండ, పెద్ద జిల్లాలో అమ్ముకొంటాడు. ఆ మిల్లు యజమాని 3% చొ॥ purchase tax అని రైతుకు ధరలో తగ్గించి యిస్తాడు. మొత్తం అయిదారువందల బస్తాలకు రు. 400 లపైన purchase tax పడుతుంది. అందుచేత ఈ విధంగా 50 ఎకరాలు మంచి మాగాణీ భూమి కలిగిన రైతు రెండువేల రూపాయలపైన పన్ను యిచ్చుకోవాలి. అంతే ఆదాయం కలిగిన ఉద్యోగస్థుని మీద పన్ను రు. 650/-లు మాత్రమే. ఇటువంటి పన్నుల విధానం equitable, justifiable అవుతుందా? ఏ taxation principle ప్రకారం అవుతుంది? సోషలిస్టు సమాజాన్ని నిర్మిస్తామని, తారతమ్యాలు తగ్గిస్తామని, సమాజంలో కొంత మంది వద్ద ఎక్కువ డబ్బు మూలుగుతుంటే, కొంత మంది తిండికి లేక మాడుతున్నటు వంటి పరిస్థితులున్నందున ఆతారతమ్యాలు తగ్గిస్తామని ఒక ప్రక్క చెబుతూ, ఇంకొక వైపు ఏరీతిగా ఈ పన్నులను justify చేయగలరు? పోనీ అటువంటి 50 ఎకరాల ఆసామీలను వదిలివేసి 5 ఎకరాల standard acres ఉండేవారిని తీసుకొన్నా, ఆ అయిదు ఎకరాలలో 1,500 లు కంటె ఆదాయంరాదు. ప్రభుత్వం చెప్పే ప్రకారం ఎకరానికి కనీసం రు. 20/-లు వేసినా యింకొక రు. 10/-లు సెస్ కలిపి రు. 30/-లు అయితే అయిదు ఎకరాలకు రు. 150/-లు పన్ను అవుతుంది. అది రు. 1,500/-లు ఆదాయం మీద వేస్తుంటే ఈ పన్ను విధానం ఏరీతిగా సబబైనది? అయితే రైతుకు బాధకలగదు అని ఈ సందర్భంలో ప్రభుత్వం ఒక వాదన తేవచ్చు. పంటల లెక్క, వ్యవసాయ ఖర్చుల లెక్క ఎందుకు, భూమి ధర పెరిగిందిగదా అనవచ్చు. పంచవర్ష ప్రణాళికలు అభివృద్ధి చెందటంకోసం కొన్ని కరెన్సీ నోట్సును అదనంగా వేయటం deficit finance వల్ల జరిగింది. అది కొంతమంది ఆదాయం కోసమే ఉపయోగపడుతోంది. ఈ నోట్ల ముమ్మరం వలన ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. పోయిన కొద్దీ వస్తువులకు, భూములకు, ఇళ్లకు, అన్నింటికి ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. భూమి ధర ఎకరం 5 వేలు, 6 వేలు, 10 వేలు, వరకు పెరుగుతోంది. ఆ డబ్బు రైతుకు ఎందుకు? ప్రభుత్వానికి ఎందుకు దక్కకూడదు అంటే ప్రభుత్వ విధానం ఏమిటి? "ఓ రైతా! నీకు వచ్చే ఆదాయంలో నీతిండి ఖర్చులు పెట్టుకొని, మాకు పన్నులు కట్టలేవు; కాని భూమి ధర పెరిగింది కాబట్టి అమ్ముకొని దివాళతీసి వ్యవసాయ కూలివిఖయిపోక

మాత్రం పన్ను కట్టమని ప్రభుత్వం అంటుందా? ధర పెరిగింది కాబట్టి పన్ను యివ్వాలనే సూత్రంఉంటే అందుకు వ్యవసాయ భూములే ఎందుకు కనబడుతున్నాయి? ప్రతి ఔనులోను రెండు రూపాయలకు కొన్నది, నెలరోజులలో పది రూపాయలకు పెరుగుతోంది. అనేకమంది ఉద్యోగస్థులు, డబ్బు ఉన్నవారు, గ్రామాలలోని భూములను వ్యవసాయంలో వచ్చే బాధలు పడలేక అమ్మివేసి పట్టణాలకు వచ్చి స్థలాలుకొని, విపరీతముగా ధరలు పెరుగుతున్నా కొని, అయిదు, పది, ఇరవై ఇళ్లు కట్టుకొంటూ ఇంటికి 200, 300, 500 లు అద్దె పుచ్చుకొంటున్న వారిమీద ఏమీ పన్ను వేయరు. ఎడ్యుకేషన్ సెస్, అన్నిరకాల సెస్సులు రైతుమీదనే సేల్సుటేక్సు అంటూ 3%, 4% దాకా ధాన్యపు గింజల మీద, జొన్నల మీద వేస్తున్నారు. మాట్లాడితే పన్ను రైతుమీదనే వేయటం కనబడుతోంది తప్ప పట్టణాలలో ఉండే పెద్ద పెద్ద ఉద్యోగస్థులమీద, పారిశ్రామిక వేత్తలమీద పెద్ద పెద్ద ఆసాములు కట్టుకునే భవనాలమీద ఎందుకు వేయరు? ఫ్యాక్టరీలు కడుతున్నారు, ఎంతో ఆదాయం వస్తోంది. వారందరి మీద సెస్ ఎందుకు వేయరు? అది చేయకుండ రైతు ఒక్కని మీదనే వేసే ఈ పన్ను విధానం ఏమిటి? గ్రామాలలోని భూముల ధరలు పెరుగుటమే కాకుండ ఇక్కడ కూడ ఇళ్ల స్థలాల ధరలు పెరుగుతున్నాయి. పట్టణాలలో కూడ రెండువేలు, మూడువేలు ఆదాయంగల వారిని మినహాయించి అంతకు మించి ఆదాయం వచ్చే వారిమీద పన్ను వేయవచ్చును కాదా? ఒక్క ఇల్లుకాదు, పదిఇళ్లు కట్టినవారు, ఒక్క పట్టణంలో కాదు, పది పట్టణాలలో కట్టినవారున్నారు. మొత్తం ఇళ్లు అన్నీ తీసుకొని rental value కట్టి నికరంగా 10 వేలువస్తే 3 వేలు మినహాయించి మిగిలిన దానిమీద graded గా property tax ఎందుకు వేయకూడదు? ఇవన్నీ ప్రభుత్వం serious గా consider చేయకుండ ఈ బిల్లు తయారుచేసింది తప్పితే యింకేమీ కాదు. చాలమంది రైతులు నావద్దకు వచ్చి చెప్పారు: పట్టణాలలో ఉన్న ఉద్యోగస్థులు, మంత్రులు అడిగితే చెప్పి ఉంటారు: "ఒకేసారి భూమిమీద పన్ను వేస్తే ఏగొడవా లేకుండ పోతుంది" అని సలహా యిచ్చి యుంటారు. వారికి పట్టణాలలో వచ్చే ఆదాయం మీదగాని, ఇళ్లమీదగాని, పన్నులు పడకుండా ఒకేసారి రైతుమీద వేసేస్తే సరిపోతుంది. పంచవర్ష ప్రణాళికలో మనకు కావలసినది 50 కోట్లు, దానిలో 10 కోట్లు వస్తుంది. నాలుగేళ్లలో $4 \times 10 = 40$ కోట్ల రూపాయలు వస్తుంది; ఇక దీనిమీద పన్ను వేయవలసిన అవసరం లేదని సలహా చెప్పి ఉంటారు. ఈ మంత్రులు గుడ్డితనంగా వారి సలహాను అంగీకరించి అట్లాగే వేస్తున్నారని అనుకోవలసి వస్తుంది తప్ప ఇంకొకటి లేదు. అర్బన్ ప్రాపర్టీస్‌పై టాక్సెస్, నాన్ ఎగ్రికల్చరల్ టాక్సెస్ గ్రేడెడ్ వారీగా వేస్తామని ప్రభుత్వం ఇదివరకు చెప్పింది. కాని అందుకు ప్రయత్నం ఎంతవరకు జరిగింది? ఆబిల్లు ఏమయింది? ఉన్నవాళ్లమీద పన్ను వేయటానికి ఈ ప్రభుత్వానికి సాధ్యంకాలేదు. లేనివాళ్లమీద పన్నువేసే పద్ధతిమాత్రం జరుగుతున్నది. ఇదెంత పనికిమాలిన బిల్లుయో! దీనివల్ల రైతాంగంపై ఎంత భారం పడుతుందో ఆలోచించమని కోరుతున్నాను. ఈ బిల్లుపై ఇక్కడ రెండు రోజులు చర్చచేసి, సెలక్టు కమిటీకి పంపించి—బడ్జెట్ సెషన్ జరుగుతున్నప్పటికీ—మధ్యాహ్నం

నెల కమిటీ సమావేశమై పరిశీలించి, జులై 30 వ తేదీలోపల రిపోర్టు సమర్పించి తిరిగి జులై 30 వ తేదీన యీ బిల్లు ఇక్కడ తీసుకురాబడి చర్చించి పాస్‌చేయాలనే ఆలోచన ఉన్నది. ఇంత తొందరగా యీబిల్లు ఇక్కడ చర్చచేసి పాస్ చేయించటానికి ప్రయత్నించే యీ ప్రభుత్వం యీ రైతుల స్థితి బాగుపడిందా లేదా అన్నది చూడాలని కోరుతున్నాను. ప్రభుత్వ పక్షానికి కావలసిన మెజారిటీ ఉన్నది కాబట్టి, యీ బిల్లును పాస్‌చేయవచ్చును. కాని అది **అమలుప**రచటం మాత్రం అంత తేలికైనది కాదు. మేము సత్యాగ్రహము చేస్తాము; వ్యతిరేకిస్తాము; అన్నదికాదు. రైతులు శిస్తు కట్టలేని పరిస్థితి వచ్చినపుడు ఇళ్లు జప్తు చేయవచ్చును; భూములు జప్తుచేయవచ్చు పశువులు జప్తుచేయవచ్చును. కాని ఈనాడు వాళ్లు ఇంత శిస్తుకట్టటం సాధ్యంకాని పరిస్థితి ఉన్నదని మనవిచేస్తున్నాను. 1926 కన్నా యీనాడు రైతులయొక్క కాస్ట్ ఆఫ్ లివింగ్ ఎన్నోరెట్లు పెరిగింది. నాదగ్గర 1925-26 ధరలు ఉన్నవి. అహమ్మదాబాద్‌లో 1925-26 లో ఉన్న ధరలు, విశాఖపట్నంలో ఉన్న 35-36 ధరలు, హైదరాబాద్‌లో 43-44 లో ఉన్న ధరలు యీనాడు ఉన్నటువంటి ధరలు చూసుకొంటే, యీనాడు ఎన్నోరెట్లు ధరలు పెరిగినట్లు తెలుస్తుంది. 35-36 లో విశాఖపట్నంలో బియ్యం శేరు రు. 0-2-0 ఉన్నది. హైదరాబాదులో 43-44 లో బియ్యం శేరు రు. 0-5-0 ఉన్నది. 1939 లో ఉన్న ధరలుకంటె యీనాడు ఆరురెట్లు ధర పెరిగింది. చింతపండు శేరు 0-2-0 ఉన్నది ఇప్పుడు 16 రెట్లు పెరిగింది. వేరుసెనగ నూనె శేరు 0-5-0 ఉంటే ఇప్పుడు 12 రెట్లు పెరిగింది. నువ్వులనూనె శేరు 0-9-0 ఉంటే ఇప్పుడు పదిరెట్లు పెరిగింది. పంటచెఱకు మణుగు 0-2-0 ఉంటే ఇప్పుడు ఆరురెట్లు పెరిగింది. గుడ్డలు—ధోవతి ఒకటి 35-36 లో 11 అణాలకు వస్తే, ఇది ఇప్పుడు ఆరురెట్లు పెరిగింది. 1939 వ సంవత్సరంలో ఉన్న ధరలతో పోల్చి చూసినపుడు—రైతుకు అవసరమైన ప్రతి వస్తువు ధరలు యీనాడు 5 రెట్లు 6 రెట్లు పెరిగింద. హైదరాబాద్ ప్రభుత్వ సహకారంతో కేశవయ్యంగార్ అనే ఎకనమిస్ట్ హైదరాబాద్ స్టేటులోని కొన్ని ప్రాంతాలకు సంబంధించి సర్వేచేసి "రూరల్ ఎంక్వయిరీ" అన్న పుస్తకం ప్రకటించారు. ఆయన తెలంగాణా ప్రాంతంలో 2,000 కుటుంబాలకు పైగా— 40, 50 గ్రామాలకుపైగా ఇంటెన్‌సివ్ సర్వేచేసి ఒక పుస్తకం ప్రకటించారు. ఆ ఎంక్వయిరీ 1948—49 వ సంవత్సరానికి సంబంధించింది. సంవత్సరానికి 3,600 రు. నుండి 7,200 రు.లవరకు నికరాదాయంవచ్చే కుటుంబాన్ని ఎ—క్లాసు కుటుంబంగా నిర్వహించారు. అంటే నెలకు 300 నుండి 500 రు.లవరకు ఆదాయం వచ్చే కుటుంబాన్ని కాస్త సుఖంగా జీవించే కుటుంబంగా పేర్కొన్నారు. సంవత్సరానికి 1,800 నుండి 3,600 రు.ల వరకు (నెలకు 150 రు. ఆదాయంవచ్చే కుటుంబాన్ని మధ్యతరగతి కుటుంబంగాను, నెలకు 75 రు. ఆదాయం (సంవత్సరానికి 800 నుండి 1,500 వరకు ఆదాయం) వచ్చే కుటుంబం కాస్త నికృష్టంగా జీవించే కుటుంబంగాను, సంవత్సరానికి 250 నుండి 750 వరకు ఆదాయం—నెలకు .25 రు. ఆదాయంవచ్చే కుటుంబం మరీ నికృష్టంగా జీవించే కుటుంబంగాను పేర్కొన్నారు. తెలంగాణాలోని గ్రామాలకు సంబంధించి వారు లెక్కలు పేర్కొన్నారు. సగటున కుటుంబానికి దేనికెంత

ఖర్చవుతుంది అన్న లెఖలు చూసుకొంటే—భోజనానికి సంవత్సరానికి 500 రు.ల నుండి 800 రు.ల వరకు, దీపాలకు 28 రు.లనుండి 40 రు.లవరకు, గుడ్డలకు 100 రు.ల నుండి 200 రు.ల, వరకు విద్యకు 10 రు.లు, మందులకు 10 రు.లు మాత్రమే ఖర్చు పెట్టగలుగుతున్నట్లు చెప్పారు. 1949—50 కన్నా కూడ ఇప్పుడు తెలంగాణా రైతాంగం పరిస్థితి సదరన్ జోన్ కు సంబంధించి నేషనల్ శాంపుల్ సర్వేవారు తయారుచేసిన లెఖలు, కేశవయ్యంగారు ఇచ్చిన లెఖలను కన్ ఫరమ్ చేసింది. బి. వి. నారాయణస్వామి రైతులయొక్క అప్పులను గురించి సర్వేచేసి ఒక రిపోర్టు ఇవ్వటం జరిగింది. రిజర్వుబ్యాంక్ రూరల్ క్రెడిట్ సర్వే 51—52 లో వేశారు. దాని రిపోర్టు 55—56 లో ప్రకటించారు. తర్వాత, 56—57 లో, 57—58 లో కూడ సర్వేచేసి రిపోర్టులు ప్రకటించారు. ఇవన్నీ చూసినపుడు, రైతుల ఆర్థిక స్థితి ఏమాత్రం మెరుగు కాలేదనేది అర్థం అవుతుంది. తక్కువ భూమి కలిగినటువంటి చిన్న రైతులయొక్క పరిస్థితి యీ ధరలు పెరిగినందువల్ల ఏమీ మెరుగుకాలేదు. వారి అప్పులు పెరుగుతున్నాయేగాని తగ్గటంలేదు. పెద్ద భూస్వాములు, ఎక్కువ ఆదాయంవచ్చే రైతుల అప్పులు తగ్గుతున్నాయిగాని, చిన్న రైతుల అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. రైతుబాగుపడ్డాడు కాబట్టి అతనిపై అదనంగా పన్ను వేస్తామని ప్రభుత్వంచేసే వాదన ఏమాత్రం సవ్యమైన వాదన కాదని మరొక పర్యాయము మనవిచేస్తున్నాను. "ఇతర రాష్ట్రాలలో మనకన్నా చాలా పన్నులు ఎక్కువ వేస్తున్నారు; బీహార్ రాష్ట్రం మనకన్నా భూమిశిస్తు హెచ్చు పెంచింది. మనం అంతకన్నా హెచ్చు పెంచలేదు;" అని మంత్రిగారు అన్నారు. మనం 1957—58 లోనే ఎన్నో అదనంగా పన్నులు విధించాము. ధాన్యంపైన కూడ సేల్సుటాక్స్ విధించాము. వెట్ ఎసెస్ మెంట్ పెంచాము. కమర్షియల్ క్రాప్స్ పైన పన్ను వేశాము. సెస్సులు పెంచాము. ఇతరరాష్ట్రాలకన్నా మనం పన్నులు తక్కువ వేశామనటం సరైన విషయంకాదు. అనంతరామన్ కమిటీ రిపోర్టు రిఫర్ చేయమంటున్నాను. 1957-58 లో అనంతరామన్ కమిటి వివిధ రాష్ట్రాలలో పన్ను ఏరీతిగా ఉన్నదో వారి report లో 49వ పేజీలో ఒక పట్టికను యిచ్చారు. ఆ రేటుకు మన రేటు అప్పుడుగాని, యిప్పుడుగాని తక్కువ ఉన్నదా అంటే ఏమి తక్కువగా లేదు. వాటిని యిప్పుడే చదువుతాను. Surcharges, cess, land assessment, wet మొదలైనవన్నీ ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో ఎంత పన్ను పడుతున్నది అంటే wet rates ఆంధ్ర ప్రాంతంలో 2 రూపాయల నుంచి 12½ రూపాయల దాకా ఉన్నది. వివిధ జిల్లాలలో అనంతపురంలో రు. 1-2-0 — బహుశః పట్టుకాలవల క్రింద ఉన్నటువంటిది. — శ్రీకాకుళంలో రు. 1-4-0 ఉన్నది వదలివేసి Finance Commission కు మన ప్రభుత్వం సమర్పించిన memorandum లోని లెక్కల ప్రకారం wet rates 2 రూపాయల నుంచి 14 రూపాయల దాకా ఉన్నాయి. తెలంగాణాలో రు. 2-9-0 దగ్గర నుంచి రు. 18-13-9పై దాకా ఉన్నది. అదే రీతిగా మెట్టకు కూడ rates ఉన్నాయి. ఇవి 1956-57, 1960-61 మధ్య ఉన్న rates కూడ యిచ్చారు. వాటి మీద సెస్సులు కలపలేదు. ఇంకా ఎన్నో కలపలేదు. మాగాణికి 2 రూపాయల నుంచి 14

రూపాయల దాకా అక్కడ, 3 రూపాయల నుంచి 19 రూపాయల దాకా తెలంగాణా ప్రాంతంలో ఉన్న rates ను దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఈ rates యితర రాష్ట్రాలలో ఉన్న rates కన్న తక్కువా? రెండు ప్రాంతాలలో సమానంగా ఉన్నది. అయినా కూడ ఇతర రాష్ట్రాలలో ఎక్కువగా ఉన్నది కాబట్టి మేము అదనంగా వేస్తాము అని చెప్పేదానికి ఏమాత్రం కూడా ఆధారం లేదు. ప్రభుత్వం చెప్పినరేట్ల ప్రకారం బాగా గ్యారంటీ నీటి సప్లయి ఉన్నదానికి సగటున 24 రూపాయలు సెస్సులతో 36 రూపాయలు అవుతుంది. ఒక రకమైన నీటి వనరులు ఉంటే 3 నెలల నుంచి 8 నెలల లోపల పండే పంటలు వేసుకున్నా, దానికి 10 రూపాయల నుంచి 15 రూపాయల దాకా వేయబోతున్నారు. ఈ 15 రూపాయలలో మెట్టశిస్తు, నీటిశిస్తు కలిపి ఉన్నదని బిల్లు యొక్క అర్థం అనుకుంటాను. అదివేరు యిదివేరు అంటే అది వేరే సంగతి. బీహార్ లో ఖరీఫ్ పంటకు ఎకరానికి 8 రూపాయల నుంచి 10 రూపాయల వరకు— వరిధాన్యం వేసుకొనే తరుణంలో వేసుకొనేది, ఎండకాలంలో ఏదైన పంట వేసుకుంటే hot weather లో చేయవలసి వస్తుంది. కాబట్టి 4 రూపాయల నుంచి 15 రూపాయల దాకా గోధుమలు మొదలైనవి వాటికి నీరు supply చేస్తే rabi crops కు 4 రూపాయల నుంచి 8 రూపాయలు ఉన్నది. బొంబాయిలో కూడ rabi crops కు 8 రూపాయలు, ఖరీఫ్ కు 6 రూపాయలు, బాగా hot season లో వేసే వాటికి 15 రూపాయలు, మద్రాసులో కొత్త ప్రాజెక్టుల క్రింద కాకుండా యిదివరకు రు. 6, 4, 3, 2, 12 అణాలు ఉన్నది. మన rates కన్న మద్రాసు rates తక్కువగానే ఉన్నాయి.

ఈ మధ్యన పెంచి ఉంటే ఉండవచ్చు. పంజాబ్ లో గోధుమలు రు. 6-40 న.పై. పత్తి రు. 6-70 న.పై. వడ్లువేస్తే రు. 9-75 న.పై. చెరకు వేస్తే రు. $13\frac{1}{2}$ నుంచి రు. $16\frac{1}{2}$ దాకా వేస్తున్నారు. ఉత్తర ప్రదేశ్ లో గోధుమ వేస్తే రు. 10 నుంచి రు. 12 లు రాబి క్రాఫ్ ఎండాకాలం కాబట్టి ఖరీఫ్ రు. 4 నుంచి 14 రూపాయలు -ముఖ్యంగా ధాన్యానికి- ప్రత్తి వేస్తే 2 రూపాయలు, ప్రత్తి మొదలైనవి వేస్తే రు. 2 నుంచి రు. $4\frac{1}{2}$ దాకా, చెరుకుకు రు. 8 నుంచి రు. 32 లు భూమినిబట్టి West Bengal లో రు. $6\frac{1}{2}$ కు మించి లేదు. ఒరిస్సాలో రు. 2 నుంచి రు. $4\frac{1}{2}$లు. మైసూరులో రు. 10 లు. చక్కెర వేస్తే ఎకరానికి రు. 25లు వేస్తున్నారు. ఒరిస్సాలో Sugar cane కు రు. $5\frac{1}{2}$ నుంచి రు. $7\frac{1}{2}$ కు మార్చారు. హైదరాబాదు విషయం యిందాక చదివాను. తిరువాన్కూరు కొచ్చిన్ లలో lift irrigation కు రు. 25 లు flow irrigation కు రు. 2 లు, మెట్టభూమిని మాగాణిగా convert చేస్తే రు. 7లు వేస్తున్నారు. ఇవి తప్ప ఎక్కువ లేవు. ఇవన్నీ అనంతరామన్ కమిటీ 1957-58లో యిచ్చినది. 1957-58 లోని ఈ rates మనకు ఉన్న rates కన్న తక్కువేగాని ఎక్కువ కాదు. ఈ మధ్య ఎంత పెంచారో 1962 లెక్కలు ఉన్నట్లయితే యిస్తే మేము సంతోషిస్తాము. బొంబాయిలో Sugar cane వేస్తే ఎకరానికి రు. 120 లు వేస్తున్నారు. బొంబాయి ఆర్థిక పరిస్థితి నాకు తెలియదు, బొంబాయిలో ఎకరానికి రు. 120 దాకా వేస్తున్నారు. కాబట్టి

ఇక్కడ కూడ వేస్తాము అంటే సరైన విషయం కాదు. నాకు జ్ఞాపకం ఉన్నంత మహారాష్ట్రలో ఎక్కువ భూమి పెద్ద పెద్ద భూస్వాముల క్రింద ఉన్నది. చక్కెరకు సంబంధించి చిన్న చిన్న రైతుల దగ్గరనుంచి మిల్లు యజమానులు పెద్ద పెద్ద భూస్వాములు కౌలుకు తీసుకొని పెద్ద plantations లాగా నడుపుతున్నారు. పెద్ద పెద్ద plantations ఉండి ఆదాయం పెరిగేవాళ్ళ మీద పన్ను వేస్తే నాకేమి అభ్యంతరం లేదు. ఆ రేట్లు చూసి చాలఎక్కువగా వేశారు అని చెపితే ఏమి అర్థం లేదు. Finances లో " Report on currency " అని 1960-61 సంవత్సరానికి సంబంధించిన పుస్తకం నాదగ్గర ఉన్నది. దాని తరువాత యింకారాలేదు 2, 3 నెలలో వస్తుంది. వివిధరాష్ట్రాలలో 1961-62 వ సంవత్సరం budget లో Land Revenue, Stamp dutes, Registration, Urban immovable properties, వీటన్నిటికీ కలిపి విధించిన taxes ఒక్కొక్క రాష్ట్రం ఎంత expect చేస్తున్నదో చెప్పారు. ఒక్క పంజాబ్, రాజస్థాన్ మినహాయిస్తే మిగిలిన అన్నింటికన్నా మన ఆంధ్రదేశం చాల ఎక్కువపన్ను వేస్తున్నది. మన ఆంధ్రదేశంలో 3,60,00,000 జనాభా ఉంటే రు. 14,20,00,000 లు ఈపన్నుల నుంచి వసూలు చేస్తున్నాం. అస్సాం 1 20,00,000 జనాభాకు రు. 3,60,00,000 లు వసూలు చేస్తున్నది. మన జనాభా ప్రకారం రు. 10 కోట్లు కాదు, యింకా రు. 4 కోట్లు అదనంగా వసూలు చేస్తున్నాము. బీహార్ లో 4.7 కోట్లు జనాభా ఉన్నప్పటికీ రు. 13,36,00,000 లు వసూలు చేస్తున్నారు. గుజరాత్ లో 2 కోట్లు జనాభా ఉన్నారు. 7 కోట్లు వసూలు చేస్తున్నారు. కేరళ మనలో సగం ఉన్నప్పటికీ 4 కోట్లే వసూలు చేస్తున్నారు. మధ్యప్రదేశ్ లో దాదాపు మన జనాభా అంతమంది ఉన్నారు. 12 కోట్లు (రు. 11.75 లక్షలు,) వసూలు చేస్తున్నారు. మద్రాసులో మనతో సరిసమానంగా జనాభా ఉన్నా — 20 లక్షలు తక్కువ — రు. 10,49,00,000 లు వసూలు చేస్తున్నారు. మనరాష్ట్రంలో 13 కోట్లు చేస్తున్నారు. 4 కోట్ల జనాభా ఉన్న చోట దాదాపు రు. 13 కోట్లు చేస్తున్నారు. ఒక్క పంజాబ్ లో మాత్రం 2 కోట్ల జనాభా ఉన్నచోట రు. 10 24,00,000 లు వసూలు చేస్తున్నారు. రాజస్థాన్ లో కూడ 2 కోట్లు ఉంటే రు. 10,44,00,000 వసూలు చేస్తున్నారు. ఈ రెండు రాష్ట్రాలలో తప్పితే తక్కినచోట్ల మనకన్న తక్కువే ఉన్నది. జనాభా కన్న తక్కువే వాళ్ళు వసూలు చేస్తున్నారు. ఎక్కువ పన్ను వేయడంలేదు. చాల తక్కువ వేస్తున్నాం అన్నమాట అర్థంలేదు. రైతాంగం మీద మనం ఎన్ని పన్నులు వేశామో గుర్తుకు తెచ్చుకోవాలి. 1950-51 లో land revenue and cess మద్రాసులో ఉన్న ఆంధ్ర ప్రాంతంలో మొత్తం ఆదాయంలో 100 కి 40 వంతులు వస్తుంది అనుకున్నాము. తెలంగాణాలో 100 కి 60 వస్తుంది అనే besis మీద అంటే-partition లో ఏ రకంగా basis తీసుకున్నారో ఆ basis ప్రకారం 1950-51 Budget analyse చేస్తే 5 కోట్లు land revenue ఇరిగేషన్ సెస్సుకలిపి మద్రాసులోని ఆంధ్ర area నుంచి వసూలు చేసినట్లుగా చెపుతున్నాము. తెలంగాణాలో 3 కోట్లు. మొత్తం 8 కోట్లు. ఆరోజు మొత్తం Budget లో ఆంధ్రప్రదేశ్ (మద్రాసులో భాగం తీసుకున్నట్లయితే) రు. 38 కోట్ల Total tax లో 8 కోట్లు land revenue క్రింద వసూలు చేశాము. 1955-56 లో లాండ్ రెవిన్యూ,

సెస్సు-రు. 9 కోట్ల, 26 లక్షలు. 1960-61 లో రు. 11 కోట్ల 32 లక్షలు. 62-63 లో బడ్జెటు ప్రకారం-టాక్స్ నేను యింకా ఇంక్లూడ్ చేయలేదు-యిది రు. 13 కోట్ల 50 లక్షల డిమాండు. అయితే, లెక్క చూపించేప్పుడు మాత్రం రు. 10.11 కోట్లు చూపిస్తారనుకోండి. ఇందులోనుండి రెవిన్యూ డ్యూటుది ఇర్రిగేషన్ ప్రాజెక్ట్స్-రు. 2 కోట్ల 75 లక్షలు మినహాయిస్తారు; కోటి యాభై లక్షలు లోకల్ ఫండ్ సెస్సు క్రింద మినహాయిస్తారు. నికరం ఎంత అయినప్పటికి రైతు మీద రు. 13 కోట్ల 50 లక్షలు వసూలు చేస్తారు. 1957 నుండి 1961 దాకా కోటి యాభై లక్షల దాకా లోకల్ ఫండు సెస్సు, ఎడ్యుకేషనల్ సెస్సుల క్రింద యిచ్చారు. ఇప్పుడు కోటి రూపాయిలు మాత్రమే యిస్తామని లెక్కలు చూపుతున్నారు. అయితే ప్రభుత్వం నిజంగా వసూలు చేస్తున్న పన్ను అంతా చూపిస్తున్నదా, లేదా అనే విషయం బడ్జెటు చర్చలో చూద్దాం. మార్చి నెలలో ఓట్ ఆన్ అక్కౌంట్ పుస్తకాలు యిచ్చారు. డిటెయిల్డ్ బడ్జెటు స్టేట్ మెంట్స్‌కు సంబంధించినవి అవి. తిరిగి అవే పుస్తకాలు జూన్‌లో యిచ్చారు; ఒక్క కవరు మార్పుతప్ప అందులో యింకేమీ మార్పలేదు. తిరిగి పుస్తకాలు యిచ్చినపుడు ప్రభుత్వ విధానాలు యీ మూడు నెలల్లో ఏమైనా మారినవేమో, వాటినికూడా ఇందులో పొందుపరచినారేమో, చూడవచ్చుననుకుంటే అందులో అక్షరముగాని, ఒక్క సంఖ్యగాని మార్పలేదు. అయితే అదే పుస్తకాన్ని ప్రింట్ చేసి యిచ్చారన్నమాట. తిరిగి అవే పుస్తకాలను యిచ్చేది దేనికి? ఇంతకు ముందు యివ్వబడినవే చూసుకోండి, యిప్పుడు యిచ్చేది లేదని బడ్జెటు ఉపన్యాసంలోనే మంత్రిగారు చెబితే సరిపోయేదిగదా. మాకు తిరిగి ఆతృతతో చూడవలసిన శ్రమ కూడ తప్పేది.

Mr. Speaker:—I do not know what time you are taking to finish your speech. Because you have already taken 1½ hours let me have an idea of the time you are going to take so that I can adjust the business of the House accordingly.

Sri P. Sundarayya :—I will take one hour more, Sir. I will take up to 1 p.m.

Mr. Speaker:--Please try to finish by 12-45 P. M. By then you would have taken full two hours.

Sri P. Sundarayya :—Sir, this is a Bill involving ten crores of rupees and I would like to take at least one hour more, because I have to touch all the different aspects. I am not repeating my arguments for am I irrelevant to the subject. I am arguing at length so that the Ministry may reconsider the Bill in all seriousness instead of trying to push it through.

Mr. Speaker:—I am not saying that you are either irrelevant or repeating your arguments. Please try to conclude your speech by 12-45 p.m.

శ్రీ పి. సుందరయ్య :— లెక్కలు గనుక పరిశీలించి చూసినట్లయితే 1950-51 లో లాండ్ రెవిన్యూ ద్వారా వచ్చేది పదమూడున్నరకోట్ల రూపాయలుంటే, 1962-63 బడ్జెటు అంచనాలప్రకారం, కొత్త టాక్సులు కూడా కలిపి,

ఇరవైనాలుగుకోట్ల రూపాయలవరకు పెరుగుతున్నది. అంటే ఒక్క లాండ్ రెవిన్యూలోనే మూడుకోట్ల రూపాయలపైన పెంచుతున్నారన్నమాట. ఇది ఏవిధంగా జస్టిఫైడ్ అవుతుందని నేను అడుగుతున్నాను. ఒక్క లాండ్ రెవిన్యూ అధికం చేయడంతోనే ప్రభుత్వం వూరుకుందా? అంటే వూరుకోలేదని వివరాలు పరిశీలిస్తే తెలుస్తుంది. రైతాంగంపై యింకా అనేక రకాలైన టాక్సులు వేస్తున్నారు. ఆహారధాన్యాలపై పర్చేజ్ టాక్సు మూలంగా 70 లక్షలు వస్తుంది అన్నారు. అంతేగాక, అది రైతాంగంపై అంత ఎక్కువేమీ కాదు అని కూడా అంటున్నారు. అదేప్రకారం కంట్రీ టొబాకోపై సేల్సుటాక్సు మూలంగా (ఎక్సయిజ్‌గాక) వచ్చేది 30 లక్షల రూపాయలు. షుగర్ కేన్‌పై 33 లక్షల రూపాయలు. ఇతర ఆహారధాన్యాలపై 67 లక్షల రూపాయలు. ఈ విధంగా సుమారు రెండుకోట్ల రూపాయలు అదనంగా పన్ను విధింపబడు తున్నది. మొత్తం ప్రత్యక్షంగాను, పరోక్షంగాను రైతుపై వేసే పన్నులు 16 కోట్లకు తేలుతుంది. దానికి పదికోట్లు కలిపితే, మొత్తం 26 కోట్లు అవుతుంది. అంటే 8 కోట్లనుండి 26 కోట్లకు పన్నులను ప్రభుత్వం పెంచినదన్నమాట. ఇది ఏవిధంగా జస్టిఫైడ్ అవుతుంది అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ విధంగా ఒకప్రక్కన పన్నులు పెంచుతూ మరొకప్రక్కన యింకా పన్నులు వేయాలని చూడడం ఏమాత్రం సవ్యంకాదు.

మరొక ముఖ్యమైన విషయమున్నది. ఇందాక మంత్రిగారు చెప్పారు. ఏవి ఎనిమిది నెలలకు మించి పారే నీటి వనరులు; ఏవి కావు అని డిక్లేర్ చేసే అధికారం కలెక్టర్లకు యిచ్చామని చెప్పారు. ఇది carte blanche order అని చెప్పవలసి వస్తుంది. అసలు యింత ముఖ్యమైన బిల్లు తీసుకువస్తున్నప్పుడు, దీనికి సంబంధించి ఒక షెడ్యూలు పెట్టకుండా కలెక్టరుకు తన యిష్టము వచ్చినట్లు డిక్లేర్ చేసే అధికారం యివ్వడం ఏ విధంగా పర్మిజబుల్ (permissible) అవుతుంది? వాటిని జాగ్రత్తగా చూస్తారని, యింకా తగ్గించే చెబుతారని మంత్రిగారు అంటారు. తగ్గించడంకాదు, యింకా ఎక్కిస్తారని నేను అనుకుంటున్నాను. అనంతపురం జిల్లాలో బుక్కపట్నంవద్ద సింగన్నమల్ల చెరువు వుంది. 20, 30 ఏళ్ళ క్రిందట దానిని ఎనిమిది నెలలకు మించి గ్యారంటీగా ప్రవహించే చెరువు క్రింద డిక్లేర్ చేశారు. ఇప్పుడు దాని పరిస్థితి ఏమిటో చూడండి. నాలుగేళ్ళకు ఒక పర్యాయం కూడా గ్యారంటీగా పంటపండే పరిస్థితి లేదు. నాలుగేళ్ళుగా అక్కడ క్షామం వస్తున్నది. ఇప్పటికైనా ప్రికేరియస్ చెరువు క్రింద డిక్లేర్ చేశారా, అంటే లేదు. రేపు ఎప్పుడో, యీ బిల్లు పాస్ అయిన తరువాత, చేస్తారు అంటే మేము ఎట్లా నమ్మాలి? అలాగే, కర్నూలు జిల్లా, గిద్దలూరు తాలూకాలో కంభంచెరువు వుంది. చెప్పడానికి బాగానే వుంటుంది గాని, అదంతా మేట వేసుకు పోయింది. ఎనిమిది నెలలకు పైగా నీరు యిచ్చి, రెండుపంటలు పండే చెరువుక్రింద దానిని డిక్లేర్ చేశారు. ఇప్పుడు కొత్తగా కొన్ని ప్రాజెక్టులు కట్టుకున్నాం మనం. రాళ్ళపాడు, మోపాడు, పేరూరు, పెన్నారు, కుముద్వతి ఇవన్నీ కొత్తగా కట్టుకున్నవి. వీటిని ఏ విధంగా కారెక్టరైజ్ చేస్తారో తెలియదు. కొత్తగా త్రవ్వాము కాబట్టి ఎకరానికి 18 రూపాయలు నీటి తీరువ వేస్తారేమో

తెలియదు. అయితే, నేను యిప్పుడు అడిగేదేమంటే—ప్రభుత్వం దగ్గర ఏ ఏ చెరువులు ఏ కేటగిరీ క్రిందకు వస్తాయో సూచించే లిస్టు వుంది. ఆ లిస్టు మాకు సప్లయ్ చేయాలి. ఆ లిస్టులో ఏ మార్పులు చేయబోతున్నారో యినాడే చెప్పాలి. అధికారాలు యిచ్చేశాము, అంతా మా ఉద్యోగులు చేసేస్తారు అనడం సవ్యంకాదు. కనుక ఆ లిస్టును మాకు అందజేయవలసిందిగా కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతములో యీ క్లాసిఫికేషన్ యింకొక విధముగా వున్నది. 30 ఎకరాలకు మించివున్న భూములన్నింటిని ఫస్టుక్లాసు చెరువుల క్రింద లెక్కకడతారు. ఇప్పుడు ప్రభుత్వం వాటన్నింటిని గూడా గమనంలోకి తీసుకుని, ఏవి ఎనిమిది నెలలవరకు ప్రవహిస్తాయి; ఏవి కాదు; ఏవి మొదటి కేటగిరిలోనికి, ఏవి రెండవ కేటగిరిలోనికి వస్తాయి ? అనేది తిరిగి క్లాసిఫై చేస్తుందా ? ఆ విధంగా చేయకుండా 'మేము అధికారాలు యిచ్చేశాము ఉద్యోగులకు, వారు రైతుల యొక్క అభివృద్ధికే కృషిచేస్తారు' అనడం సరియైన పద్ధతి కాదని మనవిజేస్తున్నాను. మంత్రిగారు చెప్పారు 18 రూపాయలు వున్నదానిని 20 రూపాయలు, 36 రూపాయలవరకు పెంచబోతున్నామని, ఏ ప్రిన్సిపుల్ ప్రకారం 18 రూపాయలు వున్నదానిని 20 రూపాయలు మాక్సిమమ్ చేయబోతున్నారు ? ఎనిమిది నెలలకు పైగా గ్యారంటీగా నీరు యిస్తేనే ఆ విధంగా చేయడానికి అవకాశం వుంది. మూడు నెలలనుండి ఎనిమిది నెలలలోపల పారేవాటిని రెండవ కాటగిరిగా—మాక్సిమమ్ 15 రూపాయలు చేస్తాం అంటున్నారు. ఇది చాలా రాంగ్ డిక్లరేషన్. ఇది రైతాంగానికి ఉపయోగపడేది కాదు. అసలు మూడు నెలలు ప్రికేరియస్ వాటర్ రిసోర్సెస్ వున్నప్పుడు వాటిని రెండవ కాటగిరీగా డిక్లేర్ చేసి చేయవలసివున్నదానిని, మినిమమ్ పెట్టకుండా మాక్సిమమ్ పెడతామనడం, అంతేగాక ఇదివరకువుందిగాబట్టి యింకా ఒకటి రెండు నెలలు తగ్గిస్తాం అనిమంత్రిగారే ఇక్కడ చెబుతుంటే యింక ఉద్యోగులు ఏమిచేస్తారో తామే వూహించవలసిందిగా కోరుతున్నాను. అందుచేత యీ వివరాలన్నీ యిక్కడపెట్టవలసివుంటుంది. మెట్ట భూములమీద ఆట్టే పెరగడం లేదంటున్నారు. తెలంగాణాలోని రేట్లు చూచినట్లయితే యిక్కడ యిచ్చిన చార్టు ప్రకారం ఆదిలాబాదులో పదణాల మూడుపైసల దగ్గరనుంచి వుంటే మిగతాజిల్లాలలో రూపాయ అణాకు ఎక్కడా తక్కువలేదు. ఈ చార్టు ఎంతవరకు సరైనదో చెప్పడం కష్టం. ఇది వాస్తవమైనదని నేను అనుకోను. తెలంగాణాలో ఒక్క ఆదిలాబాద్ జిల్లా తప్పితే మిగతా అన్ని జిల్లాలలోను దేవరకొండ కుష్కీకి కూడ రూపాయన్నర చెల్లిస్తున్నారని నేను అనుకోవడంలేదు. చెల్లిస్తుంటే ఆది తెలంగాణా ప్రజల దురదృష్టమనుకోండి. మెదక్ జిల్లాలోని మెట్టరేట్లు ఒక రూపాయనించి మూడు రూపాయల ఆరణాల పది పైసలవరకు వున్నాయి. ఇక్కడ కనీసం ఒక రూపాయి పెట్టితే ఏమి పెరిగింది అంటున్నారు, కాని సూత్రం అదికాదు. ఒక రూపాయి వున్నచోట యింకొక రూపాయి వేసి—కనీసం మూడు రూపాయలు చేస్తారనికాదు. ఇప్పుడున్న దానికి రెండు రెట్లు చేస్తారు, రూపాయ వున్నదానికి రెండు రూపాయలు చేసి, ఒకటిన్నర రూపాయివుంటే రెండురెట్లుచేసి, మూడురూపాయల ఆరణాలు వుందిక్కదా, ఆంధ్రప్రాంతంలో ఎక్కువచోట్ల నాలుగణాలే వుంది కదా దానిని 6 రూపాయల్లు చేయవచ్చు, 10 రూపాయలుకూడ చేయవచ్చు. అందువల్ల

పెరగదనే విషయం ఇక్కడ లేదు. అనంతపూరులో రెండణాలే కనీసం రూపాయి అయినా లేకపోతే ఎట్లా అనేది వున్నది. రెండణాలే వున్న ప్రాంతాలలో 50 ఎకరాలున్నా అక్కడ పండేది తక్కువ. 50 ఎకరాలు వుంటుందనుకోండి, సంవత్సరానికి 400, 500 రూపాయలకంటె ఎక్కువరాదు. ఎకరానికి రెండణాల ప్రకారం 6-4-0 పన్ను యిచ్చుకుంటాడు, ఇప్పుడు అది రెండురెట్లుకాదు, ఎనిమిది రెట్లకు పెరుగుతోంది. అంతటితోకూడ ఆగలేదు. 2 అణాలున్నప్పుడు సెస్సులు రూపాయికి అర్థరూపాయి కాబట్టి రెండణాలకు అణా సెస్ అయ్యేది. ఇప్పుడు 50 రూపాయలు అయిన తరువాత సెస్సు 25 రూపాయలకు పెరుగుతుంది. అంటే మొత్తం 75 రూపాయలు కట్టుకోవాలి. ఇదివరకు రు. 6-4-0 మరియు రు. 3-2-0 = రు. 9-6-0 కట్టేవారు. ఇప్పుడు దాదాపు పదిరెట్లు కట్టాలి. ఆ భూమి అమ్ముకొని పోవలసిందేతప్ప 75 రూపాయలు కట్టడం సాధ్యంకాదు. ఇటువంటి అనామలీస్ చాలా వున్నాయి. ఆంధ్ర ప్రాంతంలో మెట్టకు కూడ తక్కువ పన్నేమీలేదు. నా ప్రిన్సిపుల్ ఏమంటే— ఎకరాన్ని బట్టి కాదు, హోల్డింగునుబట్టి, వచ్చే ఆదాయాన్నిబట్టి పన్నులు వేయాలి. ఈ దృష్టితో చూస్తే యిది చాల అబ్జక్షనబుల్ అవుతుంది.

అయితే, ప్రణాళికలు మానుకుంటామా అని మంత్రిగారు అడుగవచ్చు. అందుకు నాదగ్గర మూడు, నాలుగు సూచనలున్నాయి. అవి ఇంప్రాక్టికబుల్ అని మంత్రిగారు అంటే అసలు వారి బిల్లు ఇంపాసిబుల్, వసూలు చేయడం ఇంపాసిబుల్, దేశంలో అలజడి, ఆందోళన తప్ప మరొకటి వుండదని వారికి నేను చెప్పక తప్పదు. కేంద్రప్రభుత్వంనుంచి వచ్చే ఆదాయంలో మనకింకా ఎక్కువ వాటా రావలసివుంటుంది. నేను మరొక పర్యాయం విజ్ఞప్తిచేస్తున్నాను. మనకింకా పెద్ద ప్లాను కావాలి. మన ప్రజలకు సౌకర్యాలు యింకా ఎక్కువ కావాలి. ఆంధ్ర రాష్ట్రానికేకాదు, భారతదేశం మొత్తంమీద రావలసివుంటుంది. భారతదేశం పారిశ్రామికంగా యింకా అభివృద్ధి చెందాలి. మూడవ పంచవర్ష ప్రణాళికేకాదు, మనం యింకా 4, 5, 6 పంచవర్ష ప్రణాళికలు వేసుకోవాలి. పదివేలకోట్ల పంచవర్ష ప్రణాళిక—పదివేలకోట్లు అడ్మినిస్ట్రేటివ్ ఖర్చులకు అవుతాయి — 5 ఏండ్లలో 20 వేల కోట్లకు ప్రణాళిక వేసుకోవాలి. ఇంకా యెక్కువ పెద్ద ప్లాను పెట్టాలి. నాలుగవ పంచవర్ష ప్రణాళిక 40, 50 కోట్ల రూపాయల ప్లానుగా తేవాలి. వీటికి ఎంతసేపూ, రైతులమీదా, పేదలమీదా పన్నులు వేస్తారా; ప్రణాళికలు యిట్లాగే నడుపుతారా అని అడుగుతున్నాను. ఇదే కనుక ప్రభుత్వ ఉద్దేశం అయినట్లయితే యీ ప్లానులు జయప్రదం కావు. ప్రజలంతా మీ ప్లానులకొక నమస్కారం, మమ్ములనీరకంగా బ్రతకనీయండి అనేస్థితి వస్తుంది. పాతకాలంలో పన్నులు చెల్లించకపోతే ఎండలో నిలబెట్టి, బండలు వీపుమీద వేసేవారు, యీ ప్రభుత్వం ఆరకంగా చేస్తోంది, ఏమి ప్లానో, ఏమిటో అని ప్రజలు విరక్తిచెందుతారు. ప్రభుత్వం పన్నులభారం భరించగలిగిన వారిమీద వేయకుండా సామాన్య ప్రజల మీద పన్నులువేస్తే మీ ప్లానులకు, మీకూ ఒక నమస్కారమని ప్రజలు అనే స్థితి వస్తే మనకు ఆశ్చర్యం ఏమీ వుండనక్కరలేదు. ఈ కాంగ్రెసు ప్రభుత్వం ఆ స్థితి రావాలని కోరితున్నట్లున్నది. లేకపోతే ఎక్కువ ఆదాయంవచ్చే వారిమీద, పారి

శ్రామిక వేత్తలమీద ఎందుకు వేయరు ? ఈనాడు మన ఆంధ్రప్రభుత్వంగాని, ఏ రాష్ట్రప్రభుత్వంగాని కాన్‌స్టిట్యూషనులో తమకువున్న పరిమిత ఆర్థిక అధికారాలతో ఏ భూమిమీద పన్నో, సేల్సుటాక్సో వేసి రాష్ట్ర అభివృద్ధికి కావలసిన డబ్బు ప్రోగుచేసుకోగలుగుతా మనుకోవడం అర్థంలేని ఆశమాత్రమే అవుతుంది. ఎక్కువ ఆదాయాలువచ్చే సబ్జక్ట్సు అన్నీ కేంద్రప్రభుత్వం చేతిలో వున్నాయి. ఆదాయంపన్ను, కార్పొరేషనుటాక్సు, కష్టమ్స్, ఎక్సైజు, ఫారిన్‌ట్రేడ్—యివన్నీ వారిచేతిలో పెట్టుకొని, పన్నులవిధానం మార్చకుండా పేదప్రజల భూములమీద, సినిమాలమీద పన్నులు వేయండి అని చెబుతూ కూర్చుంటే ఎప్పటికి కూడ మన ప్లానులు జయప్రదంకావు. ప్రజలలో దీనికి తీవ్ర వ్యతిరేకాభిప్రాయం రాకతప్పదు. ఇప్పుడు ఎకరానికి 30, 40 రూపాయలు వేస్తున్నాము. ఇక మూడేండ్లలో నాలుగవ పంచవర్ష ప్రణాళిక రాబోతున్నది. దానిని 305 కోట్ల నుంచి రు. 400 కోట్లకో, 500 కోట్లకో పెంచుతారుకదా. అప్పుడు మళ్ళా యీ రైతులమీద 50 కోట్లో, వందకోట్లో పన్నులు వేయడానికి బిల్లు తెస్తారా ? లేకపోతే దీనికి పరిష్కారమార్గం ఏమిటి ? ఉన్నవారిమీద కేంద్రప్రభుత్వం పన్నులు వెయ్యాలి. కేంద్రప్రభుత్వం ఆరకంగా వేయడం లేదని మేము అంటున్నాము. 12,000 రూపాయల ఆదాయంవచ్చే వారిమీద రెండువేల రూపాయలు వేస్తున్నారు. వేయి రూపాయల ఆదాయం వచ్చేవారికింద ఇన్‌కంటాక్సు 650 రూపాయలు వేస్తున్నారు స్పష్టంగా కనబడుతోంది. 1951 నుంచి 1961 వరకు చూచినట్లయితే ఇండివిడ్యుయల్ ఇన్‌కంటాక్సు ఏమాత్రం కూడ పెరగలేదు. 1950-51 లో రు. 132 కోట్ల 76 లక్షలు ఇన్‌కంటాక్సు. 1955-56 లో రు. 130 కోట్ల 35 లక్షలు. 1960-61 లో రు. 127 కోట్ల 50 లక్షలు. గత పదేండ్లలో కేంద్రప్రభుత్వం వ్యక్తిగత ఆదాయాలమీద ఏమాత్రంకూడ పెంచలేదు. ఎన్ని మార్పులుచేసినా దాదాపు స్టేటస్కో వున్నది. ఆదాయాలు పెరిగినవారు వున్నప్పటికీ కూడ రు. 127 కోట్లే అయితే పన్నులు తగ్గించారు కాని ఎక్కించలేదు. ఆదాయాలున్న వారిమీద తగ్గించి రాష్ట్రంలో పన్నులు వేసుకోమంటే ఉపయోగం లేదు. కార్పొరేషను టాక్సు పెంచిందికదా అంటే కొంతవరకు పెంచింది. ఇంకా ఎక్కువ చేయవలసిన అవసరం వున్నది. ఇండివిడ్యుయల్ ఇన్‌కంటాక్సు పెంచకుండా సామాన్య ప్రజలు ఉపయోగించే కిరసనాయిలు, అగ్గిపెట్టెలు, చక్కెర, గుడ్డలు, పొగాకు—యిటువంటి వాటిమీద 1950-51 లో 68 కోట్లు మాత్రమే ఉత్పత్తి పన్ను వస్తుంటే 1962-63 లో 500 కోట్ల రూపాయలు ఎక్సైజు పన్ను వేస్తున్నారు. 7 రెట్లకు పైగా పన్నులు వేస్తున్నారు. ఈవిధంగా అన్నిటిమీదా కేంద్రప్రభుత్వం పన్నులు వేస్తుంటే రాష్ట్రప్రభుత్వాలు ముఖ్యమైన పన్నులన్నీ మీచేతులలో పెట్టుకొని వాటిలో రాష్ట్రాలకు ఎక్కువ భాగాలు యివ్వనంతకాలం మాకు యిచ్చిన చిన్నచిన్న వనర్లతో ప్రణాళికలకోసం ప్రజలనుంచి వసూలుచేయడం సాధ్యంకాదు అనే సంగతి కేంద్రప్రభుత్వానికి చెప్పి, గట్టిగా దానికి నిలబడివలసి వుంటుంది. ఆర్థికమంత్రిగారు చాల అల్ప సంతుష్టులు, కోటి రూపాయలు పడేస్తే బ్రహ్మాండంగా యిచ్చినట్లు మార్చినెలలో ఉపన్యాసం చేశారు. రేపుకూడ యిటువంటి ఉపన్యాసం చేస్తారనుకోండి, స్టేటు

ఫినాన్సు కమీషనుకు యిచ్చిన మెమోరాండం ఒకటి యిచ్చారు. ఇందులో వారు కోరినదానికి వచ్చినదానికి ఏమైనా సంబంధం వున్నదా? రాకపోయినా, కేంద్ర ప్రభుత్వం మాకుచాలాచేసింది, ఇదివరకు రు. 4 కోట్లు యిచ్చింది, ఇప్పుడు రు. 6 కోట్ల గ్రాంటు యిస్తోంది, చాల ఉదారంగా వుంది అంటూ ఉపన్యాసంచేశారు. కాని వాస్తవం ఏమిటి? Income-tax అంతా రాష్ట్ర ప్రభుత్వం memorandumలో కోరింది. అన్ని పార్టీలు అంగీకరించినవి. Income-tax వసూళ్ళన్నిటిని పూర్తిగా రాష్ట్రాలకు యివ్వాలి, ఎందుకంటే—కార్పొరేషను టాక్సు విధించే హక్కు మనకు లేదు. కేంద్రం కార్పొరేషను టాక్సును పెంచి Income-tax తగ్గించారు. Income-tax అంటే పూర్తిగా రాష్ట్రాలకే జనాభాప్రకారం పంచమన్నాం. కాని Income-tax లో యిదివరకు 50% యిచ్చేది 60% రాష్ట్రాలకు కేటాయించి మన రాష్ట్రంలో జనాభాప్రకారం కాకుండా యిదివరకు యిచ్చిన percentage ని కొంత తగ్గించారు. అదేరీతిగా రాష్ట్ర ప్రభుత్వం కోరింది ఏమిటి? Excise పన్ను అన్ని వస్తువులమీద వేసుకుని 50% రాష్ట్రాలకు కేటాయించడంలో ఆంధ్రప్రదేశ్ కు జనాభా ప్రకారం యివ్వాలి. కేంద్రప్రభుత్వం 500 కోట్ల రూపాయలు worth ఉన్న excise లో 366 కోట్ల రూపాయలు అనగా 35 వస్తువులమీద excise మాత్రం రాష్ట్రాలకు కేటాయించారు. దానిలో 1/5 వంతు 75 కోట్లు మన జనాభానుబట్టి కేటాయించారు. దానికే మంత్రిగారు సంతుష్టి చెందారు. మొత్తం excise పన్నులు 50% యివ్వవలసినదిపోయి దానిలో 2/3 వంతు మాత్రం రాష్ట్రాలకు కేటాయించింది. అందులో 1/5 వంతు మాత్రం మన రాష్ట్రానికి పంచితే మంత్రిగారు చాల సంతుష్టి చెందారు. ఈ విధముగా కేంద్రం చేస్తే రాష్ట్రాలకు పన్నులు ఎక్కడనుంచి వస్తాయి? కేంద్ర ప్రభుత్వోద్యోగస్థుల జీతాలు ఎక్కువవుతూ ఉంటాయి. మన గుమాస్తాలు, బంట్రోతులు తిండిలేక బాధపడుతూ ఉంటారు. మన రాష్ట్రప్రభుత్వం ఏ పని చేయాలన్నా కేంద్రం ఆమోదం లేనిదే కాదు. పోచంపాడు ప్రాజెక్టు కావాలంటే కేంద్రంనుంచి శాంక్షను వస్తేగాని లేదు. ఆఖరుకు రాష్ట్రప్రభుత్వాలు కీలుబొమ్మ ప్రభుత్వాలుగా తయారవుతున్నాయి. కూర్చోమంటే కూర్చోవాలి, నిలుచోమంటే నిలుచోవాలి, విమానంలో రమ్మంటే రావాలి, పొమ్మంటే పోవాలి. ఈ పని చేయడం జరుగుతూ ఉంది. రాష్ట్ర స్వపరిపాలన అనేది మృగ్యం అయిపోయింది. మన ప్రాజెక్టులు, మన ప్లాను, మన దేశం ముందుకు పోవాలంటే కేంద్రప్రభుత్వం ఈ వైఖరి మానుకోవాలి. మానుకోకుండా "మీరు పన్నులు వేసుకోనిదే డబ్బు యివ్వము" "అంటే మేము పన్నులు వేయము" ఆంధ్రదేశం ముందుకు పోనిదే భారతదేశం ఎట్లా ముందుకు పోతుంది? ఆంధ్రదేశ ప్రజల తిండి, రైళ్ళు, విద్య, హాస్పిటల్సు లేకుండా భారతదేశం ఎట్లా ముందుకు పోతుంది? నేషనల్ ఇంటిగ్రేషన్, నేషనల్ ఇంటిగ్రేషన్ అని పెద్దపెద్ద ఉపన్యాసాలు చెబుతూ "ఆంధ్రదేశ మేమైనా సరే భరించుకోలేకపోయినా సరే పన్నులు వేసుకోలేదు కనుక మేము డబ్బు యివ్వము, మీకు ప్రాజెక్టు లేకపోతే మాకు పోయిందిలేదు, మీ రాష్ట్రంలో రైళ్ళు లేకపోతే పోతాయి" అని కూర్చుం

టారా, ఎట్లా కూర్చుంటారని సవాలుచేసి అడుగుతున్నాను. ఆంధ్రదేశము భారత దేశములోని భాగం కాదా ? పరాయి దేశమా అని మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వంమీద నిలబడి దెబ్బలాడి "యిదివరకు వేశాము, ఇక ముందు వేయలేము." అని చెప్పగలిగినప్పుడే పరిష్కారమార్గం దొరుకుతుంది. అంతేకాని మెజారిటీ ఉందని బిల్లు పాసుచేసినంతమాత్రాన ప్లానుమాత్రం జయ ప్రదం కావడం అర్థంలేనిమాట, రోజురోజు ప్లాను అంటే అసహ్యం దేశంలో ప్రబలుతుంది. కేంద్రప్రభుత్వం ఇదేరీతిగా ప్రవర్తిస్తే ఆంధ్రదేశాన్నే కాదు భారత దేశాన్ని బాగుచేసే పద్ధతి యిది కాదని స్పష్టంగా చెప్పవలసి ఉంది. మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వ రంగంలో పెట్టిన పరిశ్రమలకు 1,200 కోట్ల రూపాయలు ఖర్చుపెడితే ఆంధ్రదేశానికి ఖర్చుపెట్టినది పది కోట్ల రూపాయలా ? నూటికి ఒక రూపాయా ? మన జనాభా ప్రకారం మనకు 130 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసి ఉండగా 10 కోట్లుమాత్రం ఖర్చు పెట్టారు. బెంగాలులో రైళ్ళు ఉన్నాయి కాబట్టి అక్కడ పరిశ్రమలకు ఖర్చుపెడితే దేశం ముందుకు పోతుందని అక్కడ పరిశ్రమలు పెట్టామంటారు. అయితే నాగార్జున సాగర్ ప్రాజెక్టుకి, పోచంపాడు ప్రాజెక్టుకి, శ్రీశైలం ప్రాజెక్టుకి ఎంత డబ్బు ఖర్చు పెట్టారు. జనాభా దృష్ట్యా మనకు రావలసిన వాటా ఎంత ? అక్కడ పరిశ్రమలు పెడితే మన రాష్ట్రంలో ప్రాజెక్టులకు ఎందుకోసం ఖర్చుపెట్టలేదు ? నాగార్జునసాగర్ మొదటి దశకు 150 కోట్ల రూపాయలు కావాలి. పదేళ్ళలో కడదామంటే పదికోట్లు యిచ్చి 25 సంవత్సరాల వరకుపెట్టి 4% పడ్డీ కట్టు కుంటూ ఉంటే వడ్డీక్రిందనే నెత్తిమీదకివస్తే, డబ్బులేదు రైతులమీద పడదాం అంటే ఇది ప్లానా ? అసలు ప్లానుసంగతే కాదు, ఈ బిల్లు సంగతే కాదు దూరంగా ప్రభుత్వాన్ని ఆలోచించమంటున్నాం. భారత దేశంయొక్క ఐక్యత గురించి ఆలోచించమంటున్నాం. వాటి దృష్ట్యా కేంద్రప్రభుత్వం తన విధానాలు మార్చుకునేటట్లు చేయకపోతే ఈ రోజు రైతుపైన పదికోట్ల పన్ను భారం వేస్తే సక్రమంగా జరుగుతుందనుకుంటే అది కల్ల. ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. కేంద్రప్రభుత్వం యివ్వడంలేదని అనేక పర్యాయాలు చెప్పారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్నది కాంగ్రెసు ప్రభుత్వమేకదా. కేంద్రం తన విధానాలు మార్చుకోకపోతే ప్లాను లేదు, సోషలిజంలేదు, ఐక్యతలేదు అనే సంగతి గట్టిగా దెబ్బలాడితేగాని దేశం ముందుకుపోదు. అంతేకాకుండా అనేకం చెప్ప వచ్చు. కార్పొరేషన్ టాక్సు పెంచమని చెప్పవచ్చు. Foreign trade మీద వచ్చే లాభాలను తమ చేతులలోకి తీసుకోమనవచ్చు, బ్యాంకులను, విదేశ ఫ్యాక్టరీలను తమ చేతులలోకి తీసుకోమని చెప్పవచ్చు. ఏటేటా మహారాజులకు నవాబులకు యిచ్చే 5 కోట్ల రూపాయలను 50 సంవత్సరాలపాటు ఆపవచ్చు. వారికి తిండికి యిబ్బందిలేదు. జమీందారులకు compensation తాత్కాలికంగా ఆపివేయండి. Bonds యివ్వండి. ఇవన్నీ కాకుండా కేంద్రప్రభుత్వం మొండిగా ఢిల్లీ నవాబులవలె చెప్పినమాట వినిపించుకోరు. వారికి ఆంధ్రప్రదేశ్ ఎక్కడ ఉంటుందో తెలియదు. హైదరాబాదు లేక మదరాసు అంటారు. వారికి తెలియదు అంటారా మద్యపాన నిషేధాన్ని ఎందుకు ప్రభుత్వం కొనసాగించు

తోంది ? మద్యపాన నిషేధాన్ని రద్దుచేస్తే ఆంధ్ర ప్రాంతంలో సంవత్సరానికి 15 కోట్ల రూపాయలు వస్తుంది. నాలుగు సంవత్సరాలలో 60 కోట్ల రూపాయలు వస్తుంది. రైతులమీద ఈ బిల్లుద్వారా పన్ను వేయగా వచ్చే పదికోట్ల రూపాయలకన్న 15 కోట్ల రూపాయలు ఏటేటా వస్తాయి. మద్యపాననిషేధం ఎందుకోసం పెట్టారని అడిగితే కేంద్ర ప్రభుత్వంయొక్క పాలసీ, కాంగ్రెసు వర్కింగు కమిటీయొక్క పాలసీ, జాతీయ కాంగ్రెసుయొక్క పాలసీ, 1880 నుంచి వస్తున్న పాలసీ అంటారు. పాలసీలు ఉన్నాయి. మద్యపాన నిషేధంచేసి అది జయప్రదం అయితే, త్రాగడం తగ్గిపోతే ప్రజల ఆరోగ్యం బాగుపడితే కుటుంబాలు పచ్చగా ఉంటే పోనీలే నష్టపడినా మొత్తం దేశం అంతా బాగుపడుతుంది అని తృప్తిపడవచ్చు. శాసనసభలోను బహిరంగంగాను శ్రీ ఎం. ఆర్. అప్పారావుగారు చాలా ఉపన్యాసాలు చేశారు. తెలంగాణాలో కూడా వడ్డిస్తామన్నారు. వడ్డించడం చాతనవునో లేదో చూడవలసిఉంది. మద్యపాన నిషేధం ఎందుకోసం రద్దుచేయకూడదు. అది జయప్రదంకాలేదు. దొంగసారాయి, విషపూరిత సారాయి ప్రజలు త్రాగుతున్నారని దానిని కాదని ఏమంత్రి కూడా శాసనసభలో చెప్పలేదు. ఇప్పుడు నేను అన్నానని జయప్రదంగా జరిగిందని అంటే అనవచ్చు. కాని జయప్రదంకాలేదు. వ్రతమాచెడింది, మద్యపాన నిషేధం జరగడంలేదు. డబ్బుపోతున్నది. రైతులపైన పన్నులువేసి ఈ రీతిగా ఎంతకాలం కొనసాగించగలరు ? అందుచేత మద్యపాననిషేధం రద్దుచేయండి. అయితే బీద వారిని చెడిపోకుండా బాగుచేస్తామని అంటారు. ఈ రోజు విషపూరితమైన సారా త్రాగుతున్నారు. ఇంటింటికీ బట్టీలు పెట్టుకొని దానిని రద్దుచేయండని అనంతశయనం అయ్యంగార్ అన్నారు. ఏ. సి. సుబ్బారెడ్డిగారన్నారు, ఒరిస్సా కమిటీ తీర్మానంచేసినది ఒకప్పుడు. ఇన్నిచేసిన తరువాత మంత్రులను అడిగితే "నిజమే, అర్థంలేదు కాని అక్కడ ఉన్నారు కొంతమంది" అని వారు చెబితే ఏమిటి బానిసత్వం ? Income tax వేసుకోడానికి రాష్ట్రానికి అధికారం లేనేలేదు. Excise రాష్ట్రానికి సంబంధించినది. రాష్ట్రానికి అధికారం ఉన్నప్పటికీ "మా కాంగ్రెసు పార్టీయొక్క పాలసీ, కనుక అది నిరుపయోగమని అంగీకరించినా సంవత్సరానికి 15 కోట్లు ఆదాయం పోతుంది అనుకున్నా పది సంవత్సరాలు ఆరకంగా 150 కోట్లు పోయినా యికముందు కూడా పోగొట్టుకుంటాంగాని మేము మా మద్యపాననిషేధాన్ని రద్దుచేయము. ఇంకా తెలంగాణాకు వ్యాపింప చేస్తాం" అని మొదలు పెడితే కేంద్ర ప్రభుత్వం ధనవంతుల పైన పన్నులు వేయకుండా ఉంటే సవ్యంకాదని మాత్రం చెప్పవలసి ఉంటుంది. ఇక details కు వచ్చేటప్పటికి ఈ బిల్లు ఈ రూపంలో ఉంటే మాత్రం దీనిని ఏ ఒక మాట, ఏ ఒక క్లాజు, ఏ ఒక సెక్షను, అంగీకరించే స్థితిలోలేము. రేపు సెలక్టు కమిటీలోకి పోతున్నామంటే principle అంగీకరించి కాదుపోయేది. అక్కడ కూడా అడుగడుగునా ప్రభుత్వ ఆలోచన ఏమిటి అని వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తాం. Alternatives చెబుతాం. రెండు alternatives చెప్పాం. కేంద్ర ప్రభుత్వం నుంచి డబ్బు రాబట్టండి, మద్యపాననిషేధం రద్దుచేయండి, graded taxes విధించండి. భూమి పన్ను మీద education cess వేసినటుగానే

ఇళ్లమీద urban properties మీద education cess, income tax కట్టే వారిమీద ఎందుకు వేయకూడదు ? ఇటువంటి పద్ధతులు ఆలోచించి కొంత కనీస ఆదాయం వచ్చేవారిమీద అసలుపన్ను లేకుండాచేసి మిగతావారికి graded పద్ధతిని వేయండి. ఈ బిల్లు యిప్పుడున్నరీతిగా ఉండేదాన్ని మా పార్టీ శాసన సభలోనూ, సెలెక్టు కమిటీలోనూ వ్యతిరేకించడమే కాకుండా ప్రభుత్వం చెప్పే వాదనలు పొరపాటు, వారి information సరియైనదికాదు, నేను క్రొత్తగా పరిశోధన చేయడంకాదు అర్థశాస్త్రజ్ఞులు చెప్పినదానినిబట్టి గవర్నమెంటు నివేదికల లో ఉన్నవాటిననుసరించి యీ పన్ను ఏరీతిగాను సమర్థనీయంకాదు, అందుచేత యీ బిల్లు ఈదశలో విరమించుకుని gradation principle తో urban properties మీద, ఎక్కువ భూమి ఉన్నవారిమీద పన్నులు వేస్తే మన ఆంధ్ర దేశానికి భారత దేశానికి ఉపయోగపడే రీతిగా చేసుకోవచ్చు. పేదలపైన పనులువేస్తే దానికి మేము బాధ్యులంకాదు. రైతాంగం పైన ఎన్ని పన్నులు వేసినా శాసనసభలో మాటలాడుతూనే ఉంటారు. అంతకన్న ఏమీలేదనుకుంటే అది సరికాదు. ఇటువంటి పన్నులువేస్తూ కూర్చునే దానికన్న యిటువంటి శాసనసభ బయట ఈ శాసన సభవల్ల వచ్చేది ఏమీలేదు పన్నులు తప్ప మరొకటిలేదు దీనిని వ్యతిరేకించకతప్పదు. మనం మనబిడ్డలు బ్రతకాలంటే వ్యతిరేకించక తప్పదు అనేరీతిగా పన్నుల భారంలో కృంగిపోతున్న సామాన్య రైతాంగాన్ని సమీకరించకుంటే ఏ రకమైనవ్యక్తిగాని ప్రతిపక్షంలో ఉన్నవారు జాతీయోద్యమంలో పాల్గొన్నవారు సోషలిజం దేశంలో నిర్మించాలనే ఏ ఒక్క రైనాసరే 180 మంది మెజారిటీతో ఏదోచేశారని కూర్చుంటే జాతీయోద్య మానికి, భారతదేశపు ఐక్యతకు ప్రజలకు అన్యాయం చేసినవారం అవుతామని నమ్మి యిటువంటి బిల్లును పూర్తిగా మార్పుచేసి ప్రభుత్వం తెస్తే తెచ్చినట్లు – మార్పుచేయించేదాకా అన్ని పార్టీలలోని ప్రతిఒక్కరు కృషిచేయాలి. కాంగ్రెసు పార్టీలోనివారికి చెబుతున్నాను. 180 మంది ఉన్నారు. ఒక్కొక్క నియోజక వర్గానికి చెందినవారు Party Whipను బట్టి చేస్తున్నాం అనికాదు. దీనినిరద్దు చేయవలసిందని తీర్మానంచేయాలి. ఎందుకు ఈబిల్లును ఉపసంహరించుకోరు! హరిజన శాసన సభ్యులు ఉన్నారు. వారంతా పార్టీలో మ్రొక్కుబడి కోసం అన్యాయం అని మాటలాడి వోటింగు సమయంలో చేతులు ఎత్తడంకాదు. ఆంధ్ర ప్రజల భవిష్యత్తు ఈ బిల్లుమీద ఆధారపడి ఉన్నది. ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పిచేస్తున్న ఈ బిల్లును ఏ రూపంలోను pass కాకుండా చేయడానికి కాంగ్రెసు వారు పత్యేకించి పూనుకోవలసినదని విజ్ఞప్తి చేస్తూ ముగిస్తున్నాను.

*శ్రీ జె. వెంగళరావు (ఖమ్మం) :—అధ్యక్షా, ఈ బిల్లును నేను బల పరుస్తున్నాను. మంత్రిగారు బిల్లును ప్రవేశపెడుతూ అదనంగా పన్నులు ఎందుకు పెంచవలసివచ్చిందో చెప్పారు. పన్నులు పెంచడం న్యాయమని చెప్పడం కటువుగా కనపడుతుంది. వద్దనడం చాల తేలికే. ఇప్పుడే మన ప్రతిపక్ష నాయకులు మాటలాడారు. మనకు ప్రణాళికలో రు. 300 కోట్లు చాలదు. రు. 600 కోట్లపైన ఖర్చు పెట్టాలని రోజూ శాసనసభలో మాటలాడుతున్నాం. గ్రామాలతో సౌకర్యాలు కావాలని, ప్రాజెక్టులు కట్టించాలని రోడ్లు వేయించాలని

హాస్పిటల్సు కట్టించాలని ఎన్నో కోరికలు కోరుతున్నాం. మరి డబ్బు? పన్నులు వేయకూడదు! ఇప్పుడు సుందరయ్యగారు చేసిన ఉపన్యాస సారాంశము ఒక రూపాయికూడా పన్ను వేయకూడదని. పన్నులు వేయకుండా ఏరకంగా ప్రణాళికా కార్యక్రమాలు చేసుకోడం సాధ్యమనికూడా ఆలోచించాలని అడుగుతున్నాను. పన్ను వేయడం కాంగ్రెసు పార్టీకి బాధాకరమైన విషయం. రైతుల నెత్తిమీద బరువు వేయడం బాధాకరమైన విషయం. కాని మార్గం ఏమిటి? ఏరకంగా ప్రణాళిక విజయవంతంగా చేసుకోడానికి అవకాశమున్నది. పన్నులు వేయడాన్ని శ్రీ సుందరయ్యగారు ప్రజా వ్యతిరేకచర్యగా చిత్రించారు. పన్నులు వేయకుండా చేతులు ముడుచుకొని కూర్చొనడంవల్ల ప్రణాళికా కార్యక్రమం కుంటుపరచడం ప్రజా వ్యతిరేకచర్య కాదా అని అడుగుతున్నాను. భావి సంతానం బాగుకోసం గ్రామాలు అభివృద్ధి కావడానికి త్యాగాలు చేసి పన్నులు భరించక తప్పదు. బిల్లులో కొన్ని లోపాలు ఉండవచ్చు. జాయింటు సెలెక్టు కమిటీలో లోపాలు సవరించుకోవచ్చు. కాని ఈబిల్లే పనికిరాదని ఈ బిల్లు ప్రజా వ్యతిరేకమని, ఇది పాసుచేస్తే సత్యాగ్రహం చేస్తామని బెదిరించారు. ఎప్పుడైనా తప్పేవికావు ఈ బెదిరింపులు. ప్రణాళిక విజయవంతం కావాలంటే ఎన్నో పన్నులు వేసుకోవాలి.

(Smt. Roda Mistry in the Chair)

నిజంగా రైతుల ఒక్కరిమీద పడుతున్న మాట యదార్థం. మిగతా వర్గాలమీద కూడా పడక తప్పదు. పన్నులు వేయక తప్పదు. ప్రణాళిక అంటే అదే. మనది నైజాం ప్రభుత్వంవలె పోలీసు రాజ్యమైతే పరవా లేదు. తహసిల్దారులకు సబ్ ఇన్‌స్పెక్టర్లకు జీతం యిచ్చి law and order maintain చేసే కార్యక్రమం అయితే పరవాలేదు. కోరికలు విపరీతంగా ఉన్నాయి. గ్రామాలలో అనేకమైన సౌకర్యాలు కావాలి. ప్రణాళికలు పూర్తి చేసుకోడానికి డబ్బు ఎక్కడిది! నిన్న ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు చూస్తే ఇన్ని పన్నులు వేసినప్పటికీ యీ సంవత్సరం కొరత ఏర్పడింది. ఇరిగేషను తక్కువ. 3 పంచవర్ష ప్రణాళికలో క్రొత్తరోడ్ల నిర్మాణానికి డబ్బులేదు. ఈ సంవత్సరం పాఠశాలలకు డబ్బు లేదంటారు. పన్నులు భరించకుంటే ఎక్కడవేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు పరిస్థితి ఉంటుంది. భావిసంతానానికి మార్గం చూపించకుండా మెదలకుండా కూర్చొనడమేనా అని అడుగుతున్నాను. ప్రతిపక్షాలవారు దీనిని ప్రచార సాధనంగా ఉపయోగించరాదని మనవి చేస్తున్నాను. నిర్మాణాత్మకమైన సూచనలు చేయండి. బీదవారిపైన పడుతుందని సుందరయ్యగారు చెప్పారు. బీదవారి తాహతుకు సరిపడినంత బీదవారిమీద పడుతుంది. ధనవంతుల తాహతును బట్టి ధనవంతులమీద పడుతుంది. 1,500 రూపాయల ఆదాయం వచ్చేవారిని పన్నునుండి మినహాయించాలని చెప్పారు. అది ఒప్పుకొంటే ఒక రూపాయికూడా పన్ను రాదు. సేవింగ్సు నిర్ణయించే సమయంలో ఎకరానికి 400 రూపాయలు 500 రూపాయలు వస్తుంది. ఎక్కువ ఎకరాలు పెట్టవద్దని చెప్పారు. పన్ను వేసేటప్పుడు ఆదాయం చాల తక్కువ వస్తుందని Statistics చెబుతున్నాయి. నేను

కూడా రైతునే. నాకుకూడా వ్యవసాయముంది. దీని ప్రకారం నేనుకూడా పన్ను కట్టాలి. ఎప్పుడో 40 సంవత్సరాల క్రితం వేసిన పన్ను. అనేకమైన కోర్కెలున్నాయి. తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనంటూ కొంత మనం కూడ భరించకపోతే న్యాయంకాదు. ఆ భారాన్ని భరించకుండా దేశాన్ని ముందుకు తీసుకొని వెళ్ళలేము. ఈనాడు ప్రభుత్వం బీదవారిని బాగు చేయ డానికి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. నిర్బంధ ప్రాథమికవిద్య తల పెట్టారు. నిన్న ఆర్థిక మంత్రిగారు చెబుతూ తెలివిగల పిల్లలకు ఉచితంగా చదువు చెప్పించే కార్యక్రమం తీసుకొంటామన్నారు. మరి దీనికి డబ్బు ఎక్కడిదని అడుగుతున్నాను. అగ్ని ప్రమాదాలలో బాధపడినవారికి ఆస్థి నష్టపడినవారికి ప్రభుత్వం 30 రూపాయలు యిస్తున్నది. యింకా ఎక్కువగా యివ్వాలని అడిగారు. నిజమే, అడగడంలో దోషంలేదు. అడుగవలసిన హక్కు ఉంది. ప్రభుత్వం ఎక్కువ చేయవలసిన బాధ్యత ఉంది. ఇవన్నీ కోరుతున్నప్పుడు పన్నులు యివ్వడానికి తయారుగా ఉండాలి.

ప్రభుత్వము చేసే ప్రతి కార్యక్రమానికి వ్యతిరేకముగా వుండాలనే ఉద్దేశము సరియైనదికాదు. రెండు classifications తో taxes హెచ్చించడానికి నిర్ణయించాము అని రెవెన్యూ మంత్రిగారు చెప్పారు. ప్రతిపక్షమువారు పత్రికల్లో వ్రాస్తున్న వ్యాసాలు బజార్లలో ఇస్తున్న ఉపన్యాసాలు విన్నాము. cent percent పన్నులు పెరిగిపోతున్నాయనే భయాందోళనలు కల్గిస్తున్నారు. దీనిలో ఇదివరకు వున్న surcharges లేవు. ఇదివరకు commercial taxes లేవు. cent percent పెంచుతున్నామనే భావం కల్గినపుడు కనిష్ట గరిష్ట పరిమితులు పెట్టారు. రెండవ శ్రేణికి చెందిన భూములకు 9 రూపాయలకు తక్కువ కాకుండాను, 15 రూపాయలకు ఎక్కువ కాకుండాను పన్ను వుండాలని అన్నారు. కృష్ణా, గోదావరి డెల్టాలలోను, ఇంకా మంచినీటి వసతులు వున్నవాటికి రు. 28/- లు వరకు వుండవచ్చుననే వాదన వుంది. సాలీనా ఎకరానికి చెరుకుపంటమీద 7, 8 వందల రూపాయలు ఆదాయము తీసే వారు రు. 30 పన్ను కట్టకపోతే ఏమి లాభము ? తాత్కాలికముగా రైతులకు కొంచెము కష్టము కల్గించవచ్చు. రైతులకు సంతోషాన్ని కల్గించేదానిని ఈవేళ ఎవరు వద్దు అని అంటారో చెప్పండి. కొంతకాలము తరువాత నిజాన్ని వారే గుర్తిస్తారనే విశ్వాసము నాకు ఉన్నది. ప్రభుత్వము తీసుకొన్న ధనాన్ని రైతుల క్షేమముకోసము, గ్రామాల పురోభివృద్ధి కోసము ఖర్చు పెడుతున్నారేతప్ప దుర్వినియోగము కావడము లేదు. కాంగ్రెసువారు మోసము చేశారు. ఎన్నికల ముందు చెప్పలేదు. ఎన్నికలు అయినతరువాత ఈ taxes వేశారని కొన్ని పత్రికల్లో ప్రకటనలు చూశాము. మనము ఏమీ మోసము చేయలేదు. మోసము చేయ వలసిన అవసరంలేదు. మూడవ పంచవర్ష ప్రణాళికను ప్రకటించుకొన్నాము. ఇన్ని కోట్లు రూపాయలు ఖర్చు పెడతామని ఇన్నికోట్ల రూపాయలు taxes వేస్తామని ఆనాడే నిర్ణయము చేశాము. ఇది ఎవరిమీద వేయాలి, ఏ రకముగా వేయాలనేది నిర్ణయించలేపోయినా ఏదో విధముగా రైతులు కొంత, ఇతరులు కొంత భరించక తప్పదని నిర్ణయము జరిగింది. అతిదుశ్చేత రైతులను మోసముచేసి డబ్బు తీసుకొని

ప్రభుత్వము ఏదో చేస్తుందని అనుకోవలసిన పని లేదు. రైతులను పీడించాలని దీని ఉద్దేశము కాదు. నిర్మాణాత్మకముగా ఆలోచించాలని ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను. రు. 300 కోట్లుకాదు రు. 600 కోట్లు వ్యయం కావాలని అడుగుతున్నారు. ఈ డబ్బు అంతా ఎక్కడనుంచి వస్తుంది? ఇప్పుడే సుందరయ్యగారు చెప్పారు, ఇక్కడ ఒక్క రూపాయి పన్ను లేకుండా అంతా కేంద్రమే భరించాలని అన్నారు. కేంద్రముయొక్క పన్నులనుంచి ఎక్కువ వాటా రావాలని అన్నారు, అది సాధ్యమా అని అడుగుతున్నాను. కాని పనికోసము ఇవాళ మనము ఉపన్యాసము చెపితే ఎట్లా సాధ్యమవుతుంది. మనదగ్గరవున్న శక్తిని, అధికారాన్ని వినియోగించుకొని చేతనయినంతవరకు రైతులమీద ఎక్కువ భారం పడకుండా చూసుకొంటూ, అన్ని వర్గాలవారినుంచి వసూలు చేసుకొంటూ ప్రణాళికా కార్యక్రమాలను విజయవంతము చేసుకోవలసిన అవసరము వుంది. ఏవయినా లోపాలుంటే సెలక్టు కమిటీలో సవరించుకోవచ్చుగాని "ఇది ప్రజా వ్యతిరేక బిల్లు. ఇది కనుక pass చేస్తే సత్యాగ్రహం చేస్తాము. గవర్నమెంటును అదిరిస్తాము, బెదిరిస్తాము అంటే" ఊడిపోయే ముక్కు ఎంతకాలము వుంటుంది అని అడుగుతున్నాను? ప్రణాళికా కార్యక్రమాలు చేయాలని అనుకొన్నపుడు ఇలాంటివి ఎదుర్కొనక తప్పదు. కాబట్టి సరియైన దృక్పథాన్ని అలవర్చుకోవాలని, దీనిని ప్రచార సాధనముగా తీసుకొని కాంగ్రెసుకు వ్యతిరేకముగా, ప్రభుత్వానికి వ్యతిరేకముగా ఉపన్యాసాలు ఇవ్వడానికి ఉపయోగిస్తుందని అనుకోవద్దని, అలా చేయవద్దని సవినయముగా మనవి చేస్తున్నాను. ఎవరయినా బాధ్యతలో వున్నపుడు ఇలా చెయ్యక తప్పదు. అందుచేత ప్రజానీకములో మంచి వాతావరణము కల్గించండి. ప్రభుత్వము చేసేపని చెడ్డదికాదు. 5 కోట్లు పన్నులవల్ల వసూలుచేసి 50 కోట్ల రూపాయలు అదనముగా ప్రణాళికా కార్యక్రమాలకు ఖర్చు పెట్టడానికి పూనుకొంటుంది. ఇంత చేసినప్పటికి మనకు కావలసిన కార్యక్రమాలు ఎన్నో కుంటుపడుతున్నవి. దీనిని సాకుగా తీసుకొని ప్రచార సాధనముగా ఉపయోగించకండి. ఇప్పుడు ఇతర కార్యక్రమాలు లేవుకాబట్టి ఈ కార్యక్రమము తీసుకొంటే సరిపోతుందని అనుకోవద్దు. ప్రణాళికా కార్యక్రమాలకు డబ్బు రాబట్టడానికి హృదయపూర్వకముగా కృషి చేయాలని మనవి చేస్తూ శలవు తీసుకొంటున్నాను.

श्री. रामचन्द्रराव देशपांडे (नारायाणखेड) :— अध्यक्ष महोदय। आज हमारे सामने मालगुजारी को अधिक करने का विधयक है । उसके संबंध में कुछ कहनेके पूर्व मैं आपके सामने प्रोफेसर शेनाओ के कुछ विचार रखना चाहता हूं जो कि एक अर्थ-शास्त्रज्ञ हैं । क्योंकि माननीय मंत्रीजी ने कहा है कि हमें कर लगाना अवश्यक होता है । हमारे प्लान्स को आगे ले जाने और दूसरे कओ काम करने के लिये कर लगाना आवश्यक है । कांग्रेस के कओ सदस्यों ने भी कहा कि यदि हमें नओ नओ चीजें करना है तो हमें हर किस्म के कर लगाना जरूरी है । लेकिन मैं आपको बतलाना चाहता हूं कि यह टेक्जेशन की पालिसी कैसी होनी चाहिये । इसके संबंध में यह कहा गया है कि To think that taxation gives economic development and social justice is a delusion and a share.

इस लिये मैं यह अर्ज करूंगा इस पर भी विचार करें। यह बिल १९६० में तैयार होचुका था। लेकिन खेद की बात है क आज इस पर विचार होरहा है, जब कि आम चुनाव होचुके हैं। यदि यह बिल इससे पहले ही आया होता तो मैं समझता हूं कि यहां आज कांग्रेसके सदस्यों की यह संख्या नहीं होती जो आज हम यहां देख रहे हैं या यह कि यहाँ आज कुछ और ही चित्र होता। इसमें यह कहा गया है कि "It is a shame". हमारे मतदाताओं से पहले ही यह नहीं कहा गया कि तुम पर इस तरह से कर बढाया जायेगा। जो किसान हैं उन से यह नहीं कहा गया कि तुम्हारे लगान में दोगुना तिगना इजाफा किया जायेगा। यदि यह बात उन्हें पहले ही बतला दी जाती तो शायद आज कोओी और ही चित्र हमारे सामने होता। आज कांग्रेस जो यह समझती है कि हम ओवर वेलमिंग मेजारिटी में हैं शायद यह बात न होने पाती। बहुत से कांग्रेसी सदस्यों ने कहा कि हम इस बिल को एक प्रोपगंडे का साधन बना रहे हैं और हम इसपर रचनात्मक ढंग से विचार नहीं कर रहे हैं। आप यह कहते हैं कि हमको अपने प्लान्स पूरा करने के लिये और अपने कामों को आगे बढाने के लिये पैसे की जरूरत है। पैसा पैदा करने का यह मतलब नहीं कि आप इस प्रकार टेक्सेस बढाते जायें। इसके लिये भी कुछ सिद्धान्त होते हैं। इस बारे में भी मै प्रोफेसर शेनाओी के कथन का कुछ अंश आपके सामने रखना चाहता हूं। वे यह कहते हैं कि If we desire accelerated economic growth and social justice, fiscal policy should aim at a minimum taxation and give priority to the reduction of indirect taxation which hits the poorest society of the community. इसमें शक नहीं कि हमारे प्लान्स के लिये और हमारे हित के लिये पैसे की आवश्यकता है। पैसा पैदा करने के लिये यह भी आवश्यक है हम टेक्स लगायें। किन्तु इसका यह अर्थ नहीं कि इस से हमारा अर्थस्थर ही पूरी तरह से तोड दिया जाये The State must tax but not slaughter the people. हमारे सामन जो विधयक आया वह किस प्रकार आया है। इसके कुछ अलग अलग अंश हमारे सामने हैं। इस बिल के तीन चार कारण बतालाये गये हैं। एक तो यह कि हमारे पास जो धारायें हैं वे ३०,४० वर्ष पूर्व की हैं उस समय भूमी से जो आमदनी थी उसका आज की आमदनी से कोओी संबंध नहीं है। फिर यह भी कहा गया है कि आज भूमि की कीमतें अधिक होगई हैं। इस लिये सरकार के लिये भी यह आवश्यक होजाता है कि वह भी भूमि से कुछ और अधिक आमदनी प्राप्त करें। साथ ही साथ हमारे वित्त मंत्रीजी अपनी बजेट स्पीच में यह भी कहते हैं कि इस समय भूमि पर अलग अलग कर हैं, किसान को यह अलग अलग टेक्स देने मे और अुसका हिसाब बताने मे बडी कठनाओी होती है इस लिये उसको सुविधा देने के लिये इन टेक्सेस को एक करना जरूरी है। लेकिन जब अैसा किया जाता है तो उस बेचारे किसान का टेक्स १०० प्रतिशत बढादिया जाता है। और जैसा कि श्री. पी. सुन्दरैयाजी ने सविस्तार बताया हम यह देख रहे हैं कि भूमि पर ही अधिक से अधिक भार डालने के लिये हमारे सामने विधयक आते जारहे हैं। हर प्रकार का भार भूमि पर ही पड रहा है। हमारे समाज में कओी और प्रकार के लोग हैं कओी बंगले रखने वाले लोग हैं। बडी बडी आमदनी रखने वाले लोग हैं। कओी बेंक बेलेन्स रखने वाले लोग हैं। अैसा क्यों नहीं कया जाता कि आप दस हजार से ज्यादा रकम रखने वालोंपर टेक्स लगायें। आप यह विधान पास करसक्

हैं कि कसीके पास दो मकानों से अधिक न रहें यदि उस से अधिक रहें तो आप विधान द्वारा उसपर प्रतिबन्ध लगा सकते हैं। लेकिन ऐसा सुझाव तो हमारे सामने नहीं आता। केवल भूमि पर ही आये दिन बार बढता जाता है। हम देख रहे हैं कि हमारे पास सीलिंग बिल आ रहा है जिसमें यह कहा गया है कि इतनी से अधिक भूमि किसी के पास न रहे। इसके बाद यह एडीशनल लेन्ड रेवेन्यु एसेसमेंट बिल सभा के सामने आता है जिसके द्वारा लेन्ड रेवेन्यु १०० प्रतिशत बढाया जाता है और कहीं तो इस से भी अधिक बढाया जाता है।

इस बिल के संबंध में यह कहा जाता है कि इसको बनाने में अनंत रामन कमेटी की सिफारिशों को सामने रखा गया है। यह कहा जाता है कि तेलंगाना मे जो अलग अलग धारायें हैं उनको एक करने के लिये इस कमेटी ने जो सिफारिश की है उसके अनुसार यह बिल लाया गया है। लेकिन इस रिपोर्ट के भाग २ में पृष्ठ ५०८ पर यह साफ साफ बतलाया गया है कि A comparison of the reduced wet assessment in Andhra and Telangana reveals that the rates of assessment in Telangana are higher even though the yields are lower.

अनन्तरामण कमेटी ने यह कहा है कि हमारे पास उत्पन्न अधिक नहीं है। आंध्र की पैदावार को सामने रखें तो हमारी पैदावार बहुत कम है। इसके अतिरिक्त तेलंगाना प्रान्त में एक्सजागीर एरियाज हैं, पाएगाहे हैं, सरफखास का एरिया है। जहां धारायें अधिक हैं। कुछ एरियाज में इनसे भी अधिक कर हैं। खुद संमाननीय मंत्रीजी ने कहा कि मेदक जिले में १८,१९ रुपये धारा की भी भूमि हैं। अनंतरामण कमेटी ने भी इस बात को माना है कि हमारे पास रेट्स बहुत अधिक हैं। फिर मैं कोई कारण नहीं समझता कि इन रेट्स को हम और बढाते जायें। मैं यह बतलादेना चाहता हूं तेलंगाना एरिया मे जागिर एरियाज और सरफखास से तुलना की दृष्टिसे भी धारायें अधिक हैं। इसपर काफी एजीटेशनके बाद वहां कुछ बर-आईंदगी का अमल हुआ था। यानी postponement of a part of land revenue हुआ था जो २५ प्रतिशत की हद तक था। सरकार एक तरफ तो यह जागीर एरियाज सरफ खास एरियाज को सामने रखते हुऐ बराइन्दगी का अमल करती है और दूसरी तरफ हम देखते हैं कि रेवेन्यु को इस प्रकार दोगुना और तिगना बढाने के लिये इस तरह के विधयक हमारे सामने लाये जाते हैं। यह समझ में आने वाली बात नहीं। जहां धारा १८ रुपये है वह २८ रुपये या २० रुपये हो जायेगा। इसके लिये यह भी कहाजाता है कि जमीन की कीमतें बढ गई हैं। इस संबंध में भी मैं यह कहना चाहता हूं कि जमीन की कीमतें नहीं बढी हैं। बात यह है कि हमारे देहातों मे रहने वाले अपना पैसा बेंकों में रखने या उससे घर बनाने की बजाये उसी पैसे से भूमि पर लगाना ज्यादा सुरक्षित समझते हैं। इस प्रकार जमीनोंकी खरीदियां हो रही हैं जिसको यह समझा जा रहा है कि जमीन की कीमत बढगई है यह सही नहीं है।

यह भी कहा गया है कि जमीनों से ज्यादा उत्पन्न हो रहा है और उसका २० प्रतिशत सरकार को मिलना चाहिये। लेकिन कास्ट आफ कलटिवेशन में कितना इजाफा हुआ है उसका भी कोई प्रमाण अनन्तरामण कमेटी में नहीं मिलता। मैं खुद एक काश्तकार हूं

मेरे पास कुछ जमीन है और मैं उस पर खेतीबाड़ी करता हूं। और यहां के दूसरे माननीय सदस्यों का भी अनुभव है कि आज कास्ट आफ कल्टिवेशन में ४०० प्रतिशत का इजाफा हुआ है। मैं आपको बताना चाहता हूं कि १९५० या १९५१ में एक खेत मजदूर सालना १०० या १५० रुपये वेतन पर मिल जाता था। अब १९६२ में वही खेत मजदूर मेदक जिले में ४०० यह ४५० रुपये सालाना वेतन पर मिलता है। हाउस इसपर विचार कर सकता है कि इस तरह अब में साढे चार गुना या पांच गुना इजाफा हुआ है। इस तरह कास्ट आफ कल्टिवेशन बढता जारहा है। केवल यह कहदेना कि आमदनी में इजाफा होगया है इसलिए हम टेक्स भी बढादेंगे यह किसी तरह से भी उचित नहीं है। संमाननीय वित्तमंत्री जी ने अपने वित्तीय बजेट स्पीच में पृष्ठ ३१ पर यह कहा है कि—

There has been a complaint that lands are subjected to levy of multiple taxes by various special enactments, leading to confusion in the computation of the total land revenue a ryot has to pay, and that it would be fair and less complicated and easily intelligible to the ryot if the tax is levied in lumpsum by a single Act.

यह कहा जाता है कि हम बहुत से टेक्सेस रखने की बजाये एक ही टेक्स लगायेंगे। इस संबंध में मैं यह बात हाउस के सामने लाना चाहता हूं कि पहले लेंडरेवेन्यु के साथ एक रुपये पर दो आने लोकल फन्ड लिया जाता था जिसको बाद में पांच आने कर दिया गया। अब जबकि आप तमाम टेक्सेस को कनसालिडेट कर रहे हैं तो मैं यह मालूम करना चाहता हूं कि क्या यह पांच आने भी उसी में शरीक रहेंगे। इस बिल में तो यह बात नहीं बतलाई गई है जिसका यह अर्थ होता है कि यह ५ आने लोकल फन्ड उसी प्रकार बाकी रहेगा। फिर आपके कनसालिडेट करने का क्या मतलब होता है। क्योंकि कुछ टेक्स वैसे के वैसे ही रह जायेंगे जिन्हें किसान को अदा करना होगा। यह आपके कनसालिडेशन का उद्देश्य कहां पूरा हुआ। मैं हाउस से कहूंगा कि वह इस बात पर विचार करें।

कास्ट आफ कल्टिवेशन के संबन्ध में मैं अेक और बात हाउस के सामने लाना चाहता हूं। वह यह कि फसल पर किसान का साल भर में खर्च तो होता ही है। लेकिन जब फसल कटती है तो उसमें से बहुत से रोजगारी मजदूरों को तकसीम में चला जाता है। इन तमाम चीजों पर विचार न करते हुअे केवल यह कहदेना कि आमदनी बढी है यह ठीक नहीं है। यदि यह विधेयक महाराजाओं के सामने रखाजाये या इसपर पबलिक ओपीनियन लीजाये तो मैं समझता हूं कि कोअी भी इसकी ताअीद नहीं करेगा। मैं इस विधेयक का व्यक्तिश: और अपने दल की ओर से विरोध करता हूं। और आशा करता हूं कि इस विधेयक का न केवल सभा में विरोध किया जायेगा बल्कि इस हाउस से बाहेर भी इसपर पूरा पूरा विरोध किया जायेगा। इस बात पर अधिकारी पार्टी को विचार करना चाहिये।

इस विधेयक पर सेकन्ड रीडिंग के समय मैं अपने यह विचार प्रकट करता हूं।

(*Mr. Speaker in the Chair.*)

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు:— అధ్యక్షా, పట్టణ ప్రాంతం నుండి ఎన్నుకోబడిన నేను గ్రామసీమలలో పనిచేసి ఆహారధాన్యాలు, ముడి పదార్థాలు పండించే రైతాంగంమీద పన్ను విధించే ఈ బిల్లును సమర్థించడం కొంత విడ్డూరంగాను సాహసంగానుకూడ తోచవచ్చు. ఐనప్పటికి దేశక్షేమం దృష్టిలో పెట్టుకొని ప్రతిపక్షంకూడ అంగీకరించినట్టి పంచవర్ష ప్రణాళికలను జయప్రదం చేయుటకు, సుందరయ్యగారు వర్ణించినట్టి తలసరి ఆహారమును ఇతర నాగరిక దేశాలలో మాదిరి రెండువేల క్యాలరీస్‌నుండి ఐదువేలకు అధికం చేయాలన్ననూ పన్నులను వేయకతప్పదు. కేంద్రం పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టినప్పటినుండి అటు పార్లమెంటులో, ఇటు అసెంబ్లీల లోనూ ఒక్క స్వతంత్రపార్టీ మినహా అన్ని ప్రతిపక్షాలుకూడ ప్లానింగు సిద్ధాంతాన్ని స్థూలంగా ఆమోదించిన విషయం నేను జ్ఞాపకం చేయనవసరంలేదు. మనకు రెండు ప్రధాన రంగాలు ఉన్నవి. (1) పారిశ్రామికరంగం (2) వ్యవసాయ రంగం. పారిశ్రామికరంగంమీద ఇంతవరకూ ఎన్నెన్నో పన్నులు పడినవి. మన జాతీయాదాయంలో దాదాపు సగంవరకు పారిశ్రామికరంగంనుండే ఒనగూరుచున్నది. బస్తీలలో పన్నులవిధింపు చాలా తక్కువగా ఉన్నదని ప్రతిపక్షనాయకులు చెప్పారు. వారు దేనిని ఆధారంచేసుకుని చెప్పారో నాకు అర్థం కావడంలేదు. ఈరోజున వేస్తున్న పన్నులలో అధికభాగం బస్తీలమీదే పడుతున్నది. Corporation tax, Income tax, Wealth tax, Death duty వగైరా గురించి ఏ కరువుపెట్టి సభ్యుల సమయాన్ని వ్యయపరచదలచుకోలేదు. బస్తీ ప్రజలమీద పడిన పన్నులభారం దాదాపు saturation point కు వచ్చినదనే విషయాన్ని అదృష్టవశాత్తు మన ప్రభుత్వం గుర్తించి రెండవ అంగమైన వ్యవసాయరంగంవైపు మరల్చడం చాలా సమర్థనీయంగా ఉన్నది. ప్రతిపక్ష నాయకులు చేసిన దీర్ఘోపన్యాసమును నేను చాలా జాగ్రత్తగా విన్నాను. తగు జాగ్రత్తగా ఆలోచించినమీదట అది కేవలం ఒక stock mixture గానే ఉన్నదని చెప్పవలసివచ్చినందుకు క్షమించాలి. అందులో క్రొత్త ఏమీ నాకు గోచరం కాలేదు.

శ్రీ పి. సుందరయ్య:—అది stock mixture అనే అనుకోండి. ఐతే దానిని నేను సృష్టించలేదు. 1880 సం॥ నుండి కాంగ్రెసు దేశంకోసం చెప్పినదే. ఆ mixture ను తీసుకోమని మాత్రమే చెప్పాను.

డా. టి. వి. యస్. చలపతిరావు:—వారు చాలావరకు పాతవిషయాలనే చెప్పారు. ఐతే 15 వందల రూ॥ల ఆదాయం వచ్చేవారికి తప్ప మిగతా వారందరిమీద ఒక slab system ప్రకారం పన్నులు వేసిన బాగుంటుందని ఒక క్రొత్తసూచన చేశారు. కాని రు. 1,500 లకు పైబడి ఆదాయం వచ్చే కుటుంబాలు పట్టణాలలోగాని, గ్రామసీమలలోగాని ఎన్ని ఉన్నాయి? ఆ విధంగా వారి సూచనను ఆమోదించిన ఇప్పుడు ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం ఉద్దేశిస్తున్న ఐదుకోట్ల ఆదాయం వస్తుందా? ఇన్ని statistics తయారుచేసినవారు

ఈ విషయంలోగూడ తయారుచేసిఉంటే దానినిగురించి ఆలోచించుటకు అవకాశముండేది. వారు కరాచి కాంగ్రెసునుండి ఫైజ్‌పూర్ కాంగ్రెసు వరకు తీర్మానాలను quote చేశారు. కాని అదే కాంగ్రెసు ఆమోదించిన prohibition తీర్మానం వచ్చేటప్పటికి దానిని రద్దుచేయండి అని ఎలా అంటున్నారో దురూహ్యం. ఈవిధంగా మాట్లాడుట పరస్పర విరుద్ధం కాదా? అదియూగాక ప్రజలు ఈ కొత్త పన్నుల విధానాన్ని ఆమోదించబట్టే ఈనాడు అధికారవర్గంలో ఇంతమంది ఉండుటకు అవకాశమేర్పడిందని ప్రత్యేకంగా మనవి చేయవలసిన అవసరంలేదు. మూడవ పంచవర్ష ప్రణాళికలో 11 వేల కోట్ల రూ॥లు దేశం మొత్తంమీద పెట్టుబడి పెట్టవలసి ఉంటుందనీ, అందులో రు. 240 కోట్లు క్రొత్త పన్నులద్వారా రాబట్టవలసి ఉంటుందని గత సంవత్సరం ఎన్నికల పూర్వంనుండి కూడ బ్రహ్మాండమైన ప్రచారం జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే కాబట్టి ఓటర్లందరూ ముఖ్యంగా గ్రామసీమలలోనివారు ఈ విషయాన్ని తెలుసుకునే అధిక సంఖ్యలో ఎన్నుకున్నందున వారిని betray చేయడమనికాని, రైతులనెత్తిన పెద్ద భారం వేయడమనిగాని అనడం సమంజసమూ కాదు, వాస్తవ పరిస్థితులకు అనుగుణమూ కాదు.

Scientific world లో అగ్రతాంబూలం సంపాదించిన సోవియట్ రష్యా తన మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలలో (1928 నుండి 1938 వరకు) తన జాతీయ ఆదాయంలో నూటికి దాదాపు 25 నుండి 33½ వంతులు పెట్టుబడి పెట్టివారి ఆర్థిక స్థోమతును పెంచుకున్నట్లు చరిత్రవల్ల మనకు తెలుస్తున్నది. మనం మొదటి పంచవర్ష ప్రణాళికలో మన జాతీయ ఆదాయంలో నూటికి ఐదు వంతులు, రెండవ దానిలో నూటికి ఏడు వంతులు మాత్రమే పెట్టుబడి పెట్టాము. మూడవ పంచవర్ష ప్రణాళిక అమలు జరిగినచో నూటికి 11 వంతుల వరకు పెరుగుటకు అవకాశమున్నది. ఈనాడు ఆర్థికంగా చాలా ముందంజవేసి ఆఖరుకు చంద్రుని దగ్గరకు మానవున్ని పంపించుటకు వస్తు సామగ్రిని తయారుచేసిన దేశాలు ఆర్థికంగా ఏ విధంగా ఉన్నవో, వారికి మనం ఎంత దూరంగా ఉన్నామో జ్ఞాపకం చేసుకొనుట అవసరం అని ప్రతిపక్షానికి, ప్రతిపక్ష నాయకులకు మనవి చేస్తున్నాను. ప్లానింగును వ్యతిరేకించేవారు కేవలం ఒక్క స్వతంత్రపార్టీవారే. వారి నమ్మకాల ప్రకారం వారు అలా అనుకుంటున్నారు. అందులో తప్పేమీలేదు. ప్రజల దగ్గరినుండి అధికోత్పత్తిద్వారా వచ్చే డబ్బు అంతా వారికి అవసరమైన ప్రజాభ్యుదయ కార్యక్రమాలకు వారే invest చేయాలనే వాదన కొన్ని సిద్ధాంతాల ప్రకారం అంగీకరించవలసిందే. గాంధీజీ చెప్పిన trustee సిద్ధాంతమును గూడ స్వతంత్రపార్టీవారు బలపరుస్తున్నారని వింటున్నాను. ఆ సిద్ధాంతం ఈ కలియుగంలో అమలుచేయుటకు సాధ్యమౌతుందా? ఆ సిద్ధాంతమును బలపరిచే వారు, అమలుచేయాలని కోరేవారు ఆచరణలో వారు అనుసరిస్తున్నారా? అందువల్ల ఈ పన్నుల వ్యతిరేకమనేది క్రొత్తదికాదు. అన్నితెగలవారు ఏ క్రొత్త పన్నులు వేయాలన్నా వ్యతిరేకమే. అది మానవ స్వభావంలో ఇమిడిపోయింది. కాని సిద్ధాంతరీత్యా మనదేశాన్ని ప్రణాళికలద్వారా ఆర్థికంగా ముందుకు తీసుక వెళ్ళాలని అంగీకరించిన పార్టీల బాధ్యత ఏమిటి? ఏదో పన్నులు వేస్తున్నారు

కదాయని దానిని అవకాశంగా తీసుకుని ప్రజలను రెచ్చగొట్టుటవల్ల మనకు **constructive** గా కలిసివచ్చేది ఏమైన ఉన్నదా అని అంతా ఆలోచించాలి. **Taxation is the bitterest of bitterest pills** అని అంటారు. ఎంత **bitterest** అయినా వ్యాధి వచ్చినప్పుడు మ్రింగుతారా లేదా ? డాక్టర్లే మ్రింగుతారు కాబట్టి ఇతరుల సంగతి చెప్పనక్కరలేదు. కమ్మని రోగాలు, తియ్యని మందులు ఈ ప్రపంచంలో సాధ్యమయ్యేవికావు. కాబట్టి యిష్టంలేకున్నా దేశ క్షేమం కోసం కొన్ని అదనపు పన్నుల భారం మోయవలసిందే. ఇంతవరకు పారిశ్రామిక వాదుల మీద పన్నుల భారం బాగా వేశారు. జమీందారీలను రద్దు చేశారు. పెద్ద పెద్ద రైతులమీద ఈ భారాన్ని వేయాలని ప్రతిపక్ష నాయకులు అంటున్నారు. కాని వారెవరో సూచించినచో బాగుండేది. పెద్ద పెద్ద రైతులు భూకమతాలను పరిమితం చేయడంవల్ల రద్దయిపోయారు. వారు తమ భూములను ఎవరిపేర ట్రాన్సఫర్ చేయించుకున్నా ఇప్పుడు మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు ప్రకారం అదనపు పన్నును తప్పించుకొనుటకు తప్పుతుందా అని నా సందేహమును తీర్చుకొనుటకు అడుగుతున్నాను. తాతాచార్యులవారి ముద్ర భుజంమీద తప్పినా వీపుమీద తప్పదు అనే సామెత ఉన్నది. తరువాత 1,500, 2,000 వేల రూపాయలు అయివేజు వచ్చే వారిపై అధిక పన్నులు వేయుట గురించి చెప్పారు. రూ. 15 వందలు రూ. 2 వేలు వస్తాయని ఎలాగు నిర్ణయించడం ? బస్తా వడ్లు, బస్తా జొన్నలకు ఈ రోజున ఉండే రేటు రేపు ఉండకపోవచ్చు. ముఖ్యంగా రెవిన్యూ మంత్రిగారికి మనవిచేసేది ఏమంటే, 5 ఎకరాలు, లోపుగల రైతులమీద అదనపు భారం పడకుండా చూడమని ; అటువంటి భారమేమైన వారిమీద పడితే, వారికి కష్టమవుతుందని, అట్టి కష్టము వారికి కల్గించవద్దని కోరుతున్నాను. రైతుయొక్క ఆదాయం పెరిగినదన్న సంగతిని రైతులే ఒప్పుకొన్నారు. 1890 నుంచి స్థూలంగా చూస్తే ఉత్పత్తి ఎక్కువ అయింది. ఉత్పత్తి పెరుగలేదని ప్రతిపక్ష నాయకులు అన్నారు. అది సరికాదని మనవి చేస్తున్నాను. ఇదివరలో 5 బస్తాలు పండుతే, యిప్పుడు 10, 20 బస్తాలు పండుతున్నది. సహకార సంఘాల ద్వారా ఎరువులు సప్లయి చేయించడం వల్ల, యింకా అనేక ఆధునిక పద్ధతులు అవలంభించడం వల్ల ఉత్పత్తి అధికమైనది. ఈ విషయాన్ని సర్వే సర్వత్రా అందరూ ఒప్పుకొంటున్నారు. చిన్న చిన్న రైతుల పరిస్థితి దుర్భరంగా ఉన్నట్లయితే స్వచ్ఛంద సహకార వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేసుకొని, ప్రభుత్వ సహాయం పొంద వచ్చును. అటువంటి సంఘాలలో రైతులను చేర్చడానికి ప్రోత్సహించ వలసినదిగా కోరుతున్నాను. 5 ఎకరాలు, అంతకంటె తక్కువ భూవసతిగల రైతులు, స్వచ్ఛంద సహకార వ్యవసాయ క్షేత్రాలలో చేరినట్లయితే, వారికి ప్రోత్సాహకారిగా, యిప్పుడు ఉన్నటువంటి పన్నులను రద్దు చేసినట్లయితే బాగుంటుందని, నేను అభిప్రాయ పడుతున్నాను. ఆ విధంగా. చేసినట్లయితే సహకార వ్యవసాయ క్షేత్రాలను ప్రోత్సహించినట్లు అవుతుంది. ఇక పది ఎకరాలు, అంతకుపైన ఉన్నవారి గురించి చెప్పారు. ఈ పది ఎకరాల వారికి ఇప్పుడు ఉన్నటువంటి పన్నునే ఉంచి, ఆ పై బడిన వారి

యొక్క పరిస్థితులు ఏ విధముగా ఉన్నవో విచారించి తెలుసుకొంటే బాగుంటుంది అందుచేత యిప్పుడు పెంచినటువంటి పన్నులు భరించడానికి రైతుకు స్థోమతు ఉన్నదో తెలుసుకోనడానికి ఒక విచారణ సంఘాన్ని వేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

Mr. Speaker:—I now adjourn the House to meet again at 4-30 p. m. in the afternoon.

1-23 p. m. The House then adjourned till Half past Four of the clock. 4-00 p. m.

(The House re-assembled at Half past Four of the clock).

(*Mr. Speaker in the chair.*)

Mr. Speake:—We shall now resume discussion on the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (నరసంపేట):— అధ్యక్షా ఈ ల్యాండు రెవిన్యూ ఎడిషనల్ ఎసిస్‌మెంట్ బిల్లు ప్రభుత్వం ఏ రూపములో అయితే ప్రకటించిందో దానిని చూచిన తదుపరి (అసలు అది ఎంత దారుణంగా వుందంటే) దానివల్ల రైతాంగం మీద చాలా పెద్ద భారము పడబోతున్నదని తెలుస్తుంది. సరే, ఈ బిల్లు వల్ల వచ్చే దుష్ఫలితాలు ఏమిటి? ఏ రకంగా భూములపై పన్నులు విపరీతంగా పడబోతూ వున్నాయి? తదుపరి బిల్లు యొక్క objects and reasons కున్నూ వాస్తవ పరిస్థితులకున్నూ ఎంత దూరము వున్నవి మొదలైన విషయాలను ప్రతిపక్ష నాయకులైన శ్రీ సుందరయ్యగారు యిది వరకే వివరించారు. అసలు యీ బిల్లు యీ పరిస్థితులలో తీసుకొని రావడము ఏ మాత్రము సమంజసంగా లేదని వారు లెక్కలతో సహా తీవ్రంగా ఖండించారు. బిల్లు యొక్క objects and reasons చూచినట్లయితే ముఖ్యముగా మనకు తెలిసే విషయాలు ఏమంటే, యిప్పుడు అమలులో వున్న భూమిశిస్తు ఎసెస్‌మెంటు 30-40 సంవత్సరముల క్రితము జరిగినవనీ, యీ 30-40 సంవత్సరములలో చాలా మార్పులు వచ్చినవనీ, అందుచేత యిప్పుడు యీ ఎసెస్‌మెంటును పునరాలోచించ బడుతోందని మొదటి reason గా పేర్కొన బడింది. ప్రభుత్వము ఏమి చెప్పుతోందంటే భూమియొక్క విలువ పెరిగిందని, భూములపై వచ్చె రాబడికాక ఆదాయము కూడా పెరిగిందని తద్వారా ప్రతి రైతు యొక్క ఆదాయం కూడా పెరిగిందని, గాని యిక్కడ మనము ఒక సంగతిని గుర్తుకు తెచ్చుకోవలసి వుంటుంది. 30 సం॥ లేక 40 సం॥ల క్రితము జరిగిన యీ revenue assessment అప్పటి పరిస్థితులకు అవాస్తవికముగాను, చాలా అధికముగాను వుండెను అని వేరే చెప్పనక్కర లేదు. అప్పుడు యింత హెచ్చు శిస్తులను రైతులు భరించ లేక,- ప్రభుత్వమునకు చెల్లించలేక—రైతులు తమ భూములను వదలుకొనిన సంగతి మనకందరికి తెలిసిన విషయమే. యిప్పుడు మంత్రివర్గ సభ్యులుగా వున్నవారికి కూడా యీ విషయం తెలుసును. ముఖ్యముగా తెలంగాణా ప్రాంతంలో చాలా మంది రైతులు భూమిశిస్తులు చెల్లించలేక భూములను వదలి పెట్టితే పెద్ద కుటుంబాలవారు రివెన్యూ అధికార్లను లోబరచుకొని,

చిన్న రైతులు దున్నికొనే తాహతు లేక వదలివేసిన యీ భూముల పట్టాలును పొంది మరింత ధనికులు పెద్ద పెద్ద భూస్వాములు అయిన సంగతి మనకందరికి తెలుసును. అసలు నేను యిప్పుడు చెప్పేదేమంటే అప్పటి పరిస్థితులలోకూడా యీ భూమిశిస్తు ఎక్కువగానే వున్నదని ఇప్పటి పరిస్థితులలో కూడా ఆశిస్తూ రేటు చాలా హెచ్చుగా వున్నదని నేను వేరే చెప్పనవసరం లేదు. ఆ నాడు యీ భూమిశిస్తు ప్రభుత్వం settlement జరిపించి విధించినది. అప్పుడు ఆ భూములకున్న నీటిపారుదల సౌకర్యాలు (Fertility of the soil) అంటె భూసారాన్ని బట్టి settlement జరిపి, శిస్తువిధించడం జరిగింది. అయితే ఆ విధంగా చూస్తే మా తెలంగాణా ప్రాంతంలో 4 లేక 5 రకాల భూములు వున్నాయి. దుబ్బచలకలు, (2) చక్కటి భూములు, (3) రేగడలు, (4) చౌకలు. యీ భూములను యిన్ని రకాలు విభజించి అప్పుడు శిస్తులు ఏర్పాటు చేయడం జరిగింది. అటువంటి దుబ్బు భూములు, చెలుకలు, మిట్టలు, రైతులు మా తెళంగాణా ప్రాంతాలలో చాలా అధికంగా వున్నంవి. ఆ భూములపై అప్పుడు ఒకదానికి రు. 0-4-0, 0-6-0, 0-8-0 శిస్తు ఏర్పాటు చేసినారు. ఇప్పుడు అదనంగా విధించే శిస్తువలన పూర్వము శిస్తుపై నూటికి నూరుపాళ్లు (100 %) పెరిగింది. కాని ప్రభుత్వం తరఫున రివిన్యూ మంత్రిగారు, ఏ 60 % మాత్రం పెరిగిందని అంటున్నారు. కాని తెలంగాణాలో పూర్వం మెట్టభూమిపై వున్న ఎకరానికి 0-4-0 భూమిశిస్తును, యిప్పుడు 1-0-0కు పెంచారంటె 100 % మాత్రమేకాక 400 % పెరిగిందని మనకు తెలుస్తుంది. అదే దామాషా యిప్పుడు ప్రస్తుతం ఎకరాకు రు. 0-6-0 శిస్తువున్న భూమిపై ఏ 200 % శిస్తు పెరుగుతుంది. అదే ప్రకారం రు. 0-8-0 శిస్తుపై రెట్టింపు శిస్తు వేసినట్లు విదితమవుతుంది. కాని ప్రభుత్వం బిల్లులో ప్రకటించినట్లుగా 100 % మాత్రమే పెరిగిందన్న మాటలో సత్యము ఏ మాత్రముకూడ లేదు. ఇక తరి భూములు తీసుకొని చూద్దాము. మా తెలంగాణా ప్రాంతములలో 5 రూపాయలు మొదలుకొని 10/- రూ. 12/- రూ. లు వరకు ఎకరంపై శిస్తు చెల్లించుతున్నారు. వరంగలు తాలూకా వంటి తాలూకాలలో అయితె ఎకరాకు 15 రూ. మొదలుకొని 18 రూపాయల వరకు శిస్తు రేటువుంది. కాని 5 రూ మొదలుకొని 10 రూపాయలకు వున్న ప్రాంతాలలో చూస్తే 5 రూపాయలు భూమిశిస్తు చెల్లించవలసిన తరి భూములు (పల్లం భూములు)పై యిప్పుడు కనీసం ఎకరాకు రు. 20 లు శిస్తు చెల్లించవలసి వుంటుంది. అంటే 400 % వుందని తెలుస్తుంది. మా తెలంగాణా ప్రాంతంలో అటువంటి భూములు చాలా వున్నాయి. ఎకరాకు 15 రు. 16 రు. 17 రు, శిస్తు వుండే భూములు చాలా తక్కువ. నూటికి 200 % కూడా లేదని చెప్పవచ్చు. ఒకప్పుడు రైతులు యిప్పుడు అమలులో వున్న శిస్తులనే చెల్లించలేక చాలా బాధపడుతూ తమ భూములను *గిరివీలను* పెట్టి రెహానాలకు పెట్టి వదులుకొనేవారు. అటువంటి ఉదాహరణలు చాలా వున్నాయి చెప్పాలంటె. యిప్పటి assessment వలన రైతులు యింకా తమ భూములను వదులుకోవలసిన పరిస్థితులు వస్తాయి. రెండవ కారణం: ఎకరానికి పంట చాలా పెరిగిందని ప్రభుత్వం చెప్పుతోంది. పెరిగింది అంటె ఎంత ? సరే యిదివరకు 8 బస్తాలు

ఎకరాకు పండే పంట యిప్పుడు 20 బస్తాలుకు పెరిగిందా? లేక 25 బస్తాలుకు పెరిగిందా? అసలు యీ పెరుగుదల ఎంత శాతమో ప్రభుత్వం లెక్కలతో రుజువు చేయలేకపోతున్నది. కాని యిప్పుడు ఉన్న పరిస్థితులనుబట్టి, అసలు పంట పండించగలనా లేదా అన్న భయం రైతులో వున్నది. పంట సరిగా అనుకున్న ప్రకారం పండుతుందనే guarantee కూడా లేదు. చాలామంది రైతులు వర్షాల మీద ఆధారపడడం వల్లను లేక ఋతు పవనాలు సరిగా లేకపోవడం వల్లనూ, యింకా గాలివానలు తరచు రావడం వల్లను పంటకు ఎప్పుడు ఏమి ముప్పు వస్తుందో అని ఆందోళన పడుతున్నారు. అంతేకాదు, తెగుల్లు తగిలితే పంటలు చాలావరకు నష్టపోతాయి. తెగుళ్ళ నివారణకై ప్రభుత్వం ఎన్నో పథకాలు వేశామని అంటున్నారు. అందు నిమిత్తం డబ్బు చాలా ఖర్చయిపోతుం దని చెప్పుతున్నారు. కాని యీనాడుBlock Development Officers ద్వారాను, పంచాయితీ సమితులు ద్వారాను కో-ఆపరేటివ్ సొసయిటీల ద్వారాను ప్రభుత్వం యిస్తున్న మందులు చాలా తక్కువగాను, మేలురకం కానివిగాను వున్నవి, ఆ మందులు కూడా తెగుళ్లను చంపేవిగా లేవు. ఎందుచేతనంటే మేము స్వయంగా అనుభవించాము. యీనాడు ప్రభుత్వం supply చేసే మందులు ఏ విధంగాను తెగుళ్ళను చంపేవిగా లేవు. దానిలో బలం లేకుండా వుంది. తెగుళ్లతో బాధపడుతూ ఒకవైపు పెట్టుబడి పెట్టలేక నానా బాధలు పడుతూ పంటలు పండించలేనటువంటి పరిస్థితులు, రెండవవైపున రైతులును చాలా ఆందోళన పరుస్తున్న యీ సమయంలో productivity పెరిగిందని, ఎకరం ఒక్కింటికి ఆదాయం పెరిగిందని చెప్పే ప్రభుత్వ వాదనలో ఏమాత్రం కూడా సత్యంలేదు.

ఈ నాడు ఈ wet land సేద్యము చేయాలన్న ఎంత పెట్టుబడి పెట్టా లన్న విషయం ఆలోచించవలసింది. ఒక గొఱెల మంద పెట్టిస్తే, ఎకరానికి రు. 50/-లు, రు. 60/-లు చాలవని తేలుతుంది. పశువుల మంద పెట్టిచ్చినప్ప టికి ఖర్చు అదే దామాషాలో అవుతుంది. నాటు వేయించాలంటే ఎకరానికి రు. 20/-లు రు. 30/-లు అవుతుంది. కలుపు తీయించాలన్నా అదే లెక్క ప్రకారం అవుతుంది. వరి కోతకు అదే లెక్క. తరువాత కట్టుట, కొట్టుట, మొదలగు వాటికి ఖర్చులు వేరే. అంతేగాక వ్యవసాయ కూలీల జీతాలు తప్పని సరిగా పెంచవలసి వచ్చింది. ఇంత పెట్టుబడి అందరుపెట్టే పరిస్థితిలో ఉన్నారా ? ఇవిగాక ఎరువులు అవసరపడుతున్నాయి. ఇన్ని రకాల భూము లను అభివృద్ధి చేసే అవకాశాలు అందరికి ఉన్నావా ? ఎకరానికి రు. 20/-లు, రు. 30/లు ఎరువులు అవసర పడుతున్నాయి. ఇవి అన్ని లెక్క వేసుకుంటే ఎకరాకు దాదాపు రు. 200/-లు ఖర్చు అవుతున్నాయి. తెగుల్లు లేక ఋతువు అనుకూలించి నప్పటికి ఏ పంట దామాషాను చూసుకుంటే మహా ఎక్కువైతే 15 బస్తాలకంటే ఎక్కువ పండదు పండించిన రైతు కనీస అవసరాలు తీరకున్నా తాను పెట్టిన పెట్టుబడి గిట్టకున్నా, అతనివద్ద నుండి శిస్తు ప్రతి సంవ త్సరం ప్రభుత్వ నిర్బంధ చర్యలద్వారా వసూలు చేస్తుంది. ఇవి అన్ని దృష్టిలోకి

తీసుకొన్నచో అసలు ఈ Assessment అదనంగా పెంచడమనేది ఏమాత్రం సరైనది కాదు, న్యాయమైనది కాదని చెప్పవలసి వస్తుంది. రైతుకు ఒకవైపు పెట్టుబడి అవసరం దానికితగ్గ రాలుబడి లేదు-రెండవవైపు రైతుకు అవసరమైన వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. ప్రభుత్వము ఇనుమును కంట్రోలు ధరకు ప్రతి రైతుకు సరఫరా చేస్తుందా? రైతుకు కావలసిన ఇతర వస్తువులు అంటే పశువుల మేత మొదలైనవి-వేరుసెనగపిండి. ఐదు సంవత్సరముల క్రిందట పది రూపాయలకు దొరికే వేరుసెనగ పిండి బస్తా ఇప్పుడు రు. 28/-లు అయింది. దాదాపు మూడు రెట్లు అయింది. రైతుకు ఇవి అన్నీ అవసరమే. వీటికి తోడు రైతు ఇంకొక సమస్యను ఎదుర్కొంటున్నాడు. ప్రత్యేకంగా తెలంగాణాలో దాదాపు సంవత్సరం, రెండు సంవత్సరాల కొక పర్యాయం పశువుల రోగం వచ్చి, అవి చనిపోతున్నవి. మళ్లీ పశువులను కొనాలంటే ఏవిధంగా ఉంటుందో ఆలోచించాలి. ఒక చిన్న కోడెను కొనాలంటే రు. 200/-లు అవుతుంది. ఆ రకంగా పశువుల రోగాలతో బాధపడుతూ పెట్టుబడి లేక బాధపడుతున్న ఈ పరిస్థితులలో రైతాంగముపై భూమి శిస్తు పెంచడం ఏ మాత్రం సమంజసం కాదు-న్యాయం కాదని వేరే చెప్పవలసిన అవసరం లేదు. పంటలు ఏ రకంగా దెబ్బతింటున్నది ప్రభుత్వమువారే ఒప్పుకుంటున్నారు. 1960-61 సంవత్సరములో వ్యవసాయ పంట దెబ్బతిన్నదని, ప్రభుత్వము ఒప్పుకున్నది. "Government of Andhra Pradesh Review of the State Planand Economic Trends" అన్న దానిలో ఈ పరిస్థితులు వివరముగా వ్రాయబడ్డవి దానిలో నుండి కొన్ని భాగాలు చదివి విన్పిస్తున్నాను.

"Agricultural production during 1960-61 declined considerably when compared to that of the preceeding year, 1959-60. This may be attributed to the adverse seasonal conditions which obtained during the early part of the year, the failure of the south-west monsoon and the rainfall record which was below normal almost throughout the State severely affected the kharif and Abi crops in the Rayalaseema region as also in many parts of the State."

ఈ రకంగా ప్రభుత్వము ఒకవైపు ఒప్పుకుంటూ, రెండవవైపు ప్రకటించిన ఈ బిల్లు చూసినట్లయితే ఆ clause చాలా అనుమానానికి హేతువుగా వుంది. ఆ clause కూడా చదివి విన్పిస్తాను. Section 4, sub-section (1) :

"In the case of wet land which ordinarily receives supply of water for a period of not less than 8 months...."

'Ordinarily receives' అనగా ఏమిటి? అంటే సామాన్యంగా ఒకనెల వచ్చినా ఒకనెల రాకున్నా మొత్తం సంవత్సరం మీద ఎనిమిది నెలలు నీరు సప్లయి చేయడమా లేక ప్రభుత్వము యొక్క ఈ clause ద్వారా continueous supply of water అని అర్థమా? "Such major or medium Government sources of irrigation" అని ఉన్నది.

అయితే Minor Irrigation గురించి ఏమిటి? దానిలో ఏ రకంగా కూడా లేదు. 50 ఎకరాల 100 ఎకరాల కుంటలు, చెరువులు వున్నాయి. వాటి

అన్నిటిని దేనిలో కలిపారు? Medium schemes లో కలిపారా? లేక major schemes లో కలిపారా? కొన్ని కుంటలు, చెరువులు వర్షాలు పడితే రెండుసార్లు నిండుతాయి. అవి ఒక్కొక్కప్పుడు ఎనిమిది నెలలవరకు నీరు సప్లయి చేయవచ్చు—ఒక్కొప్పుడు ఆరునెలలవరకు సప్లయి చేయవచ్చు—ఎప్పుడైన ఒక సంవత్సరములో వర్షాలవల్ల కుంటలు రెండుసార్లు నిండినప్పుడు కలెక్టరు చూసినట్లయితే, 8 నెలలవరకు నీరు సప్లయి అవుతుందని అనుకొని Gazette లో ప్రకటిస్తే ప్రతి సంవత్సరం అదేరకంగా నడుస్తుంది. ప్రతి సంవత్సరం రెండుసార్లు నిండుతాయా? ఎనిమిదినెలల నీరు సప్లయి వుంటుందా? ఈ వివరాలన్నీ ఈ clause ద్వారా మనకు తెలియడంలేదు. అందుకని ఈ clause చాలా అనుమానమునకు హేతువుగా ఉంది. తరువాత ఇది litigation లకు దారితీసే అవకాశాలు వున్నాయి. ఈ పరిస్థితులలో అసలు బిల్లును వ్యతిరేకించడం జరిగింది. ప్రభుత్వం వారు కూడా బాగా శ్రద్ధగా ఆలోచించి ఈ బిల్లును వదులుకుంటే చాలా బాగుంటుంది. ఇంకా వేరే మార్గాలున్నాయి. మేము సూచించివలసిన అవసరం లేదు. ప్రతిసారి ఇటువంటి మార్గాలు అన్వేషిస్తున్నారు. Additional Assessment proposals ను ఈసారి అయినా వదులుకొని, వేరే మార్గాలద్వారా మన plan కు కావలసిన డబ్బును సంపాదించుకొని plan ను విజయవంతం చేయుటకు తోడ్పడుతుందని అనుకుంటాను. ఈ బిల్లును వదులుకోవాలని గట్టిగా ప్రతిపక్షము వైపునుండి చెప్పుచున్నాను.

శ్రీ కె. లక్ష్మీనరసింహారెడ్డి (వర్ధన్నపేట) :— అధ్యక్షా ! ప్రభుత్వంవారి ద్వారా ప్రకటించబడ్డ Revenue Assessment Bill సమంజసంగా లేదని నేను భావిస్తున్నాను. రైతులు చాలాకాలంనుంచి పన్నులు ప్రభుత్వానికి ఎన్ని కష్టాలుపడి అయినా సరే చెల్లిస్తున్నారు. ఇంతకు పూర్వం, వారు శిస్తుకు సరిపోయేటంత పంటపండినప్పటికి ప్రభుత్వముకు వారికి శిస్తు చెల్లిస్తూ వచ్చారు. ఇప్పుడు ఏదో కొద్ది ధరలు పెరిగినంత మాత్రాన-భూముల ధరలు పెరిగినాయి—చాలా లాభాలు ఉన్నాయని శిస్తు ఎక్కువ చేస్తామంటున్నారు. ఇప్పటి ఈ హెరుగుదలవల్ల (ధరలు పెరగడం) వారు ఇబ్బందిలేకుండా శిస్తు కట్టే స్థితిలో వున్నారు గాని వారికి మిగులుబాటు ఏమిలేదని నేను భావిస్తున్నాను—ఈ పట్టణాలలో భూముల ధరలు పెరిగినవి, వీరివద్ద Sales Tax, Income Tax వసూలు చేస్తున్నాము. పల్లెటూళ్లలో కూడా భూములధరలు పెరిగినవి. వారి వద్ద ఏమి వసూలు చేయడం లేదంటారు. వారికంటే ఎన్నో సంవత్సరములకు పూర్వం నుంచి రైతులు శిస్తు కట్టుచున్నారు. Income Tax, Sales Tax ఇప్పుడిప్పుడే కట్టుతున్నారనుకుంటా. రైతులు కట్టేదానిలో పోల్చుకుంటే వీరు కట్టే percentage చాలా తక్కువ. ఇందొకటి ఏమిటంటే రైతులు చాలా రోజులనుండి భూములు సేద్యం చేస్తున్నారు. మంచి పంటలు పండిస్తున్నారు అంటారు. చాలా కాలం నుంచి సేద్యం చేయడంవల్ల భూసారంతగ్గి సారం లేకుండాపోయి వట్టి దుబ్బలై పంటలు పండని స్థితిఏర్పడింది. వాటిని సారవంతం చేయాలంటే ఎంతో డబ్బు వెచ్చించవలసి వస్తుంది. అయినా ఫలితం చాలా తక్కువ. మరొకటేమంటే నీటివనరులు రైతులకు గ్యారంటీగా లేవు.

ఏ season లో నీళ్లు వచ్చేది, ఎప్పటివరకు పంటకు సరిపోయేది కూడా తెలియదు. శిస్తు పెంచినప్పటికి వారికి గ్యారంటీలేదు. వారి పంట చెడిపోతే ప్రభుత్వము వారికి చెప్పుకుంటే, ఒక శిస్తు మాఫీ చేస్తారు గాని వారు పడిన కష్టముకు, పెట్టిన పెట్టుబడికి ఫలితం యివ్వరు. ప్రభుత్వం మాఫీచేసే శిస్తు వారి ఒకటి రెండు రోజుల ఖర్చుకు సరిపోయేటంత వుంటుంది. అటువంటి గ్యారంటీలేనప్పుడు వారినుండి శిస్తు ఎక్కువ వసూలు చేయడం అన్యాయమని భావిస్తున్నాను. ఈ రెవిన్యూ అసెస్మెంటు బిల్లు ఏదైతే ప్రవేశ పెట్టారో అది అంత సమంజసముగా లేదని నేను భావిస్తున్నాను. రైతులు ఏవైతె పన్నులు చాలా కాలంనుంచి చెల్లిస్తూ వస్తున్నారో, అవి ఎన్నో కష్టాలుపడి చెల్లిస్తూ వస్తున్నారు. కాని, మన ప్రణాళికలు విజయవంతము కావాలంటె, ఏదో కొంత ఆదాయము కావలసియుంటుంది; ఖర్చుపెట్టకపోతె, అవి విజయవంతముకావు. ఆదాయం ఎక్కువ చేసుకోవడం కోసం, మనం జాతీయం చేసిన సంస్థలు, బస్సు ట్రాన్సుపోర్టుగానివ్వండి, సమిష్టి క్షేత్రాలు కానివ్వండి, ఇటువంటివన్నీ చాలా సమర్థవంతంగా నడిపితే, ఎంతో ఎక్కువ ఆదాయం రావచ్చు. రైతుకు లాభము వస్తుందని అంటున్నారు గాని మన ప్రభుత్వం నడిపేటటువంటి క్షేత్రాలలో మాత్రం ఏలాభం వస్తున్నవిది, తెలుస్తూనె ఉన్న. వాటివల్ల నష్టమేగాని లాభము లేదు. అటువంటప్పుడు ఏమాత్రం పెట్టుబడి పెట్టకుండాచేస్తే ఎంతమాత్రం మిగులుతుందో గ్రహించగలుగుతారని సవినయంగా మనవిచేసు కొంటున్నాను. కనుక బిల్లు ఇప్పుడు ప్రవేశపెట్టడం సమంజసం కాదని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ జి. సంజీవరెడ్డి (సిర్పూర్):— అధ్యక్షా, ఈ బిల్లును నేను బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేసుకొంటున్నాను. మన ఆర్థికమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటు ప్రకారం, ఈ సంవత్సరానికి మొత్తం ఖర్చు 49.97 కోట్లు, దాంట్లో రివిన్యూక్రింద 17 కోట్లు వస్తుంది. మిగతా 32.97 కోట్లు advance, ఇతర taxes ద్వారా ఏ విధంగానో సంపాదించుకోవలసియుంటుంది. చాలా మంది సభ్యులు ఈ కొత్త పన్ను విషయమై చర్చిస్తూ, ఇది పనికిరాదని చెప్పారు. పన్నులు ఏ విధంగానైనా ఒక విధంగా రావలసిందే, plan పూర్తి చేసుకోనా లంటె, పన్నులు వేయడం, అప్పులు తీసుకోవడం, ఈ రెండేమార్గాలు ఉన్నాయి. అందులో మనం ఒకసారి Socialistic pattern of Society అనుకొన్నప్పుడు, అప్పులు తీసుకొని దేశాన్ని ముందుకు తీసుకుపోలేము, అటువంటి సమయంలో పన్నులు వేసే విధానము ఒకటే మిగిలి పోయింది. చాలామంది సభ్యులు రైతువర్గంనుంచి వచ్చిన వారుగా ఉండడం వలన, రైతాంగానికి భూమి మీద పన్ను వేయడంమంచిదికాదని సహజంగా చెప్పడం జరుగుతుంది. అది అందరికి తెలిసిన విషయమే. ఈ రోజు ఏ విధంగా పన్నులు వేసిన, రాష్ట్ర స్థాయిలోగాని, కేంద్ర స్థాయిలోగాని income tax కానివ్వండి, sales tax కానివ్వండి, probiition tax కానివ్వండి, ఏ విధంగా tax వేసిన, అందులో ఒక విధంగా రైతులు భాగస్తులుగా ఉంటారు. ఈవేళ industrial sector లో, మన కర్మాగారాలలో అయ్యేటటువంటి production కు అమ్మకం పన్ను పెట్టండి;

బట్టలమీద పన్ను వేయండి, ఇతర వస్తువులమీద పన్నులు వేయండి, ఏది వేసి నప్పటికిని, అది చివరకుకొనే వారిమీదనే పడుతుంది. పావుకార్లమీద పన్ను నస్తే బాగుంటుందని చెప్పవచ్చు. కార్మిక రంగాలలో నేనుకూడా పనిచేస్తున్నాను. కాని, పావుకార్లు, వారికి వచ్చే లాభమునుంచి ఇచ్చేదిలేదు. చివరికి అది రైతుమీదే పడుతుంది. బట్టలమీద పన్ను వేస్తే, రైతు బట్ట కొంటాడు కాబట్టి, దానిని రైతు ఇచ్చుకోవలసి వస్తుంది. మోటార్లమీద, oil engines మీద వేసిన, వాటిని రైతు ఉపయోగిస్తాడు కాబట్టి, అతనిమీదే పడుతుంది. కార్మాగారాలలో ఈ వేళ sales tax వేసిన, income tax వేసినా వాళ్లకు పోయేదేమీ లేదు. ఆ పన్నుకు తగినట్లు, ఆ margin of profit పెట్టుకొనేవారు బజార్లలో ఆ products sale చేస్తారు. వాటిని రైతు కొనేటప్పుడు ఈ tax తో సహా కూడిన ధరలకే కొనవలసి యుంటుంది. కనుక దేనినైనాసరే ultimate గా ఎవరైతే purchase చేస్తారో, ఆ consumers దానిని చెల్లించవలసి యుంటుంది, మన రాష్ట్రములో ఇదివరకు industrial side, commercia side పన్నులు వచ్చినాయి. ఇదే మొదటిసారి, agricultural side రావడం, అంటె భూమిమీద రివిన్యూ పెంచడం ఇదే మొదటిసారి అటువంటప్పుడు, ఇంతకన్నా ఉత్తమమైనది, దీనికంటె మంచిది వేరేలేదని నేను మనవి చేసుకొంటున్నాను. ఎందుకంటె ఈ రోజు మొత్తం plan లో, నూటికి 80 వంతులు రైతుల గురించి, నీటి వసతి గురించి ఖర్చు పెట్టడం జరుగుతున్నది, అటువంటప్పుడు taxes మాత్రం రైతుల మీద వేయవద్దు, కార్మికులమీద, ఇతరులమీద వేయకండి అంటె, ఖర్చుమాత్రం development basis పైన, ప్రాజెక్టులకు పెట్టడం, దానికి డబ్బు ఇతరులమీద రాబట్టడం, అనేది అంత మంచిదికాదని మనవి చేస్తున్నాను. రెండవది, ఈ భూమి పన్నులు మొత్తము పూర్తిగా నూటికి నూరుపాళ్లుగా తీసుకోవడం లేదని ఆర్థికమంత్రిగారు clarify చేశారు. అంతేకాకుండా ఈ భూమి పన్నులద్వారా వచ్చేటటువంటిది రైతులకొరకే, agricultural development కొరకు, agricultural production కొరకు ఖర్చు పెట్టబడుతున్నదనే విషయం ఎవరుకూడా ఈరోజు కాదనలేరని నేను మనవి చేస్తున్నాను. ఇంతకుముందు ఉన్న భూమి విలువకంటె ఈరోజుభూమి విలువ 20 ఇంతలు పెరిగిందంటె ఎవరూ కాదనలేరు. ఇదివరలో ఎకరాభూమి 50 రూపాయలకు, వంద రూపాయలకు, 200 రూపాయలకు అమ్మేవారు. ఈ రోజు అదే ఒక ఎకరాభూమికి 500 రూపాయలకు వెయ్యి రూపాయలకంటె తక్కువ ధరలేదు. ఈ విధముగా భూమికి ధర పెరిగినప్పుడు, అమ్మినపుడు ఎక్కువ లాభము వస్తున్నప్పుడు, తరువాత agricultural development కోసం; రైతుల కొరకు 80 percent ఆదాయాన్ని ఖర్చు పెడుతున్నప్పుడు, భూమిమీద ఇటువంటి పన్ను వేడం ఏమి అన్యాయమని అనిపించుకోరని నా అభిప్రాయం. అంతేకాకుండా భూముల విషయంలో litigations రానివ్వకుండా రైతులు litigations లో దుబారాగా ఖర్చు పెట్టనవసరం లేకుండా, వారికేమీ ఇబ్బందులు రాకుండా చూడవలసియున్నది. ఎంతోమంది ఇతర పార్టీల వాళ్లు, వెళ్లి, మేము ఇటువంటి తగాదాలు రానివ్వకుండా చేస్తామని రైతులకు చెప్పి, వారివద్ద వందల కొలది డబ్బు ఖర్చుపెట్టించి, ఈ రోజు రైతులను నష్టాలకు

గురి చేస్తున్నారు. ఇటువంటి చిక్కులు వారికి కలగకుండా ప్రభుత్వము చేసినట్లయితే, రైతులకు నష్టం కలగకుండా చాలామేలు చేసినవారవుతారు. ఈ భూమి పన్ను ఏదైతే పెంచినారో దానివల్ల బీదవారికి కొంత నష్టం కలుగుతుందన్న మాట నిజమే. అయినా గాని, వారికి భూమికి తనగిట్లు హెచ్చు తక్కువగా ఉన్నవారికి తక్కువగానే పడుతుంది, హెచ్చుభూమి ఉన్నవారికి, 200 ఎకరాలు 300 ఎకరాలు ఉన్నవారికి ఎక్కువగా పడుతుంది. దీనివల్ల ఇంకొక విధంగా ఉపయోగంకూడా ఉన్నది. ఇప్పుడు ఎంతోమంది ఎక్కువ ఎకరాలు భూమిని పెద్ద భూస్వాములని అని పించుకోడానికని ఊరికే తమ స్వాధీనంలో పెట్టుకొంటున్నారు. ఇప్పుడు ఈ విధమైన పన్ను వేసినట్లయితే, వారు ఆవిధము ఎక్కువ భూమిని అనవసరంగా తమ స్వాధీనంలో వృథగా పెట్టుకోకుండా, అమ్ముకోనే దానికి వారిని ఒక విధంగా force చేసినట్లు అవుతుంది. ఆ విధముగా ఆ భూమిని మరొకరు ఉపయోగించుకొని ఉత్పత్తి చేసేందుకు అది తోడ్పడుతుందని అభిప్రాయపడుతున్నాను; కాబట్టి పెద్ద భూస్వాములను తగ్గించడానికి ఈ పన్ను పెంచడం ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. ఊరికే పన్నులు వేయవద్దు అని నేను చెప్పవచ్చు, అందరూ చెప్పవచ్చు, కాని పన్ను వేయకుండా అభివృద్ధి ఏ విధముగా అవుతుంది, పన్నులు వేయడానికి మీకు వోటు ఇచ్చిందని ప్రజలు తమ తమ నియోజక వర్గాలలో చెప్పవచ్చు, కాని దేశాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నప్పుడు, రాష్ట్రము ముందుకు పోవాలన్నప్పుడు ఏదో ఒక విధంగా కొంత భారాన్ని మన నెత్తిమీద పెట్టుకోక తప్పదు అని మనవి చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లి) :-అధ్యక్షా ఈ Land Revenue Additional Assessment Bill ను నేను వ్యతిరేకించవలసివస్తోంది. ఇందులో సైంటిఫిక్ వైఖరి చాలవరకు లోపించియున్నది. మంత్రిగారు చెప్పారు:"పూర్వం ఉన్నటువంటి కిస్తీ రేటు చాల తక్కువగా ఉండేది, ధాన్యం ధరలుకూడ తక్కువ; కాని ఈదినం ధరలు ఎక్కువైనవి, రైతాంగానికి ఎక్కువగా లాభం వస్తోంది కాబట్టి పన్ను ఎక్కువగా వేయాలి" అని వారు వాదిస్తున్నారు. ఈ ఎక్కువ ధరలవల్ల ఎవరు బాగుపడుతున్నారనేది పరిశీలిస్తే, ధాన్యాదులను ఎక్కువగా అమ్మే భూస్వాములు, ధనిక రైతులు లాభంపొందుతున్నారనేది బోధపడుతుంది. కాని పేద రైతు, మధ్య తరగతి రైతు లాభపడుటలేదు. వారు పండించేది, అమ్మేది, చాల కొద్ది; నాలుగయిదు బస్తాలు అమ్ముకొంటారు. అదయినా పంట రాగానే చాల తక్కువ ధర ఉన్నప్పుడు అమ్మి, తరువాత తమ నిత్యావసరాలకు హెచ్చురేట్లు పెట్టి కొనుక్కోవలసిన గతిపడుతోంది. వ్యవసాయ ఖర్చులుకూడ పూర్వంకన్న ఇప్పుడు ఎన్నో రెట్లు పెరిగాయి. వ్యవసాయ ఖర్చులు పెరగడమే కాకుండ జీవిత స్థాయి కూడ పెరిగింది. ఈ దినం రైతు సరైన బట్టలు లేకుండ తిరగగలడా? బస్సులలో ప్రయాణం చేయకుండ ఉండగలడా? తన బిడ్డలకు చదువులు చెప్పించకుండ ఉండగలడా? ఇవన్నీ చేయటానికి అతని జీవిత స్థాయి పెరిగింది. అందువల్ల ధరలు పెరగటంవల్ల పేద రైతుకు, మధ్య తరగతి రైతుకు ఎలాంటి లాభం చేకూరలేదని అర్థము అవుతుంది. ఈ పరిస్థితులలో రైతుపైన

నూటికి నూరుపాళ్ళు శిస్తురేటు పెంచటం, సెస్సులు 50 0/0 పెంచటం, ఈ విధముగా నూటికి 150 పాళ్ళు పెంచటమంటే అతని పైన చాల భారము వేసినట్లు అవుతుంది. అది న్యాయ్యం కాదు. అతనికి వచ్చే లాభంలోనుంచి ప్రభుత్వం తీసుకుంటే ఆక్షేపణలేదు. కాని లాభం లేకుండ ఉన్న పరిస్థితులలో Balance sheet-nil గా ఉన్న పరిస్థితులలో అతని పైన భారంవేయుట అన్యాయం. అందువలన మధ్యతరగతి బీద రైతులను యీ పన్ను నుండి మినహాయించాలి కాని ఈ బిల్లులో exemption limit లోపించియున్నది. ఆ limit పెట్టితే బాగుండేది. అందువల్లనే సైంటిఫిక్ వైఖరి ఈ బిల్లులో లోపించిందని మనవి చేసియున్నాను, ఏమైనప్పటికీ ఆంధ్ర దేశంలో చాల తక్కువగా ఈ పన్ను వేస్తున్నామని పంజాబులో, మహారాష్ట్రంలో, నూటికి 50 వంతులు standard assessment పైన ఎక్కువగా పన్ను వేస్తున్నారని మంత్రిగారన్నారు. అయితే ఆహార ధాన్యాలపైన ఆ రాష్ట్రాలలో purchase taxe లేదు. ధాన్యాదులపైనే కాకుండ వేరుశనగ, ప్రత్తి, పసుపు మొదలగు ఇతర వస్తువులపైన purchase taxe మన రాష్ట్రములో ఉన్నది. ఆ రాష్ట్రములలోలేదు. వారు నూటికి 50 వంతులు వేస్తే మనం నూటికి 100 వంతులు వేస్తున్నాము. ఇది చాల అక్రమంగా ఉన్నదని మనవి చేస్తున్నాను. అంతేకాకుండ ఇవి ఎప్పుడో 30, 40, సంవత్సరాలక్రితం సెటిల్‌మెంట్ రేట్ల ప్రకారం వేసిన రేట్లు అని ఈ నాటి పరిస్థితులకు అనుగుణ్యంగాలేవు కాబట్టి పెంచుతున్నామన్నారు. ఇదివరకు రి-సెటిల్‌మెంట్ వచ్చింది; దాని సూత్రం ఏమిటి? పాతరేట్లపైన $12\frac{1}{2}$ % అంటే 1 క్రింద 8 వంతు మాత్రమే హెచ్చింపు చేయాలని ఆనాడు అనుసరించబడిన సూత్రం. అది వదిలివేస్తున్నాను. కాని 1956 నాటికి పాతరేట్ల పైన 36 0/0 ఎక్కువగా వేస్తున్నాము మంత్రిగారు ఒప్పుకొన్నారు. నూటికి $21\frac{1}{2}$ వంతున ఎక్కువగా వేయవలసిన పరిస్థితులలో 36 వంతులువేశారు. రి-సెటిల్‌మెంట్ సూత్రం పాటించకపోగా, గత 40 సంవత్సరములలో రెండు రి-సెటిల్‌మెంట్సు జరిగినవని అనుకొన్నా నూటికి 25 కంటె హెచ్చించకూడదు, గాని దానిని 36 0/0 హెచ్చించి యిప్పుడు యింకా 66 0/0 హెచ్చించటానికి ప్రయత్నించటం ఎంత un-scientificగా ఉన్నదో యోచించమని మంత్రిగారిని కోరుతున్నాను. ఇందులో Exemption limit పెట్టాలని చెప్పాను. 10 ఎకరాలు లోపుంది అందరిపైన ఈ కొత్త పన్ను (additional assessment) వేయకూడదు. ఇప్పుడు ఉన్నపన్నేవారి శక్తికి మించిపోయినదిగా ఉన్నది. అదేకట్టలేని పరిస్థితిలో ఉన్నారు. అందువలన ఈ కొత్త assessment వారికి లేకుండా మినహాయించాలని కోరుతున్నాను. ఈ విషయాన్ని మద్రాసులో ఇదివరకు సుబ్రహ్మణ్యం కమిటీ వారు పరిశీలించి సిఫార్సుచేశారు. ఈ exemption యిస్తే భూమి fragmentation ఎక్కువై చిందరవందర అవుతుందన్నారు. Fragmentation జరగకుండ చట్టం చేయటానికి వీలున్నది. అందువలన ఆ భయం ఉండవలసిన అవసరంలేదని భావిస్తున్నాను. అయితే ఈ exemption వల్ల వచ్చే రెవిన్యూ నష్టం ఎట్లాపూడ్చుకోవాలనే ప్రశ్నవస్తుంది. ధరలు పెరిగినందువల్ల ఎక్కువ లాభపడేవారిమీద ఈ భారం వేస్తేవార్కు భరించుటకు శక్తి ఉంటుంది. చిన్న రైతుల మీద ఈ భారం వేస్తే [illegible] శక్తి ఉండదు. పైన ఉన్న పెద్ద భూస్వాములమీద ఈ నష్టాన్ని

పూడ్చుటకు ఎక్కువ పన్నువేస్తే సమంజసంగా ఉంటుందని భావిస్తున్నాను. Gradation principle ననుసరించి వేయవచ్చును. పెద్దవారిపైన ఎక్కువ వేయాలంటే, తక్కువ రకం వారిపైన తక్కువ గాను gradation principle ననుసరించి వేయాలి. అది సాధ్యంకాదు, సర్ చార్జికి ఈ సూత్రాన్నిఅనుసరించి వేశాము, అది లోప భూయిష్టముగా కనిపించిందని మంత్రిగారు చెప్పారు. అయితే సెంట్రల్ గవర్నమెంటు వేసే income-tax,gradation principle పైననే వేస్తోంది. కేరళలో వ్యవసాయపు ఆదాయపుపన్ను gradation principle పైననేవేశారు. ఇంకా ఎన్నో ఉదాహరణలున్నవి. అందువల్ల gradation principle తీసుకుంటే scientific గా పన్నులు విధించటానికి వీలుంటుంది. అటువంటి సైంటిఫిక్ వైఖరి ఈ బిల్లులో లోపించింది కాబట్టి దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి):—అధ్యక్షా, ఈనాడు మంత్రిగారు భూమిశిస్తు హెచ్చింపు బిల్లు ప్రవేశ పెట్టినారు. శ్రీ గోపాలరెడ్డిగారు మన ఆర్థికమంత్రిగా ఉండినపుడు, ఈ రాష్ట్ర ఆదాయాన్ని 100 కోట్లకు ఎలాగైనా సరే తీసుకురావారని చెబుతూఉండేవారు. శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు ఆర్థిక, మంత్రి అయన తర్వాత మన రాష్ట్ర ఆదాయాన్ని 100 కోట్లేకాదు; 200 కోట్ల రూపాయల వరకు కూడ పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ నాడు శ్రీ గోపాలరెడ్డిగారు అన్ని పన్నులు రైతులపైనే వేసేవారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచటమే మంచిదే గాని, కేవలం రైతులపైననే ఈ పన్నుల భారమంతా మోపి ఆదాయం పెంచే ప్రయత్నం చేయటం చాలా సాహసమని చెప్పవలసి ఉన్నది, "కేవలం ప్రభుత్వమ:ను ఎదిరించటమే పనిగా పెట్టుకొని ప్రతిపక్షంవారు వ్యవహరిస్తున్నారు. ప్రతిపక్షం శిస్తువిధింపునే వ్యతిరేకిస్తున్నారు; దేశంలో ఎన్నికలు వచ్చినపుడు, ఆ ఎన్నికలలో ప్రచారానికి ఉపయోగించుకోటానికి శిస్తువిధింపును వ్యతిరేకిస్తున్నారు" అని ప్రభుత్వంవారు వాదనలు చేస్తూఉంటారు. మేమొక్కరమే అలా వ్యతిరేకిస్తుంటే, ప్రభుత్వం ఆ విధంగా ఆరోపణ చేసేదానికి వీలుంటుంది. ఈనాడు ఆంధ్ర దేశంలో ఉన్నటువంటి పత్రికలన్నీ—ఆంధ్ర ప్రభ, ఆంధ్ర పత్రిక, ఆంధ్ర జనత, విశాలాంధ్ర (కమ్యూనిస్టుపార్టీ పత్రిక అనుకోవచ్చును) మొదలైన పత్రికలన్నీ ఏమి వ్రాశాయి? సాధారణంగా ఎప్పుడూ ప్రభుత్వాన్ని సమర్థించే ఆంధ్ర ప్రభ, పత్రిక 'ఇది సాహసం' అనే హెడ్డింగ్‌తో వ్రాసినారు. ఈ శిస్తు హెచ్చింపు చాలా దురదృష్టకరమైనది ఇది రైతులమీద వేయవలసిందికాదు ఇంతకంటే అమానుషమైనది వేరే ఇంకొకటి లేదు—అని అన్ని పత్రికలు తమ అభిప్రాయాన్ని ప్రకటించినవి. పత్రికలు ప్రజాభిప్రాయాన్ని వెలిబుచ్చుతాయని మంత్రులుకూడ చెబుతారు. ఈ శిస్తు హెచ్చింపును పత్రికలన్నీ వ్యతిరేకించాయి గనుక, అదే ప్రజాభిప్రాయంగా ప్రభుత్వం భావించి, ఈ బిల్లును ఉపసంహారించుకోవాలని కోరుతున్నాను. ఈ శిస్తు హెచ్చింపు ఎడల ప్రజాభిప్రాయం పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నది. ఏ పన్ను తెచ్చినా, ప్రజలు కాస్తో, కూస్తో వ్యతరేకిస్తారని ప్రభుత్వం చెప్పవచ్చును. కాస్తో, కూస్తో కాదు; రాష్ట్రం మొత్తం మీద ఈ శిస్తుహెచ్చింపు ఎడల ప్రజలలో చాలా వ్యతిరేక

భావం ఉన్నదని మనవి చేస్తున్నాను. ట్రెజరీ బెంచీస్ వారికి కూడ ఈ బిల్లుఎడల వ్యతిరేకభావం ఉన్నదని చెబుతున్నాను. వారిపై విప్ ఉపయోగించకుండా, వారికి ఫ్రీడమ్ ఆఫ్ వోట్ హక్కు ఇస్తే, వారందరుకూడ ఈ బిల్లును తప్పక వ్యతిరేకిస్తారనేది అందరూ అంగీకరించవలసిన విషయము. కాంగ్రెసుపార్టీ తమ శాసన సభ్యులకు ఫ్రీడమ్ ఆఫ్ వోట్ హక్కు ఈ బిల్లుపై ఇస్తారా, అని అడుగుతున్నాను. ఈ బిల్లు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఉన్నదని కాంగ్రెస్ సభ్యులుకూడ రుజువు చేయగలరని నేను అనుకుంటున్నాను. ఈ బిల్లు ద్వారా శిస్తు పెంచి, చాలా బరువైన భారాన్ని రైతులపైన మోపుతున్నారు. ఈ సెటిల్ మెంట్ అన్నది చాలా ఏండ్ల క్రితం జరిగిందిగనుక, రిసెటిల్ మెంట్ జరగలేదు కాబట్టి శిస్తు మరల పెంచవలసిన అవసరం ఉన్నదని అంటున్నారు, రిసెటిల్ మెంట్ జరిగితే, అసలు శిస్తులు పెంచవలసిన అవసరం ఉండదని మనవి చేస్తున్నాను. ముందు ఉన్న పరిస్థితికి ఇప్పుడు ఉన్న పరిస్థితికి భేదం ఉన్నదా, లేదా, అభివృద్ధి జరిగిందా, లేదా, ముందు ఉన్న పరిస్థితికంటె ఇప్పటి పరిస్థితి అభివృద్ధి చెందిందా, అన్నది గమనించినట్లయితే—ముందు ఉన్న పరిస్థితికన్నా, ఇప్పుడు పరిస్థితి మరింత దిగజారి పోయిందనేది అందరూ గమనించాలి. ప్రభుత్వం రిసెటిల్-మెంట్ జరిగినట్లయితే, నీటిశిస్తు ప్రతి స్టోర్స్ క్రింద తగ్గించవలసి వస్తుందని మనవి చేస్తున్నాను. 40 ఏండ్లకు ముందు ఉన్న చెరువులన్నీ ఈ నాడు ఏ కండిషన్‌లో ఉన్నవి ? కొన్ని పూడిపోయినవి, కొన్నింటి కట్టలు తెగిపోయాయి, కొన్ని మరమతులు లేకుండా అలాగే పడిఉన్నాయి. నిన్నమొన్న నే జమీందారీ టాంక్స్ క్రింద కూడ నీటిశిస్తు పెంచినారు. ఇంతవరకు ఆ టాంక్స్ పూర్తిగా అభివృద్ధి చేయబడలేదు. అవన్నీ పూడిపోయి ఉన్నవి. వరవకాలవలు లేకుండా ఉన్నవి. కట్టలు తెగి పోయిఉన్నవి. అలాంటి పరిస్థితిలో ఉన్నటువంటి చెరువుల క్రింద కాలవల క్రింద నీటిశిస్తు అదనంగా పెంచటం అన్నది ఎంత నష్టమో ఆలోచించాలని కోరుతున్నాను. రిసెటిల్ మెంట్ చేసినట్లయితే ప్రతి చెరువు క్రింద శిస్తు తగ్గించవలసిఉంటుందే గాని, హెచ్చించవలసిన పరిస్థితి రాదని మనవి చేస్తున్నాను. చిత్తూరు జిల్లాలో చాలా చెరువులు ఉన్నవి. వాటికింత వరకు స్టాండర్డ్స్ ఫిక్సవ్ చేయనేలేదు. వాటికి స్టాండర్డ్స్ ఫిక్సవ్ చేయవలసి ఉన్నదని ప్రజాందోళన జరుగుతున్నదిగాని ఇంతవరకు స్టాండర్డ్స్ ఫిక్సవ్ చేయలేదు. ముందెన్నడో ఇతర జిల్లాలలో చెరువులకు స్టాండర్డ్స్ ఫిక్సవ్ చేసినారు. కాని ఈ నాడు వాటి పరిస్థితి చూస్తే—8 నెలలు నీరు పారు-తుందనుకొన్న చెరువు, నాలుగు నెలలుకూడ పారటంలేదు. 4 నెలలు నీరు పారుతుందనుకొన్న చెరువు, రెండు నెలలు కూడ పారటం లేదు. రెయిన్‌ఫాల్ చాలా తగ్గిపోతున్నది. పూర్వం మాదిరి చెరువులు నిండటం లేదు. ఉన్న ఆయకట్టులో ముప్పాతికవంతు భాగానికికూడ నీరు రావటం లేదు. చిత్తూరు జిల్లాలో ప్రతి చెరువు క్రింద, 60 ఎకరాలు, 100 ఎకరాల వరకు నీటిపారుదల లేకుండా ఉంటున్నవి. అక్కడ బావులు త్రవ్వించినా నీటివసతి లేకుండాఉంది. అటువంటి పరిస్థితిలో ప్రభుత్వం ఈ నాడు రైతుపైన శిస్తు ఎందుకు హెచ్చించా-లని అడుగుతున్నాను. తెలంగాణాలో నీటిశిస్తు 22 రు.లు చాలా హెచ్చుగా

ఉన్నది; ఆంధ్రలో 15 రు. ఉన్నది. ఆ రెండింటిని సమన్వయం చేయటానికి ఆంధ్రలో శిస్తు 17 రు.ల వరకు పెంచుతున్నామని ఇదివరకు మంత్రిగారు చెప్పారు. కాని ఇప్పుడు ఆ 17 రు.లను 27 రు.ల వరకు పెంచారు. తెలంగాణాలో ఉన్న రేటుకంటె కూడ ఇప్పుడు హెచ్చు చేసినారు. శిస్తు హెచ్చింపు చేయటానికి ఒక పద్ధతి—ఒక ప్రిన్సిపుల్ ఉండాలి. మాకు డబ్బు కావాలి కాబట్టి పన్నులు వేస్తున్నామంటే ఎట్లా? ఆంధ్రప్రదేశ్‌లో జనాభా 3 కోట్ల 60 లక్షల మంది ఉన్నారు. ప్రతిఒక్కరి తలమీద రెండు మూడు రూపాయలు పన్ను వేస్తే ప్రభుత్వానికి కావలసిన పదికోట్ల రూపాయలు వస్తుంది. అట్లా చేస్తారా? "నీవు మనిషిగా బ్రతికి ఉన్నావుకాబట్టి, నీకు ప్రొటక్షన్ ఈ స్టేటులో ఉన్నది కాబట్టి, నిన్ను ఎవరూ చంపకుండా చూస్తున్నాము కాబట్టి, నీపైనా సంవత్సరానికి 3 రు.లు పన్ను వేస్తున్నాము కనుక నీవు కట్టవలెను" అని అన్నప్పటికీ—అది కూడ ఒక ప్రిన్సిపుల్‌యే. ఆ విధంగా పదికోట్ల రూ.లు వసూలు చేయవచ్చును. అంతకంటే ఈ భూమిశిస్తు హెచ్చింపు న్యాయంగా ఉన్నదేమో ఆలోచించమని కోరుతున్నాను. ప్రభుత్వం రిసెటిల్‌మెంట్ జరిపితే రైతులకు లాభమే గాని, నష్టం ఉండదు. ఎందుకంటే, ప్రభుత్వం శిస్తులు తగ్గించవలసి వస్తుంది. అందుచేత ప్రభుత్వం రిసెటిల్‌మెంట్ జరిపించండి. కారణాలు చూపించి, శిస్తు హెచ్చు చేయండి. అంతేగాని ఇష్టం వచ్చినట్లు పన్ను పెంచితే మాత్రం దానిని తప్పనిసరిగా మేము ప్రతిఘటించ వలసివస్తుందని మనవి చేస్తున్నాను. ప్రొడక్టవిటీ విషయం ఆలోచిద్దాము. ప్రొడక్టివిటీ అన్నది దేనిమీద ఆధార పడిఉన్నది? ఉత్పత్తి పెరిగిందని ప్రభుత్వం చెబుతున్నది. రైతుల యొక్క శక్తిసామర్థ్యాల వల్ల, వారు ఎక్కువ ఎరువులు వాడినందువల్ల ఉత్పత్తి పెరిగిందా? లేక ప్రభుత్వం యొక్క సహాయం వల్ల పెరిగిందా అని అడుగుతున్నాను. ప్రభుత్వం రైతులకు ఏదైనా సర్వీసు రెండర్ చేస్తే, అందుకు వారిపై పన్ను అదనంగా వేస్తే ఎవరికి అభ్యంతరం లేదు. ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ ఇస్తున్నారు. దానికి చార్జి వసూలు చేస్తున్నారు. దానికెవరూ కాదనరు. చెరువులు కట్టిస్తూ, దానిక్రింద నీటిశిస్తు వేస్తున్నారు. నీటిశిస్తు వేసే ప్రిన్సిపుల్‌ను మేము ఒప్పుకొంటున్నాము. అయితే ఎంత వేయాలనేది ప్రశ్న. గవర్నమెంట్ ఒక చెరువు కట్టించి దాని క్రింద నీరు ఇస్తున్నప్పుడు—దాని వల్ల కొంత మంది లాభ పడుతున్నప్పుడు, వారు తీసుకొన్న నీటికి కొంత డబ్బు గవర్నమెంట్‌కు కట్టాలనే ప్రిన్సిపుల్‌ను మేము కూడ అంగీకరిస్తున్నాము. రైతులు తమంతట తాము ఎక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ ఉత్పత్తి చేసుకొంటే ఎందుకు శిస్తు చెల్లించాలో మంత్రిగారు తెలవివ్వాలని కోరుతున్నాము. Wells ఉన్నాయి. మన్రోగారి కాలంలో wells క్రింద కూడ irrigation tax ఉండేది. దాని మీద రైతులు అంతా అందోళన చేసినారు. నీరు గవర్నమెంటుదే కావచ్చు. ఈ నీరు వర్షంవల్ల వచ్చినది కాదు. రైతులు, తాము ఖర్చు పెట్టి బావులు త్రవ్వుకొని దానిలో నుంచి నీరు తీసుకొంటున్నారు. కాబట్టి wells క్రింద irrigation కు శిస్తు వేయడానికి వీలులేదు అని పట్టు పట్టినారు. మన్రోగారు కలెక్టరుగా ఉండిన కాలంలో ఆయన విచారించి అది అన్యాయం అని

wells క్రింద నీటిశిస్తు త్రోసివేసినారు. రైతులు ఎరువులు వేసుకొని ఎక్కువ కష్టపడి హెచ్చుగా పండించుకుంటున్నారు. దాని మీద tax వేయడానికి ప్రభుత్వానికి ఏమి అధికారం ఉన్నది. ఆ విధంగా వేయడం ఉత్పత్తిని నిరుత్సాహపరచడం అవునా కాదా అని నేను అడుగుతున్నాను. ఒకవేళ ఉత్పత్తి హెచ్చినప్పటికీ-హెచ్చలేదు అని సుందరయ్యగారు లెక్కల మూలకంగా ఋజువు చేసినారు-ప్రభుత్వం tax వేయడానికి ఉన్న ధర్మ సూత్రం ఏమిటో మనవి చేయవలెనని మంత్రిగారిని కోరుతున్నాను. Price of land పెరిగింది అని చెపుతున్నారు. Price of land అనేది inflation వల్ల ఏర్పడింది అని సుందరయ్యగారు చెప్పారు. భూమి ధర పెరగవచ్చు పెరిగినంత మాత్రాన రైతుకు వచ్చిన ఆదాయం ఏమిటి? భూమి అనేది ఒక saleable commodity కాదు. ఎప్పుడంటే అప్పుడు అమ్ముకునే వస్తువు కాదు అది ఉద్యోగాన్ని యిచ్చేది. అది ఎల్లప్పుడు రైతుకు ఉండితీరాలి. ఆయన వ్యవసాయం చేసుకుంటూ ఉంటాడు. ఆ విధంగా అది అతనికి ఉద్యోగసాధనం అందువల్ల భూమి వెల పెరిగినా అతనికి వచ్చేది ఏమిటి? ఒకవేళ అమ్మినా 4 వేల రూపాయలకు ఒక ఎకరం అమ్ముతాడు. అతనికి మరల ఉద్యోగం కావాలి. అందువల్ల వేరే ఎకరం కొనుక్కోవాలి. 4 వేల రూపాయలకు అమ్మినా తిరిగి, 4 వేల రూపాయలకు రాకపోతే యింకొక 200 యిచ్చి కొనవలసివస్తుంది. ఆ విధమైన పరిస్థితి ఈ దేశంలో ఉన్నది. ఇది land transfer మాత్రమే చూచి అమ్మినప్పటికీ దానివల్ల లాభం ఎవరికీలేదు. Land value పెరిగింది కనుక అతనిమీద శిస్తు వేస్తున్నాను అని అనడం సబబుకాదు. ఎప్పుడూ కూడ ఈ సూత్రాన్ని అంగీకరించడానికి వీలులేదు అని మనవి చేస్తున్నాను. ధరలు పెరిగినాయి అని చెప్పినారు. దానికి సంబంధించి సుందరయ్యగారు లెక్కలు చెప్పినారు. ఆ లెక్కలు నేను వివరించాల్సిన అవసరం లేదు. ముఖ్య మంత్రిగారు ఈ మధ్య చిత్తూరులో ఉపన్యాసం యిచ్చారు. నేను రాళ్ళల్లో రప్పల్లో పుట్టినాను. రైతులకష్టాలు నాకు ఎక్కువ తెలుసునని ఆయన చెప్పారు. 30 ఏండ్లముందు 2 రూపాయలు అమ్మిన ధాన్యం ఈనాడు 30 రూపాయలు అమ్ముతున్నది. ఆయన నిజంగా రాళ్ళల్లో రప్పల్లో పుట్టి ఉన్నట్లయితే, వ్యవసాయం ఒక్క దినం అయినా ఆయనచేసి ఉన్నట్లయితే ఆయన ఈమాట చెప్పేవారుకారు. ఆయనకు ధాన్యం అమ్మడమే తెలిసిందిగాని దానికి అయ్యే ఖర్చులు కాని నష్టంకాని ఆయనకు తెలిసినట్లు లేదు. మేడలలో పుట్టినారు. ధాన్యం తెచ్చియిస్తే దానిని అమ్ముకొనే పరిస్థితి ఆయనకు ఉన్నది. దానిని అమ్ముకొని డబ్బు గడించేవారు. అందువల్ల ఆయనకు అమ్మేధర హెచ్చు అయినదని తెలిసినది. కష్టపడి వ్యవసాయంచేసి ఉన్నట్లయితే ఆయనకు అందులో ఉన్న కష్టం ఏమిటో, ఖర్చు ఏమిటో తెలిసిఉండేది. ఖర్చు విషయం ఆయనకు తెలియదు ఖర్చును కూడ లెక్క వేయమని కోరుతున్నాను. శ్రీ తిమ్మారెడ్డిగారు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండేటప్పుడు పైలట్ ప్రాజెక్టు పెట్టమని చెప్పాము. తెలంగాణా సర్కార్స్, రాయలసీమా. ఈ మూడు ప్రాంతాలలో వ్యవసాయ ఖర్చు ఎంత అవుతున్నదో లెక్క వేయమని చెప్పాము. చేయలేదు ఈ తరువాత ఈ నాడు రెవెన్యూ మంత్రిగా ఉన్న రామ చంద్రారెడ్డిగారు ఆ

నాడు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నారు. వారు చేసినా బాగుండేది. ఖర్చులు ఎలా పెరిగినాయో, ఆదాయం ఎలా వస్తున్నదో లెక్కలు వేయండి హెచ్చు ఆదాయం వస్తున్నదని చెప్పేటట్టయితే ఈ పన్నులను ఒప్పుకొనే దానికి మేము సంసిద్ధంగా ఉన్నాము. అలాగ చేయడం లేదు. Settlements rates అన్నీ తీసివేస్తాము ప్రభుత్వమే వ్యవసాయం చేయిస్తుంది. అని ఇంతకు ముందు ఆహార శాఖా మంత్రిగా ఉండి ఈనాడు పన్నులు వేస్తున్న మంత్రిగారు ఈ సభలోనే చెప్పి ఉన్నారు. 448 విత్తనాల క్షేత్రాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నది 448 విత్తనాల క్షేత్రాలకు 24 లక్షల రూపాయలు ఖర్చు పెట్టింది. 11 లక్షల రూపాయలు మాత్రమే ఆదాయం వచ్చి 13 లక్షల రూపాయలు నష్టం వచ్చినదని యిక్కడే సమాధానం చెప్పి ఉన్నారు. శంఖు చక్రపురంలో మరొక ప్రయోగం చేసినారు. సహకార వ్యవసాయం అనేది శంఖుచక్ర పురంలో పెట్టి 300 ఎకరాలు 2 సంవత్సరాలు కృషి చేసినది. తరువాత లెక్కలు తేల్చినారు. మొన్ననే ఆహారశాఖ మంత్రి బలరామరెడ్డిగారు Advisory Committee report యిచ్చినారు. ఈ సంవత్సరం రు 5969-06-నష్టం వచ్చినదని అందులోనే ఉన్నది. విత్తనాలు క్షేత్రాలు ఎలాగ ఉన్నవో యింతకు ముందు చెప్పాను. ఉద్యోగుల అజమాయిషీ క్రింద సహకార వ్యవసాయం పేరుతో జరుగుతున్న దానిలో నష్టం వచ్చినదని తెలుస్తున్నది. ప్రభుత్వానికే నష్టం వస్తుంటే రైతులకు నష్టంరాదని ఎలా చెప్పగలరు? ఇలాగ ప్రభుత్వమే తన వ్యవసాయంలో నష్టం చూపిస్తున్నది. ఏ farm అయినా తీసుకోండి అలాగే జరుగుతూ ఉన్నది. ఆలాగ ఉన్నప్పుడు రైతులకు నష్టంరాదని ఎలా చెప్పగలరు? లాభం వచ్చిందని ఎలా చెప్పగలరు? ధరలు హెచ్చినాయి అని చెప్పవచ్చు. ఆ ధరలకే గదా produce అంతా అమ్మేది. ఆ విధంగా అమ్మినప్పటికి ప్రభుత్వానికి నష్టం వచ్చినప్పుడు రైతుకు ఎలాగ లాభం వస్తుంది? ప్రభుత్వానికి నష్టం వస్తున్నప్పుడు వారికి కూడ నష్టం వస్తుందని అంగీకరించండి. ప్రభుత్వానికి లాభం వచ్చేటట్లయితే వారికి కూడ లాభం వస్తోందని అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రభుత్వం దగ్గర ఏ data లేకుండా ఏ economic investigator యింతవరకు ఋజువు చేయనిది, ప్రభుత్వానికి లాభం వస్తోందని ఏవోమాటలు చెప్పిమమ్మల్ని అంగీకరించ మనేటట్లయితే అంగీకరించడానికి వీలుకాదని మనవి చేస్తున్నాను. భూమి మీద శిస్తు ఎందుకు ఉండాలనేది మా ప్రశ్న. శిస్తు తీసివేయాలని మొట్ట మొదటి నుంచి మేము అందోళన చేస్తునాము. మేమేకాదు ఎన్నో దినాల నుంచి కాంగ్రెసులో ఉన్న పెద్దలందరు అలాంటి దృష్టితోనే పని చేసినారు. 1925 లో నియమించిన Taxtion Enquiry Committee వారి report తీసి చూడండి. జోగేంద్రసింగ్ గారు వ్రాసి ఉన్నారు. Land tax అనేది సరైనది కాదు. దానిని తప్పనిసరిగా తీసివేయవలసిందే. Agricultural income tax అని పెట్టి, exemption limit పెట్టి ఆపైన దానికే tax ఉండాలి. కాని అంతకు తక్కువ దానికి ఉండకూడదని 1925 వ సంవత్సరంలో చెప్పినారు. Modern economics అంటున్నారు. ఇంకా ఏదేదో అంటున్నారు. ఎన్నో theories వచ్చినాయి. ఎన్ని theories వచ్చినా land tax అనేదానిని పట్టుకొని ఎందుకు

ఊగులాడు తున్నారని అడుగుతున్నాను. Land మీద ownership ఉన్నంత మాత్రాన tax కట్టవలసిన ప్రమేయం ఏమి ఉన్నది? దానిని బాగుపరచడానికి మీరు చేసిన సేవ ఏమి ఉన్నది? ఏ service render చేయకుండా భూమి ఉన్నదని పన్ను వేయడం మంచిది కాదు. కాబట్టి భూమిశిస్తు తీసివేయాలి. భూమిశిస్తు వల్ల వచ్చేది చాల తక్కువ. దానిని తీసివేసినా ప్రభుత్వాన్ని నడిపేదానికి వీలు ఉన్నది. ఇప్పుడు చేస్తున్న పన్నులన్నీ చేయడానికి వీలు ఉన్నది. భూమిశిస్తు తీసివేయాలని స్వతంత్ర పార్టీ తరపున మేము అందోళన చేస్తుంటే, కనీసం exemption limit అయినా పెట్టావని ఆందోళన చేస్తుంటే, 1955 సంవత్సరం ఎన్నికల ప్రణాళికలో 10 రూపాయలలోపు శిస్తు తీసివేస్తామని హామియిచ్చి ఉండి కూడ ఈనాడు మరల పెంచాలని అనుకోనడం సరైనటువంటి పద్ధతేమో మీరే ఆలోచించాలి. ఏ దేశంలోనైన కమిటిని వేయకుండా పరిశీలన చేయకుండా land tax గాని ఏదైనగాని రెండింతలు చేసినారేమో చెప్పమని కోరుతున్నారు. ఇంగ్లీషు వాళ్ళు ఉండే కాలంలో resettlement జరిగినప్పుడు తమిళనాడు జిల్లాలలో, గుంటూరు కృష్ణా జిల్లాలలో 2 అణాలు, మూడు అణాలు హెచ్చించాలనుకుంటే కమిటివేసి enquiry చేయించారా లేదా, దానికి వ్యతిరేకంగా తీర్పు చేయాలని ప్రజలు ఆందోళన చేస్తే దానిని నిలిపివేసినారా లేదా? ఆ విధంగా ప్రభుత్వం ఎందుకు చేయదు? రైతుల యొక్క ఆర్థిక పరిస్థితిని పరిశీలించండి. Electricity అని, ప్రాజెక్టులు అని, అంతా Commercial basis మీద నడుపుతూ వాటికి శిస్తులనుంచి పెడతామని చెప్పడం తప్ప థర్డ్ ఫైనాన్స్ కమిషన్ (Third Finance Commission) కు మన ప్రభుత్వంవారు ఒక రిపోర్టు యిచ్చివున్నారు. ఆ రిపోర్టులో ప్రభుత్వం ఏమి చెప్పింది? ప్రణాళికను అమలు జరుపడానికి పన్నెండున్నరకోట్లు మాకు కావాలి అన్నారు. ఇప్పుడు అమలు జరుపవలయుననుకుంటున్న పద్ధతి ప్రకారం తక్కువ ఖర్చుతో కార్యకలాపాలు సాగించవలసింది పోయి యింతంత ఖర్చులతో చేయబూనడం ఏ విధంగా సమంజసం అవుతుంది. దీనినంతా రైతుల నుండి గాబట్టాలని ప్రయత్నిస్తున్నారు. ఇది అంతా అన్‌ప్రొడక్టివ్ ఎక్స్పెండిచర్ అవునా ? కాదా ? గెజిటెడ్ అఫీసర్ల జీతాలు పెంచడానికి పన్నెండున్నర కోట్లు యిస్తున్నారు. అది మంచిదా, కాదా అనే విషయం వేరు. బ్లాకులలో రోజు రోజుకి ఉద్యోగులను పెంచుకుంటూపోతూ ఎన్నోకోట్ల రూపాయలు వారి క్రింద ఖర్చు పెడుతున్నారు. ఇదంతా అన్‌ప్రొడక్టివ్ ఎక్స్పెండిచర్ అవునా, కాదా ? అని అడుగుతున్నాను. ఈ విధానమువలన రైతు ఏమీ అభివృద్ధి కాడు. ఇందులో ఒక్క దమ్మిడీ కూడా ప్రభుత్వం రైతుపై గాని, సామాన్య వ్యవసాయకూలీపైగాని ఖర్చుపెట్టడం లేదు. సోషల్ సెక్యూరిటీ నిమిత్తంగాని, సోషల్ సర్వీస్ నిమిత్తంగాని ఒక్క దమ్మిడీకూడా దీనిలో నుండి ఖర్చు పెట్టడం లేదు. ఈ విధంగా రైతులపై సెస్సు వేసుకుంటూ పోతే తప్పనిసరిగా యీ చర్యను అసెంబ్లీలోనే గాక బయటకూడా ఎదిరించక తప్పదని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

* శ్రీ ఎ. వాసుదేవరావు (హుజూర్ నగర్):—అధ్యక్షా, రెవిన్యూమంత్రి గారు ప్రవేశ పెట్టిన యీ అదనపు శిస్తు బిల్లును నేను సూత్ర ప్రాయంగా

సమర్థిస్తున్నాను. వేసుకున్న అంచనాల మేరకు అభివృద్ధిని సాధించుకొనడానికి, ప్రణాళికల సైజు కూడ పెంచుకుంటూ పోతున్న యీ సమయములో అందుకు కావలసిన ఆదాయ వనరులు కూడా పెంచుకొనవలసిన అవసరమున్నదనే అంశము నిర్వివాదమైనదనే విషయము మనం అంగీకరించక తప్పదు. అయితే, నూటికి నూరుపాళ్లు హెచ్చింపు ఎంతవరకు సమంజసమనే విషయం కూడ మనముందు వుంటుంది. ఇది కొంతవరకు ప్రజలలో ఆందోళనకు దారి తీస్తుందనే విషయం వాస్తవమేగాని, పది సంవత్సరాలుగా దేశములో వివిధ రంగాలలో జరుగుతున్న అభివృద్ధి దృష్ట్యా, పెట్టుబడుల దృష్ట్యా, సాధించిన ఫలితాల దృష్ట్యా ఆలోచించినప్పుడు యిది ఏమంత కష్టసాధ్యమైనది కాదనిపిస్తుంది. ఎందుకంటే — మనకందరికి తెలుసు — నూటికి 80 మంది వ్యవసాయదారులు కలిగిన దేశం మనది. నూటికి 80 మందికి అభివృద్ధి కలుగజేసే కార్యక్రమాలు అమలు పరచవలసి వచ్చినప్పుడు వారు కొంత త్యాగం, సాహసం చూపవలసిన అవసరమున్నదని భావిస్తున్నాను. ఆ విధంగా ఆలోచించినప్పుడు అది ఏమంత పెద్ద భారంగా తోచదని మనవి జేస్తున్నాను. అయితే, బిల్లులో పొందుపరచబడిన కొన్ని అంశాలను సెలెక్టు కమిటీ స్థాయిలో గనుక సరిచేసుకుంటే సామాన్య పేద రైతుకు కొంతవరకు యిబ్బంది తొలగే విధంగా యీ బిల్లు రూపొందే అవకాశముందని మనవి జేస్తున్నాను. ఎనిమిది మాసాలకు పైగా నీటి పారుదల యిచ్చే ఆయకట్టుకు సంబంధించి ఏర్పాటు చేసిన మినిమమ్, మాక్సిమమ్ ఏర్పాటు చేశారో ఆ విధంగా అదనపు శిస్తు వసూలు చేయడానికి అభ్యంతరం వుండకూడదని నేను అనుకుంటున్నాను. అదే విధంగా 40, 50 ఎకరాల ఆయకట్టు కలిగిన కుంటలు అనేకం వున్నాయి. వీటికి సరియైన వనరులు లేవు. వర్షం వుండి, సంవత్సరానికి నాలుగు సార్లు నిండితేనే తప్ప అక్కడ పంటలు వుండవు. ఒక కారు పండించవలసివచ్చినా రైతు హెచ్చు భాగం మోటలపైనే ఆధారపడవలసివస్తున్నది. తెలంగాణాలో ఏక్ ఫస్లా అనే మాగాణి శిస్తు అమలులోవుంది. వీటిని కొత్తగా వేయబోయే అదనపు శిస్తు నుండి మినహాయిస్తే బాగుంటుందని మనవి జేస్తున్నాను. బాగుగా సాగుకు లాయకీ అయి, ఫలసాయం యిస్తున్న మెరక భూములపై నూటికి నూరుపాళ్లు శిస్తు విధించడంలో అసమంజసమేమీ కాదని మనవి జేస్తున్నాను. ఈ సందర్భములో తెలంగాణా ప్రాంతములోని నల్లగొండ జిల్లాను గూర్చి చెప్పదలచుకున్నాను. రాళ్లురప్పలతో, తుప్పలతో నిండి, ఎందుకూ పనికిరాని భూమి అక్కడ ఎక్కువగా వుంది. పోగొట్టు కొనడమెందుకనే ఉద్దేశముతో రైతులు, ఆ భూములను ఇంకా వుంచుకున్నారు తప్ప వాటివలన వారికి ఏమీ ఎక్కువ ఉపయోగము లేదు. అటువంటి సాగుకు లాయకీగాని, రైతుల క్రిందవున్న భూములను కూడా దీని నుండి మినహాయించవలసిందిగా కోరుతున్నాను. ఈ సమయములో సర్వే సెటిల్మెంటును గూర్చి కూడ ఆలోచించవలసివుంది. ఎప్పుడో చాలా పూర్వకాలంలో 30, 40 సంవత్సరాల క్రిందట యిది జరిగినట్లు కనబడుతున్నది. ఈ లోపల మనకు స్వతంత్రం రావడం జమీందారీ, జాగీర్దారీ, ముక్తాదారీలను మనం రద్దు చేసుకొనడం జరిగిందికూడ, రీసెటిల్మెంటు జరిగిన

ఫలితంగా ఆయా ప్రాంతాలలో 75 శాతము వరకు శిస్తు పెరిగినది. వీటిని కూడ అదనపు శిస్తు నుండి మినహాయిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. ఆ విధంగా ఆ ప్రాంతములోని రైతాంగానికి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ బిల్లులో తొమ్మిదవ నిబంధన యొక్క అయిదవ ఉపనిబంధనలో సర్ ఛార్జి గూర్చి చెప్పారు. ఇంతవరకు ఎక్కడయితే కాగితాలపైననే వుండి, వసూలు చేయబడకుండ వున్నదో అక్కడ దానిని రద్దు చేయడం ద్వారా గూడ రైతాంగానికి కొంత మేలు జరుగుతుందని మనవి జేస్తున్నాను. ప్రణాళికలను సక్రమముగా అమలు జరుపుకొనుటకు కావలసిన వనరుల గూర్చి చెబుతూ ప్రతి పక్షనాయకులు శ్రీ సుందరయ్యగారు ప్రొహిబిషన్ గూర్చి చెప్పారు. దానిని రద్దు చేస్తే 15 కోట్ల రూపాయలు ఆదాయంగా వస్తుందన్నారు. అయితే యీ 15 కోట్ల రూపాయలు ఎవరు యిస్తున్నారు? ఇది పేద ప్రజానీకం నుండే వస్తున్నది. వారి రక్తమాంసాలు పీల్చి పిప్పి చేయబడడం ద్వారానే యిది వస్తున్నది. తాము చెల్లిస్తున్నామనే విషయం త్రాగుతున్నప్పుడు వారికి తెలియకపోవచ్చు. అంత మాత్రం చేత యిది పేద రైతాంగం, సామాన్య ప్రజలు చెల్లించడం లేదనడానికి వీలు లేదు. ఈ విషయాలను ప్రధానంగా ఆధారం చేసుకుని నేనీ బిల్లును సమర్థించడం జరుగుతున్నది. సెలెక్టు కమిటీ స్థాయిలో వచ్చిన అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని, యీ బిల్లును రైతాంగంయొక్క అభివృద్ధికి పాటుపడే విధంగా రూపొందించవలసిందిగా కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی (پتھر گٹی) - مسٹر اسپیکر سر - آج ایوان میں جس مسئلہ پر بحث ہورہی ہے وہ بنیادی چیزوں میں تغیرپیدا کرنے والا مسئلہ ہے سنٹرکا بجٹ آیا اسکے ساتھ کچھ ٹکسس آئے آندھرا پردیش کا بجٹ آیا اسکےساتھ ٹکس میں کچھ اضاقہ ہوا اس طرح ہماری زندگیوں میں تغیر پیدا ہوا اور مصائب میں کھوگئے - ہمارے منصوبوں کو پورا کرنے کے لئے پیسے کی ضرورت ہے لیکن اس طرح حکومت کی تن آسانی معلوم ہوتی ہے کہ ٹیکس لیکر دولت میں اضافہ کیا جائے - عوام اس ٹکس کے بوجھ کو قبول کرنے کے لیے تیار ہیں یا نہیں یہ بھی نہیں دیکھا جاتا - عوامی زندگی میں تغیر پیدا ہوگیا ہے - اناج کی قیمتیں زیادہ ہوگئی ہیں اور زیادہ ہونگی - جو غربت میں ہیں جو نان شبینہ کو محتاج ہیں جب اناج کی قیمتوں میں اور اضافہ ہوگا اسوقت انکا کیا حال ہوگا حکومت کو چاہئے کہ وہ ان امور کو محسوس کرے - ۱۰ لاکھ روپیہ خاص طورپر شہر حیدرآباد سے بیروزگاری کو دور کرنے کے لیے رکھے گئے ہیں اس طرح دوا کی جارہی ہے لیکن میں سمجھتا ہوں کہ یہ دس لاکھ روپیہ بھی بے فائدہ ہوکر رہجائیں گے - شہرحیدرآباد کا یہ عالم ہے کہ دختران شہرمغموم جوانیاں بن چکی ہیں -

تلنگانے کی زمینات آندھرا کی زمینات کے مقابلہ میں اچھی نہیں ہیں وہ ایسی زمینات ہیں جو صرف جانور چرانے کے کام آسکتی ہیں ان پر چودہ آنے

محاصل کا اضافہ کیا جائے تو عوامی زندگی لسکو برداشت کرنے کے لیے تیار نہیں ہے۔ الکشن سے پہلے وعدہ کیا گیا تھا کہ کوئی ٹکس نہیں لگایا جائیگا ۔ اگر سوئیٹزرلینڈ جیسی جگہ ہوتی تو میں سمجھتا ہوں کہ عوام اس بل کو واپس لینے پر حکومت کو مجبور کرتے ۔ باہر یہ کہا جاتا ہے کہ سیوا کیجاتی ہے عوام چونکہ اس کے سخت مخالف ہیں اس لیے ان پر اب ٹکس کا بوجھ نہیں ڈالا جاسکتا ۔ اس میں شک نہیں کہ ترقی کرنا ہے لیکن میں پوچھتا ہوں کہ یہ ترقی کس کیلیے ہورہی ہے۔ عوام کی فلاح و بہبودی کے لئے ترقی کیجاتی ہے ایک طرف انکی زندگی کو بڑھانے کے لیے کوشش کیجارہی ہے اور دوسری طرف ایسے طریقے اختیار کئے جارہے ہیں کہ وہ جان بلب ہو جائیں ۔میں سمجھتا ہوں کہ یہ ترقی اور منصوبے پورے ہوجائیں گے لیکن اسوقت تک عوام ان سے استفادہ کرنے کے لیے زندہ نہ رہ سکیں گے بلکہ نام باقی رہ جائے گا ۔ ہزاروں عوام ایسے ہیں جو خودکشی کا شکار ہورہے ہیں۔ اگر الکشن سے پہلے اس قسم کے ٹکسس پیش کئے جاتے تو وہ بھی جان لیتے ۔ جمہوری حکومتوں میں ایسی مثال نہیں دیکھی جاتی ۔ عوامی مسائل کو حل کرنے کے لیے اس کی ضرورت سمجھی جاتی ہے تو واقعی اس مین نیک نیتی تھی تو پھر الکشن سے پہلے کیوں نہیں پیش کیا گیا ۔ ان حالات میں اسکی جتنی بھی مخالفت کیجائے کم ہے کیونکہ ہر مکتب خیال سے اسکی مخالفت کی جارہی ہے۔کوئی اسکو برداشت کرنے کیلئے تیار نہیں ہے اسلیے میں حکومت سے اپیل کرونگا کہ وہ اس بل کو واپس لے لے یا پبلک کی رائے معلوم کی جائے تو اس کا اندازہ ہوگا کہ عوام کس قدر بے چین ہیں عوام اس قابل نہیں ہیں کہ اس بل کو قبول کریں ۔ اگر لسکو نافذ کیا گیا تو اس کا نتیجہ یہ ہوگا کہ لوگ اور بھی دانے دانے کو اور تار تار کو ترس جائیں گے ۔ خواہ حکومت کی جانب سے سستے غلہ کی کتنی بھی دکانیں قائم کیجائیں لیکن زمینات پر ٹکس کے اضافہ کے نتیجہ میں عوام کی قوت خرید ختم ہوجائیگی ۔ یہ استدلال کہ زمین کی قیمتیں بڑھ رہی ہیں اس لیے ٹکس میں اضافہ کیاجانا ناگزیر ہے ۔ حالات کا تقاضہ ہے بیان کیا گیا لیکن میں پوچھتا ہون کہ وہ کیا حالات ہیں۔ یہاں جو کمیٹی بٹھائی گئی ہے وہ قابل ضرور تھی لیکن غور کیا جائے تو معلوم ہوگا کہ اس کمیٹی میں ایک ایک دو دو کاشتکار ہوتے تو انکو محسوس ہوتا کہ انکے احساسات کیا ہیں ۔ میں کہونگا کہ جس طریقہ سے ٹکسوں میں اضافہ کیا جارہا ہے وہ مناسب نہیں ہے ۔ آمدنی بڑھانا ہی مقصود ہے تو اسکے لیے کئی ذرائع ہوسکتے ہیں ۔کئی شعبے ہوسکتے ہیں جن سے ہم اپنی زندگیوں کو خوشحال بنا سکتے ہیں ۔ خوشحالی کے معنی یہ نہیں ہیں کہ ٹکس میں اضافہ کیا جائے ۔ بہت سے ذرائع ہیں جن سے دولت میں اضافہ کرسکتے ہیں لیکن آسان طریقہ یہ سوچا جارہا ہے ۔ اسکا نتیجہ بھی وہی

ہوگا جو آج ہم دیکھ رہے ہیں یعنی بھیانک بیروزگاری - جسکا اندازہ شاید حکومت نے بھی کیا ہے- خود وزیروں نے تسلیم کیا ہے کہ بیروزگاری ہےاور اس کی جانب توجہ کرنی چاہئے - پھر یہ قول و فعل کا تضاد کیوں- کہا جاتا ہے کہ جو کچھ کیا جارہا ہے وہ تمہاری خوشحالی کے لیے کیا جارہا ہے- لیکن میں پوچھتا ہوں کہ کہاں ہے وہ خوشحالی - ہم کب خوشحالی کو دیکھیں گے کیا عوام اوس خوشحالی کو دیکھنے کے لیے زندہ بھی رہینگے جس کو آپ لانا چاہتے ہیں - کیا انکے بچے آئندہ چلکر تعلیم پاسکینگے یا انکی صحیح طور پر نشونما ہوسکے گی - کیا وہ صحیح غورو فکر کے لائق ہوسکینگے ہرگز نہیں - جب ماںباپ اپنے بچوں کو تعلیم دلانے کے موقف ہی میں نہ ہوں انکو مناسب غذا نہ فراہم کرسکیں تو کیا ترقی کیجاسکے گی ہم کو عوام کی بھلائی کے لیے سوچنا ہوگا - ان حالات میں میری رائے یہ ہے کہ اس بل کے تعلق سے رائےعامہ معلوم کیجائے تو بہتر ہوگا-

میں اسپیکر صاحب کاشکر گزار ہوں کہ انہوں نے مجھے تقریر کا موقع دیا -

శ్రీ వి. శ్రీకృష్ణ :— అధ్యక్షా, ఈ బిల్లును బలపరుస్తూ గౌ॥ సభ్యులు మాట్లాడిన విషయంలో ఒక వాదన వస్తోంది. "ప్రణాళికా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటే డబ్బు కావాలికదా, ప్రణాళిక జయప్రదం కావాలని కోరేవారు కూడా పన్నులు వేయడానికి అభ్యంతరాలు చెపుతున్నారు, నిర్మాణాత్మక మైన సూచనలు చేయడానికి బదులు యీరకమైన అభ్యంతరాలు, ఆటంకాలు దేశపురోభివృద్ధికి ప్రణాళికల లక్ష్య సాధనకు కల్గించడం మంచిది కాదని" వారు చెబుతున్నారు. మన దేశప్రజలు, యిక్కడవున్న మనం అంతా వాంఛించేది దేశాభివృద్ధి. అటువంటి అభివృద్ధిని సాధించడానికి సమగ్రమైనదైనా అసమగ్రమైనదైనా, ప్రణాళికను అమలుచేయడానికి చేసే కృషిని ప్రభుత్వంచేసే ప్రతిమంచి చెడ్డకూ అడ్డం పెట్టుకోవడానికి ప్రయత్నం చేయడం మంచిదికాదు. ప్రణాళిక జయప్రదం కావాలంటే దానికి కావలసినది ధనం. దేశంలో వనరులెట్లా వున్నాయి, ఆదాయాలు ఎట్లా పెంచుకోవాలి అనేది చూడాలి. కావలసిన ధనాన్ని సేకరించేందుకు సమగ్రమైన సూచనలకు ప్రతిపక్షంనుంచి ప్రతిపక్ష నాయకులు యిచ్చారు. ఇప్పుడ శాసనసభ ముందుకు తెచ్చిన బిల్లులో వున్న వుద్దేశాలు, అందుకు వారు చెప్పిన కారణాలు వాస్తవమైనవా, కాదా, సమంజసమైనవా, కాదా అనే విషయం పరిశీలించాలి. Statement of objects and reasons లో ఈ బిల్లునకు మూల కారణాలేవి చెప్పారో ఆకారణాలు సరియైనవి అవునా, కాదా పరిశీలించాలి. System outmoded కాబట్టి మార్చాలని మొదట చెప్పారు. ఇపుడున్నది పాతకాలపు పద్ధతి అనే విషయంలో ప్రతిపక్షానికి కూడా ఎటువంటి సంदేహమూ లేదు.

(*Srimathi Roda Mistry in the chair.*)

స్వతంత్రం పోరాటం రోజులలో కాని, గత పదిహేను సంవత్సరాలుగా కాని, ఎన్నికల ప్రణాళికలలో కాని పార్టీలు, సంస్థలు చేసిన తీర్మానాలలో కాని ఇపుడుండే పద్ధతి మార్చాలని చెబుతూ చెప్పిన కారణాలు ఒకటి అయితే ఇపుడు చెప్పిన కారణాలు మరొకటి. ఎందుకు పాతకాలపు పద్ధతి అన్నాము? అసలు బ్రిటిషు పరిపాలన కాలంలో పన్నుల విధానమే లోపభూయిష్టంగా ఉందని రైతు కుటుంబ పోషణకు చాలీచాలని ఆదాయంవచ్చే భూములపై పన్నులు వేసారని, బ్రతకడానికే చాలీచాలని ఆదాయంవచ్చే వారిపై పన్నువేయడం తప్పనీ అలాంటి విధానం మార్చాలని జాతీయోద్యమ కాలంలో చెప్పాము. 1955 ఎన్నికలలో చెప్పాము. 1957 ఎన్నికలలో చెప్పాము. 1962 లో కూడా చెప్పాము. వెనుకటి మన తీర్మానాలు, ప్రణాళికలు చూచుకుంటే పాతకాలపుపద్ధతి మార్చాలనిచెప్పిన కారణాలు వేరు; వాటిని ఎందుకు మరచిపోయారో తెలియదు. చిన్న కమతాలపై వచ్చే ఆదాయంపై పన్ను వేయకూడదని చెప్పే కారణం ఇక్కడ చెప్పడం జరుగలేదు. రెండవది పంట పెరిగిందని చెప్పారు, కారణం ఏమిటంటే ప్రభుత్వం కలిగించిన సౌకర్యాలని చెప్పారు. పంటలు పెంచే విషయమై ప్రభుత్వం ఏ సౌకర్యాలు కలిగించలేదని చెప్పము. మైనర్ ఇరిగేషన్ సౌకర్యాలు, యితర సౌకర్యాలు చేసారు. అయితే పంట అభివృద్ధి చేయాలంటే అందుకు అవసరమైన సదుపాయాలు ప్రభుత్వం రైతునకు చేస్తోందా అంటే మా జిల్లాకు సంబంధించిన పంటలను గురించి చెబుతాను. పంటకు ముఖ్యంగా కావలసింది ఎరువు. ఇతరత్రా వచ్చే cattle manure స్వల్పంగా ఉంటోంది. వెనుక వుంటూండేపాటి దిబ్బలు కూడా హరించిపోయాయి. కెమికల్ మెన్యూర్స్ వాడవలసివస్తోంది. రైతులపై పన్నులవిధించే ప్రభుత్వం రైతులకు అవసరమైన అమోనియం సల్ఫేటు విషయంలో అందుబాటు చేయడానికి ఏమి ప్రయత్నం చేసినదనే విషయమై సమాధానం చెప్పవలసిఉంది. ప్రభుత్వ యాజమాన్యం క్రింద నడిచే సింద్రీ ఫ్యాక్టరీనుంచి వచ్చే అమోనియం సల్ఫేటు ex-mill రేటు బస్తా రు. 29 లుంటే, డిపోకు వచ్చేసరికి దాని కంట్రోలు రేటు బస్తా రు. 39.20 లుంటే ఏ రైతునకు ఏ డిపోలోను కంట్రోలు రేటునకు దొరకడంలేదు. రు. 95 లు నుంచి రు. 115 వరకు పెట్టి కొనుక్కోవలసి వస్తున్నదనే ప్రభుత్వం గమనించిందా? బ్లాక్ మార్కెటులో రు. 95 లు నుంచి 115 లు వరకు పెట్టి ఎరువులు కొని భూములు పండిస్తూంటే ఆ సౌకర్యం కలిగించకుండా పన్నులు పెంచే విషయంలోనే ఇంత ఆసక్తి, ఆదుర్దా ఎందుకు? ఈ మధ్య పెరిగిన రేట్ల దృష్ట్యా రైతునకు సక్రమమైన ధరకు వ్యవసాయ పనిముట్లు అందించే ప్రయత్నం చేస్తున్నారా? మా ప్రాంతంలో పొగాకు పండిస్తున్నారు. అందుకు బొగ్గు కావాలి. ఈరోజున రైతులు మార్కెటులోనికిపోయి బొగ్గు కొనుక్కోవాలంటే కష్టంగా ఉంది. జిల్లాలో వుండే Coal supply Co-operative Societyవారు తమకు 50% కోటా ఇస్తే loading and unloading ఖర్చులు టన్నుకు ఎనిమిది అణాలు వేసుకుని రైతులకు సప్లై చేస్తామని పదే పదే విజ్ఞప్తులు పంపుకున్నా ప్రవేటు కోల్ డీలర్సుకు కోటాలు ఇచ్చి రు. 2-13-0 వరకు టన్నుకు loading and unloading charges

తీసుకోవచ్చునని అనుమతించి retail commission రు. 2-8-0 లు కలుపుకో వచ్చునని చెప్పి ఇస్తూంటే వారు వాగెన్లు విడగొట్టి టన్నుకు 3/4 టన్ను చొప్పున అమ్ముతూంటే టన్నుకు రు. 8 లు అదనంగా భరించవలసి వస్తోంది. ఇట్లా అవస్థపడి దొంగ మార్కెటులో కొనుక్కుంటున్నారు. దాదాపు 9 సంవత్సరాల నుంచి జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు పంపినా సహకారోద్యమం అనైనా ప్రోత్సహించకుండా. పన్నులు పెంచడానికి మాత్రం ఆసక్తి చూపుతున్నారు. ఇంకా సిమెంటు మొదలైన అనేక అవసర వస్తువులను గురించి కూడా చెప్పవచ్చును. పంటల ధరలు పెరిగాయని ఒకటి చెబుతున్నారు. వాస్తవమే, ఎట్లా పెరిగాయి, ఆ పెరుగుదల ఎవరికి లాభిస్తోంది అనేది పరిశీలించాలి. మెట్ట ప్రాంతాలలోని కాయ ధాన్యాల ధరలు All India wholesale price index బట్టి చూస్తే 1953, 1962 మధ్య కాయ ధాన్యాల పెరుకుదల slight గానే ఉంటున్నది. పారిశ్రామిక వస్తువుల పెరుగుదల మాత్రం 25% వరకు ఉన్నదని తెలుస్తోంది. ఇతర జీవిత అవసర వస్తువుల ధరలుకూడా 23 % వరకు పెరిగాయి. రైతులకు అవసరమైన ఇతర వస్తువుల ధరలు 25 % వరకు పెరిగితే కాయ ధాన్యాల ధరలో మాత్రం కొద్ది మార్పే ఉన్నదనే విషయం All India wholesale price index బట్టి తెలుస్తున్నది. మాగాణి ప్రాంతాలలో పండించే వరి ధర పెరిగిందని అంటున్నారు. అదికూడా నిజమే. అయితే ఈ ధరల పెరుగుదలవల్ల ఎవరికి అనుభవం కలుగుతోందని చూస్తే రెండెకరాలు, మూడెకరాలు ఉన్నవారికి ఏ అనుభవం కలగడంలేదు. వారికి అమ్ముకునేందుకు అదనపు ధాన్యంవుండదు. కొద్దిగా అమ్మినా అటువంటి వారందరూ కిస్తీలు కట్టుకోడానికి పంట కళ్లంలోనే అమ్ముకూంటూంటారు. పంట కళ్లంలో ధర ఎట్లా ఉంటోంది; తరువాత కార్తీక మాసం ప్రాంతంలో ఎట్లా వుంటోంది అని ఆలోచిస్తే ధరల పెరుగుదలవల్ల వేలకొలది ఎకరాలున్నవారికే తప్ప ధాన్యాన్ని నిలువ అట్టే పెట్టుకునేవారికేతప్ప ఎట్టి ప్రయోజనం సామాన్య రైతునకు ఉండడంలేదని స్పష్టమవుతుంది. పొగాకు, మిర్చి, పసుపు మొదలైన వ్యాపార పంటలున్నాయి. వాటి ధరలు అస్థిరంగా ఒక సంవత్సరం రు. 500 లు వుంటే మరొక సంవత్సరం రు. 300 లు వుంటున్నాయి. వ్యవసాయ ఖర్చులే గిట్టుబాటుకాని పరిస్థితులు వస్తున్నాయి. ఏ తెగుళ్లు లేకుండావుంటే మిర్చికి ఆ సంవత్సరం బైట పడతారు. పంటకు తెగుళ్ళు పట్టినా పన్నులకు తెగుళ్లు పట్టవు. ఇలాంటి పరిస్థితులలో వ్యాపార పంటలకు మార్కెటు సదుపాయాలు కలిగించడానికి ప్రయత్నం చేస్తున్నారా? వారి పంటలు నష్టపడితే ఏమైనా సదుపాయాలు కలిగిస్తున్నారా? ఈ రకమైన ఆలోచన లేకుండా రైతులు పెరిగారు, బలిశారు కాబట్టి వారిపై కొంత బరువు వేస్తే మోయగలరు అన్న ధోరణిలో బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందని నా అభిప్రాయం. ఇవ్వాళ రైతులు పన్నుల భారాన్ని యిదివరకే అధికంగా మోస్తున్నారనే విషయం మరచిపోకూడదు. ఏ పన్ను వేసినా రైతుమీదనే పడుతున్నది. భూమి మీద గతంలో వేసినవి అట్టేపెట్టి సేల్సుటాక్సు వేసినది, పెంచినది ఎవరిమీద పడుతుంది? వ్యాపారస్థులు కడుతున్నారా? రైతు

మార్కెట్టులో కొనే ప్రతి వస్తువుమీద సేల్సుటాక్సు కలిపే వసూలు చేస్తున్నారు కదా; పరోక్షపు పన్నుల భారం కొనుగోలుదారైన రైతుమీద పడుతుంది కదా? కేంద్ర ప్రభుత్వం indirect taxes ను పెంచివేస్తున్నది. అగ్గిపెట్టెలమీద ఎక్సయిజు డ్యూటీ పెరుగుతుంది, కిరసనాయిలుమీద పెరుగుతుంది, కాఫీ, టీలమీద పెరుగుతుంది, పంచదారమీద పెరుగుతుంది, గుడ్డమీద పెరుగుతుంది. ఇవన్నికూడా జనాభాలు నూటికి 80 మంది ఉన్న రైతులమీద పడుతాయనేమాట మరచిపోకూడదు. పన్నులభారం ఎక్కువగా ఉన్నప్పుడు ఈ బిల్లు ప్రవేశపెడుతూ మంత్రిగారు యిది పెద్ద భారంకాదని 5 కోట్లేనని చెప్పారు. ప్రతిపక్షనాయకులు కొన్ని అంకెలు యిచ్చారు. పత్రికలు కొంత వ్యాఖ్యానం చేశాయి. ప్రజాసంస్థలు యిచ్చిన వివరాలున్నాయి. అసలు పన్నులు వేసేటప్పుడు కేంద్ర మంత్రులకు రాష్ట్రమంత్రులకు ఒక సాంప్రదాయం ఏర్పడింది. పన్నులద్వారా వచ్చే డబ్బును తక్కువచేసి చెప్పడం ఒక టెక్నికల్ అయిపోయిందని ఆడిటర్ జనరల్ రిమార్కు చేశారు. వేసేటప్పుడు తక్కువనిచెప్పి తరువాత పట్టుకుని పిండడం ప్రభుత్వానికి ఒక టెక్నిక్ అయినదని గమనిస్తే 5 కోట్లు లేక కొంతమంది అంచనా వేస్తున్నట్లు సెస్సులతోకలిపి అదనపు భారం 15 కోట్లవరకు పోతుందని మరచిపోరాదు. ఇదివరకే భారం మోస్తున్నవారిమీద మరింత భారం వేస్తే చివరకు పొదుగు ఎండిన ఆవును పాలుపిండితే పాలురావు, రక్తంవస్తుంది, జాడించి తంతుంది. ఆ పరిస్థితి తీసుకురాకూడదు. అందుచేత ఈ బిల్లును రద్దు చేసి సక్రమమైన పద్ధతిలో పన్నులవిధానం రూపొందించే ప్రయత్నం చేయాలని నామనవి. ప్రతిపక్షం నిర్మాణాత్మక సూచనలు చేయదని విమర్శ ఉన్నది. ప్రతిపక్షనాయకులు యిచ్చిన ఉపన్యాసం సాంతంగా వింటే సూచనలు పాతవని అంటున్నారు. అమలుపరచేదాకా ఆ సూచనలు చేయక తప్పదు. దేశంలోని ఆర్థిక విధానాన్ని చక్కబెట్టాలన్నా, ప్రణాళికకు వనరులు సమకూర్చుకోవాలన్నా ఆ సూచనలను అమలుపరచేవరకు, ఎంతసేపూ బీదలమీదవేస్తూ, ఎంత వేసినా కాదనలేని మూగజనం మీదవేసే అలవాటు మానేవరకు మా విమర్శ తప్పదు. అలాంటి అలవాటు మార్చుకుని కావలసిన వనరులు సక్రమంగా సమకూర్చుకోవాలి. పంటచేను కోసుకుంటే పుట్లెడు గింజలు రాలుతాయి. కాని పరిగె ఏరుకుంటే బస్తాగింజలు దొరకవు. ఈ పద్ధతిలో ప్రణాళికకు డబ్బు వస్తుందనుకుంటే పొరపాటు. నిర్మాణాత్మకమైన సూచనలు చేశాము. కేంద్రంనుంచి రాబట్టుకోడానికి కృషిచేద్దాము. మనంవేసే పన్నులను కట్టగలిగినవారిమీద వేద్దాం. కొంతవరకు limit పెట్టి ఆపైన ఉన్నవారి ఆదాయములనుబట్టి graded taxes ను sliding scale పద్ధతిమీద వేస్తే అంత భారం ఉండదు. సామాన్య ప్రజలమీద పడదు. అది రెండవ సూచన. మూడవ సూచన నాగార్జునసాగర్ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా తీసుకోవాలని. గత శాసనసభ తీర్మానంకూడా కేంద్రానికి చేసినది. కేంద్రం నిరాకరించింది. నిరాకరిస్తే యికముందు కూడా మనపని మనం తలవంచుకొని నెరవేర్చుకోడానికి ముందుకు పోతున్నాం. అస్సాంలో యిలాంటి జాతీయ సమస్యను కేంద్రం అంగీకరించకపోతే ప్రభుత్వము, ప్రజలు గట్టిగా కృషిచేసి నూనెశుద్ధి కర్మా

గారాన్ని సాధించుకున్నారు. మనకంటె తక్కువ జనాభా అయినప్పటికి, మనం సుమారు నాలుగు కోట్ల జనాభా ఉన్న మనం అలాంటి సామర్థ్యాన్ని ప్రదర్శించాలి. ఉత్తరాదిలో మూడు ప్రాజెక్టులకు బాధ్యత తీసుకున్న కేంద్రం ఆర్థిక వనరులు లేని మన ప్రాజెక్టులను జాగుచేసినందువల్ల అనవసరంగా లేనిపోని భారాన్ని ప్రజలమీద వేయవలసి వస్తుంది. కేంద్రంనుంచి రావలసినది రాబట్టాలి. కనీసం నాగార్జునసాగరు ప్రాజెక్టును కేంద్రం బాధ్యత వహించి నిర్మించాలనే జాతీయకోరికపై మనం నిలబడి కేంద్రంనుంచి రాబట్టుకోకపోతే యిలాంటి పరిస్థితులు తప్పవు. అసమర్థుని జీవయాత్ర గడుపుదామనీ అనుకోవడం కంటె సమర్థతతో కేంద్రం వద్దనుండి మన న్యాయమైన కోర్కెను సాధించే ప్రయత్నం చేస్తే సంవత్సరానికి సుమారు పదికోట్ల రూపాయలు మన బడ్జెటునుంచి ఖర్చు పెట్టుకోవలసిన అవసరం తప్పుతుందని గమనించాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఇవన్నీ పరిశీలించినప్పుడు నిర్మాత్మకమైన సూచనలున్నాయని అర్థమవుతుంది. కేం ద్రాన్ని కోరిన తరువాత వారు యివ్వరని చెప్పిన తరువాత ఉపన్యాసాలవల్ల ప్రయోజనం ఏమిటని గౌరవసభ్యులు చెప్పారు. వాస్తవానికి ఉపన్యాసాలవల్ల ప్రయోజనంకాదు. జాతి మంచి కోసం న్యాయమైన హక్కు కోసం గట్టిగా శాసనసభ తరఫున గాని ప్రజల ఐక్యతవల్లగాని కేంద్రం నుంచి మన ఆంధ్ర రాష్ట్రానికి కావలసిన ప్రత్యేకమైన న్యాయమైన కోర్కెను సాధించుకోవాలి. దానికోసం తప్పనిసరి అయితే ఒకరకమైన చర్యతీసుకుని ఒత్తిడిచేసి కేంద్రంనుంచి సాధించడానికి ప్రయత్నం అవసరం. అలాంటి దానికి పూనుకోకుండా ప్రజలమీద పన్నుల భారాన్ని పెంచే కార్యక్రమం తలపెడితే చాల చిక్కులు వస్తాయి. అనేక ప్రాంతాలలో ప్రజలు నిరసన తెలిపారు. వారి ఆవేదనను ప్రభుత్వం గమనించి బిల్లును ఉపసంహరించుకోడం మంచిదని నా అభిప్రాయం. ఇక్కడకు 30 మైళ్ల దూరంలో ఉన్న నరసాపూర్ వెళ్లాను. చద్దిమూటలు కట్టుకుని చుట్టుప్రక్కలనున్న గ్రామాలనుంచి వేలాది ప్రజలు బహిరంగ సభకువచ్చి పన్నులు భరించలేమని నిరసన, అసమ్మతి తెలియజేసిన పరిస్థితులున్నాయి. మొత్తం రాష్ట్రంలో అన్నిచోట్ల మిత్రులు చెప్పిన పరిస్థితులనుబట్టి ఈ పన్నుల భారాన్ని మోయలేమని అసంతృప్తిలో ప్రజలున్నారని తెలుస్తోంది. నీళ్లక్రింద నిప్పుపెడితే గంటసేపు వేడెక్కి సురసురమంటుంది. 100 డిగ్రీలు దాటినతరువాత ఆవిరవుతుంది. అదేవిధముగా రైతులమీద భారం కూడా **boiling point** కు వచ్చింది. భరించలేక అసంతృప్తిని మరొక రూపంలో వ్యక్తం అయే పరిస్థితులు వచ్చాయి. దీనికి బాధ్యత ప్రతిపక్షానిదని నిందించి ప్రయోజనంలేదు. ముందుకు కొనసాగించే ప్రయత్నం మానుకుని బిల్లును మొత్తం ఉపసంహరించుకుని కట్టగలినవారిపై విధించి కట్టలేనివారిని మినహాయించే సమగ్రశాసనం తేవాలని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. మల్లికార్జునరావు (చిల్లంచర్ల):— అధ్యక్షా, రివిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన అదనపు శిస్తు బిల్లును స్థూలంగా సమర్థిస్తూ మాట్లాడుతున్నాను. ఈ బిల్లును వ్యతిరేకించిన వారు వివిధ అభిప్రాయాలను తెలిపినారు. చాల విపరీతంగా

ఉందనీ రైతు లోకానికి పిడుగుపాటులాంటిదని దేశంలో పెద్ద అల్లకల్లోలం, అరాచకం వ్యాపిస్తుందనీ ఛాలెంజి యిచ్చినట్లుగా మాటలాడినారు. సరే, పన్నులు లేకుండా ప్రభుత్వం నడవడం ఎట్లా? మాయ మంత్రం వల్లనా? ఏ పన్ను వేసినప్పటికీ ప్రభుత్వ పక్షాన్ని విమర్శించేవారు ఎప్పుడూ ఏదో విమర్శిస్తూ మాట లాడుతూనే ఉంటారు. ఒకప్పుడు ఘాటుగా విమర్శిస్తూ మాటలాడుతూ వుంటారు. ఈ విధముగా జరగడం మామూలైనది. ప్రజా ప్రభుత్వం విజయవంతం కావా లంటే ఎక్కువ వసూలు చేయాలి. ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కువగా జరగాలంటే డబ్బుంటేగాని ఏదైన పని జరగదనే వాస్తవం అందరికీ తెలిసినదే. కనుక ప్రాజెక్టులకు కావలసిన నిధిని వసూలు చేసేటప్పుడు పన్నులు విధించే టప్పుడు శాసన సభ్యులైనవారం కొంచెం బాధ్యత గుర్తించి మితవాద వైఖరి అవలంబిస్తే బాగుంటుంది. ప్రభుత్వం వసూలు చేస్తున్న డబ్బును దుబారా చేస్తున్నా, సక్రమమైన పద్ధతులలో ఖర్చు పెట్టకపోయినా, అభివృద్ధి కార్యక్రమా లకు కాకుండా పరిపాలనా యంత్రాంగానికి ఖర్చు పెడుతున్నా ప్రభుత్వాన్ని గట్టిగా విమర్శ చేయవచ్చు. సవాలు చేయవచ్చు. రాబడి పెంచుకోవడం, రాబడికి తగ్గ ఖర్చు నిర్ణయించుకోవడం యీ రెండూ మన చేతిలో ఉన్నాయి.

అదనపు పన్నులను ఇంత తీవ్రముగా వ్యతిరేకించడము న్యాయము కాదు. తెలంగాణా ప్రాంతములో 2 అణాలు, 4 అణాలు, కొన్ని ప్రాంతాలలో 0-8-0 వసూలు చేస్తున్న సందర్భాలున్నవి. ఈ బిల్లువల్ల ఒక రూపాయ వరకు పన్ను పెరగవచ్చు. దీనిలో అంత పెద్ద ప్రమాదకరమైన పరిస్థితి ఏమి వుంటుందో అర్థము కావడము లేదు. మాగాణి పంటకు 10, 14 రూపాయలు కడుతున్నాము. దీని ప్రకారం ఉజ్జాయింపుగా 20 రూపాయల వరకు పెరగవచ్చుఅనుకోండి. దీని వల్ల రైతు క్రుంగిపోతాడని అనుకొనడం అంత సమంజసం కాదు. మన దేశ ములో నూటికి 70 మంది రైతులు వున్నారు. మన ప్రణాళికా కార్యక్రమము లోని ఎక్కువ భాగము వారి కోసమే నిర్దేశించబడినది. మన ఆదాయములోని ఎక్కువ భాగము గ్రామీణ ప్రజల శ్రేయస్సు కోసమే ఖర్చు పెడుతున్నాము. అలాంటప్పుడు ప్రజల నుంచి ఈ మాత్రం త్యాగం ఆశించడము పెద్ద దోషము కాదని నేను అనుకొంటాను. పారిశ్రామికముగా మనము అంత ముందుకు పోలేదు. ఇతర వ్యాపార సంస్థలు చెప్పుకోతగినంతగా లేవు. ఏ ఆదాయము సంపాదించాలన్నా మన జనాభాలో అధికభాగముగా వున్న రైతులనుంచే రాబట్టాలి తప్ప వేరే మార్గాలు లేవు. ఈ బిల్లులో కొన్ని లోపాలు లేకపోలేదు. నీటి పారుదల గారంటీలేని చిన్న కుంటల క్రింద పనిచేస్తున్న చిన్న రైతులు దెబ్బ తింటారేమో అనే అనుమానము వుంది. పై తరగతి వారు, క్రింది తరగతి వారు, కట్ట గలిగిన వారు, కట్టలేనివారు వీరందరిని ఒకే మూసలో తిరుగబోసి నట్లుగా ఈ బిల్లులో చాయా మాత్రముగా వుంది. దానిని రెవిన్యూ మంత్రిగారు కూలంకషముగా పరిశీలించాలి. సెలక్టు కమిటీ ముందు విచారణ జరుగుతుంది. అక్కడ ఏమైన చిన్న లోపాలుంటే సరిదిద్దుకోడానికి అవకాశము వుంటుందని మనవి చేస్తున్నాను. తెలంగాణాలో అటవీ జాతుల వారు, కోయలు, లంబాడీలు కొద్ది కొద్ది భూములలో వ్యవసాయం చేస్తున్నారు. వారి ఆర్థిక పరిస్థితి ఏమీ

బాగా లేదు. రెవిన్యూ రికార్డులో అవన్నీ మాగాణి భూములుగా నమోదు అయి వున్నవి. 2 మాసాలు కూడా నీరు రాదు. కాబట్టి అటువంటి వాటిని మినహాయించాలని కోరుతున్నాను. మన అవసరాలకు, ప్రణాళికలకు కావలసిన డబ్బు కొంత ఈ బిల్లు ద్వారా రాబడిని ఆశించినాము కాబట్టి దీనిని నేను సమర్థిస్తూ ఇంతటితో శెలవు తీసుకొంటున్నాను.

(*Mr. Speaker in the Chair*)

శ్రీ జి. సూర్యనారాయణ (రామతీర్థం):— అధ్యక్షా, దేశాభి వృద్ధికి పన్నులు వేయాలనే విషయము మీద చర్చిస్తున్నాము. మన రాష్ట్రములో నీటి వనరులు చాల తక్కువగా వున్నవి. రకరకాల భూములున్నవి కాని ఆ రకరకాల భూముల మీద పన్ను సిస్టమ్ (system) ఒకే పద్ధతిలో వస్తోంది. నీటి వనరులు బాగు చేయకపోవడము చేత ఆహారోత్పత్తిలో మన రాష్ట్రము వెనుకబడి వున్నది. వర్షాలు తక్కువవల్ల కొన్ని జిల్లాలలో పంటలు పాడయిపోయినవి. రాయలశీమ తెలంగాణా మాదిరిగా విశాఖపట్టణము జిల్లాలోకూడ మెట్టభూమి ఎక్కువగావుంది. పంట ఎక్కువగా రాదు కాబట్టి ఇతర జిల్లాలతోపాటు సమానముగా విశాఖపట్టణము జిల్లాలోకూడ ఒకేరేటు మీద నిర్ణయము చేయడము సమంజసము కాదేమో అని అనుకొంటాను. పన్నులు విధించకూడదనికాదు నాభావము. దేశాభివృద్ధి కోసము పన్నులు వేయవలసినదే, కాని ఏ విధముగా వేయాలనేది ఆలోచించాలి. విశాఖపట్టణము జిల్లాలో గత 3 సంవత్సరాలనుంచి పంటలు పోతున్నవి. ఈ సంవత్సరం బలవంతముగా పన్నులు వసూలుచేయడమువల్ల అక్కడి రైతులు చాలా కష్టాలకు గురి అవుతున్నారు. పూర్వము ఆ ప్రాంతము జమీందారీ ప్రాంతము. మన ప్రభుత్వము వచ్చిన తరువాత ఎంత వరకు ఆ జిల్లాను ముందుకు తెచ్చాము నేది ఆలోచించాలి. అక్కడ జీవనదులు గడ్డలువున్నవి. వీటికి కట్టలుకట్టి రైతులకు ఎక్కువ పంట చూపించిననాడు ఎంతపన్ను వేసినా రైతులు సంతోషముగా చెల్లిస్తారు. మాజిల్లాలో ఆంధ్ర రిజర్వాయరు, తాతావారి కిట్టలగడ్డ వున్నవి. కొద్ది మొత్తాలతో కట్టడాలు పూర్తి అవుతాయి. 36 లక్షల రూపాయలతో ఆంధ్ర రిజర్వాయరు నిర్మాణము చేశారు. తాతావారి కిట్టల గడ్డ 4 లక్షలతో తయారవుతోంది. అదనముగా ఆరు లక్షల రూపాయలు ఖర్చు పెడితే 10, 12 వేల ఎకరాలు పండుతుంది. ఆంధ్ర రిజర్వాయరు క్రింద 10, 12 వేల ఎకరాలు పండుతోంది. నీటి సౌకర్యాలు కలుగ చేయకుండా పన్నులు విధించాము అంటే చాలా కష్టాలకు గురి అవుతారు. 3 సంవత్సరములనుంచి కరువుగా వుండడమువల్ల పశువులకు గడ్డిలేదు. కూలీలకు తిండిలేదు. ఇతర ప్రాంతాలనుంచి రైళ్లలో తెచ్చుకొందామనుకొంటే రైల్వే బోర్డువారు అల్లరి చేయడంచేత labour తెచ్చుకోడానికి వీలుచిక్కడములేదు. వాయిదా పద్ధతులలో రాకుండా అంతా ఒకేసారి యీ బకాయీలను వసూలుచేయడము విచారకరమైన విషయము. నవంబరు, డిసెంబరువరకు వాయిదా ఇవ్వమని మంత్రి గారికి మా జిల్లాయొక్క 20 మంది M. L. A. లము memorandum ఇచ్చాము.

దానిని పాటించకుండా ఆ బిల్లునుకూడ ఇతర జిల్లాలతో సమానముచేసి వసూలు చేస్తూన్నారు. ఇక్కడనుంచి ఒక తాఖీదువస్తే అక్కడ రెవెన్యూ అధికారులు 3 తాఖీదులు అమలు జరుపుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో యింకా అధిక పన్నులు వేస్తే వారు భరించలేరు కనుక పునరాలోచించాలని కోరుతున్నాను. ఒకవేళ పన్నులు వేసినా రైతులకు కావలసిన సౌకర్యాలు కలుగచేయాలి. ముఖ్యంగా విశాఖపట్టణం జిల్లాలో ఒక కోటి రూపాయల ఖర్చుచేసి అయినా నీటి వనరులను బాగుచేయించాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

Mr. Speaker:—The House is now adjourned till 8-30 A. M. tomorrow.

6-20 P. M. The House then adjoured till Half Past Eight of the clock on Tuesday, the 26th June 1962.